ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీకాకుళం
16
గురువారం 4 జనవరి 2018
బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 27.0 । కనిష్ఠం 18.0



ఇచ్ఛాపురంలో ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే అశోక్, జేసీ చక్రధర్‌బాబు

సారూ.. హామీలు నెరవేర్చరూ!
మధ్యపేజీల్లో.

నేడు జిల్లాకు
సీఎం రాక



- ఇచ్ఛాపురం 'జన్మభూమి' సభకు హాజరు
- పూర్తయిన ఏర్పాట్లు..
- పర్యవేక్షించిన ఎమ్మెల్యే అశోక్, అధికారులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం/ఇచ్ఛాపురం)

ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఇచ్ఛాపురంలో మధ్యాహ్నం నిర్వహించనున్న 'జన్మభూమి' కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి - మిగతా 14లో

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

సభ.. రభస!

- అభివృద్ధి లేని గ్రామసభలెందుకు?
- 'జన్మభూమి'లో అధికారులకు నిలదీత
- అధికార పార్టీ గ్రామాల్లోనూ ఎదురుదెబ్బ



సంతకవిటి : గ్రామసభను బహిష్కరించిన రంగారాయపురంవాసులు

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా.. 'జన్మభూమి' గ్రామసభలు వేదిక కావాలి. ఇదీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశం. కానీ ఈ సభల్లో అధికారులకు ఎక్కడికక్కడ నిలదీతలు ఎదురవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు.. ఎటువంటి అభివృద్ధికీ తోడ్పడని ఈ సభలెందుకు అంటూ.. కొన్ని గ్రామాల్లో ప్రశ్నల పరంపర ఎదురవుతోంది. ప్రతిపక్ష పార్టీ ఉన్న గ్రామాలే కాదు.. అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, నాయకులే ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తుండటం గమనార్హం. - వివరాలు 7లో

సంక్షిప్తం..



ట్రిపుల్ ఐటీ విద్యార్థుల చెంబు శవయాత్ర

ఎస్ఎంపురం (ఎచ్చెర్ల): బహిరంగ మలవిసర్జన వద్దంటూ ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు బుధవారం చెంబు శవ యాత్ర నిర్వహించారు. ఎస్ఎంపురం కొండపై ఉన్న ట్రిపుల్ ఐటీ భవన సముదాయం నుంచి విద్యార్థులు, సిబ్బంది ఎచ్చెర్ల వరకు చెంబు శవయాత్ర ర్యాలీ నిర్వహించారు. ట్రిపుట్ ఐటీ ఎన్ఎస్ఎస్ 1 ,2, 3 యూనిట్‌ల ఆధ్వర్యంలో గత నెల 28వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రత్యేక సేవా శిబిరాలు బుధవారంతో ముగిశాయి. బహిరంగ మలవిసర్జనను వ్యతిరేకిస్తూ ఎచ్చెర్ల జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎచ్చెర్ల సర్పంచ్ మెండ రాజారావు, పంచాయతీ కార్యదర్శి కె.తిరుపతిరావు సామాజిక కార్యకర్త సూర్యారావు పాల్గొన్నారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ ఓడీఎఫ్ ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.రామకృష్ణ పర్యవేక్షణలో నోడల్ అధికారి వై.కుమార్‌శేఖర్, సమన్వయకర్త డాక్టర్ రొట్ట గణపతిరావు, కార్యక్రమ నిర్వహణాధికారులు డాక్టర్ సుధా అంకమ్మ, డాక్టర్ పి.ముకుందరావు, జి.బాబూరావు, పీఆర్వో ఎస్.సతీష్‌కుమార్, శతావధాని, డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో లక్ష్మీపార్వతి సందడి

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: టీడీపీ వ్యవస్థాపక నేత స్వర్గీయ ఎన్టీ రామారావు సతీమణి, వైసీపీ మహిళా నేత నందమూరి లక్ష్మీపార్వతి బుధవారం శ్రీకాకుళం నగరంలో సందడి చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె నగరంలోని విజేత ఇన్ హోటల్‌లో బస చేశారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, స్థానికులు ఆమెను కలిసేందుకు ఆసక్తి కనబర్చారు. వైసీపీ మహిళా నేతలు రెడ్డి శాంతి, ధర్మాన పద్మప్రియాదాస్ తదితరులు కాసేపు ఆమెతో ముచ్చటించారు.

6 నుంచి జాతీయ యువజన వారోత్సావాలు

బలగ , జనవరి 3 : స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకుని ఈనెల ఆరు నుంచి 12 వరకు జిల్లాలో జాతీయ యువజనోరోత్సవాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉత్సవ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలో గల పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి యుజనోత్సవ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కమిటీ ఛైర్మన్‌గా వరదా కొండబాబు, కో-ఛైర్మన్‌గా మామిడి చంద్రమౌళేశ్వరరావు, కమిటీ సభ్యులుగా పూడి తిరుపతిరావు, డాక్టర్ కె.అమ్మన్నాయుడు, సురంగి మోహనరావు, నటుకుల మోహన్, బలివాడ మల్లేశ్వరరావు, దుప్పల విష్ణుమూర్తి, కేవీఎన్ మూర్తి, జామి భీమశంకరరావు, దుప్పల వెంకటరావు, ఎంవీ రామారావు, ప్రధాన ఆదినారాయణ ఉన్నారు.

ధనంజయునిగా..!



» శాశ్వత కార్యక్రమాలకు శ్రీకారం
» దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ముందడుగు
» ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

కలెక్టరేట్, జనవరి 3 : జిల్లా అభివృద్ధికి కలెక్టర్ కె. ధనంజయరెడ్డి కొత్త అడుగులు వేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇచ్చే పుష్పగుచ్ఛాలు, ఫలాలను సున్నితంగా తిరస్కరించారు. వాటి స్థానే పలువురు ఇచ్చిన విరాళాలతో దుప్పట్లు కొనుగోలు చేసి వాటిని నిర్వాసితుల కాలనీల్లో చలికి వణుకుతున్న వంశధార నిర్వాసితులను అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఓ జిల్లా ఉన్నతాధికారిగా మూడేళ్ళు పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ పని కాలానికి మించి జిల్లా అభివృద్ధిని ముందుకు నడిపించటంలో కలెక్టర్ ముందడుగు వేస్తున్నారు.

● కిడ్నీ వ్యాధిగ్రస్తుల సాయానికి..

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయటంలోనే కాదు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించటంలో కూడా కలెక్టర్ ముందున్నారనే చెప్పాలి. ఎంతో కాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్న ఉద్దాన ప్రాంత ప్రజలకు ఆయన ప్రాణదాతగా నిలిచారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకు ఉద్దానం ప్రాంత కిడ్నీ వ్యాధులపై అధ్యాయనానికి దేశ, విదేశాల నుంచి ఉన్నత మేథావులను రప్పించడంతో కలెక్టర్ కీలక భూమిక పోషించారు. తాగునీటికి ఆయా ప్రాంతాల్లో కోట్ల వ్యయంతో ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేసి అక్కడి వారికి శుద్ధి జలాలను అందించేందుకు ప్రభుత్వాం నుంచి అనుమతులు పొందడంలో ఆయన పాత్ర అమోఘమైనది. వ్యాధిగ్రస్తులను ప్రాణాల నుంచి కాపాడేందుకు జిల్లాలో రెండు రక్తమార్పిడి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్ర ఆసుపత్రి అయిన రిమ్స్‌ను సరిదిద్దటంతో పాటు ఇక్కడ కూడా ఓ రక్తమార్పిడి కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

● మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి..

ఆరుబయట మలవిసర్జనకు అడ్డుకట్టు వేసేందుకు కలెక్టర్ చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలివ్వనున్నాయి. జిల్లాలో ప్రత్యేక సర్వే నిర్వహించి 2.64 లక్షల మరుగుదొడ్ల నిర్మాణానికి ముద్ద గణాంకాలను కూడా సిద్ధం చేశారు. ఇదే పనిగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మాంచాలని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి వాటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా నియోజకవర్గాల వారి శాసన సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించటం ఆయన ఆశయానికి ఒక నిదర్శనం. ప్రతీ సమీక్ష సమావేశంలో కూడా మరుగుదొడ్ల నిర్మాణ వివరాలను అధికారులకు అడిగి తెలుసుకుంటూ ఆరుబయట మలవిసర్జన రహిత జిల్లాగా చూపించేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు.

● ప్రగతి పథానికి శ్రీకారం..

జిల్లాను ప్రగతి పథంలో నడిపంచేందుకు కలెక్టర్ నూతన సంవత్సర సందర్భంగా కొత్త అడుగులు వేయనున్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించే విధంగా తనదైన శైలిలో పని చేస్తున్నారు. ఎప్పటికప్పుడు శాఖల వారి సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులు పురోగతిని తెలుసుకుంటున్నారు. అసంపూర్ణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతోపాటు అల్టిమేట్ ఇవ్వడంలో కూడా ఆయన ప్రత్యకత కనిపిస్తోంది. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఖర్చు కాకుండా వెనక్కి పోయే పరిస్థితి ఉండేది. దానికి అడ్డుకట్ట వేస్తూ సకాలంలో నిధులు అభివృద్ధి పనులకు వెచ్చించేలా ప్రణాళిక రచించడంలో కలెక్టర్ సఫలీకృతులయ్యారనే చెప్పవచ్చు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులు 23 ప్రభుత్వ శాఖలకు అనుసంధానం చేసింది. ఆయా శాఖలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. ఏది ఏలా ఉన్నా బాధ్యతలు చేపట్టి తొమ్మిది నెలలకు చేరుకున్న కలెక్టర్ తాను పనిచేసే మరో రెండున్న ఏళ్ళకు మంచి ఫలితాలు సాధించి జిల్లా అభివృద్ధికి మరింత దోహదపడే అవకాశం లేకపోలేదు.

● తొమ్మిది నెలలకే..

అధికార బాధ్యతలు చేపట్టి తొమ్మిది నెలల్లోనే కలెక్టర్ కె.ధనంజయరెడ్డి జిల్లా అభివృద్ధికి కొత్త వారధులు కట్టారు. ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత జిల్లా కావటంతో దీనిపై అత్యంత అనుభవం ఉన్న ఆయన జిల్లా వ్యవసాయాభివృద్ధికి కృషి చేశారు. ఎంతో కాలంగా అసంపూర్ణంగా ఉన్న వంశధార నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జిల్లా లో ఒక చరిత్రగానే చెప్పాలి. నిర్వాసితులకూ ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా సుమారు రూ.450 కోట్లతో కనీస సౌకర్యాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. బాధ్యతలో చేపట్టిన తొమ్మిది నెలలకు ఇదో చరిత్ర కాగా జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాలకు పైబడి రబీ పంటకు సాగునీందించిన ఘనత కూడా కలెక్టర్‌కే దక్కుతోంది.



రిమ్స్ ఆసుపత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

అరసవల్లిపై దృష్టి సారించండి

» దేవాదాయ శాఖ డీసీకి కలిసిన శ్రీనివాసానంద

అరసవల్లి, జనవరి 3: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలపై దృష్టి సారించి ఇక్కడి పరిస్థితులకు సరిదిద్దాలని దేవాదాయశాఖ ఉప కమిషనర్ ఎన్‌వీఎస్ఎన్ మూర్తికి ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానందస్వామి పలు విషయాలను వివరించారు. విశాఖపట్నంలోని డీసీ కార్యాలయానికి బుధవారం వెళ్లిన ఆయన గర్భ గుడిలో అచ్చు తీసిన ఘటన, బంగారు ఆభరణాల అలంకరణ తదితర విషయాలపై డీసీతో చర్చించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దేవాదాయశాఖ అధికారులు లేకుండా ఆలయ అర్చకులు చేస్తున్న పనులు, తీరు పద్ధతిగా లేవన్నారు. అలాగే స్వామివారికి గత పదేళ్లుగా బంగారు ఆభరణాల అలంకరణలేదని ఆలయ అధికారులు కుంటిసాకులు చెబుతూ బంగారు అలంకరణను స్వామివారికి దూరం చేస్తున్నారని చెప్పారు. అలాగే ఇటువంటి అంశాలపై పత్రికల్లో వార్తలు ప్రచురితమవుతున్నా ఆలయ ఈవో స్పందించడం లేదన్నారు. ఇదే పునరావృతం అయితే సాధు పరిషత్ సంఘం వారంతా కలిసి అరసవల్లిలో ధర్నాలు చేపడతాయని పేర్కొన్నారు. అలాగే ఆలయంలో దాతలకు ఇచ్చే పాస్‌లపై సందిగ్ధత నెలకొందని అరసవల్లిలో చోటుచేసుకున్న ఘటనలు అన్నింటిపై దృష్టి సారించాలని కోరారు.



డీసీ మూర్తితో మాట్లాడుతున్న శ్రీనివాసానంద

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

» వీసీకి గవర్నర్ సూచన

ఎచ్చెర్ల, జనవరి 3: వర్సిటీ పరిధిలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, అందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని గవర్నర్, వీసీకి సూచించారు. ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కూన రామ్‌జీ బుధవారం మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వీసీతో గవర్నర్ పలు విషయాలపై చర్చించారు. అంబేద్కర్ వర్సిటీ పరిధిలో అనుబంధ కళాశాలలు, కోర్సుల బలోపేతం తదితర వివరాలపై గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. గతంలో శ్రీకాకుళంలో రాష్ట్రంలోని యూనివర్సిటీల వీసీల కాన్ఫరెన్స్‌ను నిర్వహించాలని యోచించినప్పటికీ నెరవేరలేదన్నారు. త్వరలో వీసీలో సమావేశం నిర్వహిస్తామని గవర్నర్ తెలిపారు. అంబేద్కర్ వర్సిటీ పరిధిలో బోధన సిబ్బంది పోస్టుల భర్తీపై దృష్టిసారించాలని గవర్నర్ సూచించగా, ఈ నెల ఆరు లోగా నోటిఫికేషన్లను విడుదల చేయనున్నట్టు గవర్నర్‌కు ప్రొఫెసర్ రామ్‌జీ తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత గవర్నర్ నామినీని నియమిస్తారని వీసీ తెలిపారు.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ ప్రొఫెసర్ రామ్‌జీ

తీరని శోకం..!

ప్రతిబాభారతి మనవడు విఖ్యాత్ మృతి ▸ కావలిలో విషాదం

▸ పలువురు ప్రముఖుల పరామర్శ



విఖ్యాత్ మృతదేహం

కావలి (సంతకవిటి), జనవరి 3: టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిబాభారతి ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆమె కుమార్తె రాజాం పట్టణ టీడీపీ అధ్యక్షురాలు, సామాజిక ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ చైర్‌పర్సన్ గ్రీష్మాప్రసాద్ కుమారుడు గొలగాని విఖ్యాత్ అలియాస్ విక్కీ (4) బుధవారం మృతి చెందాడు. బాలుడు విశాఖపట్నం ఓక్రిజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నర్సరీ చదువుతున్నాడు. అక్కడే ఉన్న మేనత్త శ్వేతారెడ్డి ఇంట్లో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అమ్మమ్మ ప్రతిబా భారతికి ఫోన్ చేసి కుశల ప్రశ్నలు వేశాడు. భోజనం చేస్తుండగా పొలమారిపోయాడు. ఊపిరాడక ఉక్కిరి, బిక్కిరవడంతో గమనించిన మేనత్త హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విఖ్యాత్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో విఖ్యాత్ మృతదేహాన్ని ప్రతిబాభారతి స్వగ్రామం కావలికి బుధవారం రాత్రి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకొని రాజాం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కావలి చేరుకున్నారు. జనవరి ఒకటిన రాజాం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో అమ్మ, అమ్మమ్మ వెంట ఉండి సరదాగా గడిపిన విఖ్యాత్ రెండో తేదీన స్కూల్‌కు వెళ్లాడు. ఇంటికి చేరుకుని సరదాగా గడిపి భోజనం చేస్తున్న సమయంలో జరిగిన సంఘటనతో మృతి చెందడం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

● సంక్రాంతి అంటే భయమేస్తోంది: ప్రతిబాభారతి

తమ కుటుంబానికి సంక్రాంతి పండుగ అంటే భయంపుడుతోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు కావలి ప్రతిబాభారతి ఆవేదన వ్యక్తం చేశారు. 2015 సంక్రాంతి సమయంలో ప్రతిభాభారతి సోదరుడు రాజ్‌కుమార్ అకాల మరణం చెందారని, తన కుటుంబానికి, తమకు చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబ వ్యవహారాలను చూసుకునేవాడని అటువంటి సోదరుడుని దేవుడు దూరం చేశాడని కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే ప్రతి ఏడాది సంక్రాంతి సమయంలో ఏదో ఒక ప్రమాదకరమైన సంఘటనలు, వార్తలు వింటున్నామని, ఈ ఏడాది సంక్రాంతికి తమపై విధి కన్నెర్ర చేసి తమ కుటుంబానికి విషాదంలో ముంచిందని కన్నీటి పర్యంతమయ్యారు.

● పలువురు ప్రముఖులు పరామర్శ..

ప్రతిభాభారతి మనుమడు విఖ్యాత్ మరణ వార్త తెలుసుకొని రాజాం నియోజకవర్గానికి చెందిన సంతకవిటి, వంగర, రేగిడి, రాజాం మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, రాజకీయ నేతలు కావలి చేరుకొని విఖ్యాత్ మృతికి సంతాపం తెలిపారు. స్మృతి వనంలో విఖ్యాత్‌కు ఖనన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిబాభారతిని, హైకోర్టు మాజీ న్యాయమూర్తి పున్నయ్య, లీలావతమ్మలను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు చౌదరి నారాయణమూర్తి, టి.సీతారాంనాయుడు, టెక్కలి ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకుడు కొల్ల అప్పలనాయుడు, విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ జి.సుధారాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకుడు చౌదరి నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ గంగ్రేటి కేసరి, రాజాం మండల పార్టీ అధ్యక్షుడు జడ్డు విష్ణుమూర్తి, కిమిడి వినయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి, మహేష్, ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరమణ, వంగా వెంకటరావు, శాసపు రాజేష్, చంటి, టంకాల వెంకటేషం, బొత్స వాసుదేవరావునాయుడు, పాలూరి రామినాయుడు, ఆమదాలవలస నగరపంచాయతీ కమిషనర్ బొడ్డేపల్లి రాము, వైద్యులు గార రవిప్రసాద్, కరణం హరిబాబు, ఎం.చంద్రశేఖరనాయుడు, మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, తహసీల్దారు సురేష్, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, లావేరు మండల ప్రత్యేక సలహాదారు ముప్పిడి సురేష్ తదితరులు ఉన్నారు.

ఆటో బోల్తా .. మహిళ దుర్మరణం



మృతి చెందిన చిన్నమ్మి

హిరమండలం, జనవరి 3: మండలంలో అవలింగి గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన ఆటోబోల్తా పడిన సంఘటనలో మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్ఎన్‌పేట మండలం బొర్రంపేట గ్రామానికి చెందిన పల్లి చిన్నమ్మి (63) అనే మహిళ పాతపట్నం నుంచి హిరమండలం వచ్చేందుకు ఆటో ఎక్కింది. ఈ ప్రయాణంలో అవలింగి గ్రామ సమీపం వచ్చేసరికి ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నమ్మితోపాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం తరలించారు. వీరిలో చిన్నమ్మి పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. కుమారుడు లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

తమ్మినాయుడుపేట (ఎచ్చెర్ల), జనవరి 3: మండలంలోని తమ్మినాయుడుపేట జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఓ లారీ బ్రేకులు పాడవ్వడంతో తమ్మినాయుడుపేట వద్ద జాతీయ రహదారిపై ఒక పక్కన నిలిపి ఉంచారు. దీన్ని గమనించని నరసన్నపేట వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ మంజేష్ కుమార్ సింగ్ (కర్ణాటక) తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వీఆర్వో పి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన వ్యక్తి కన్నుమూత..

భామిని, జనవరి 3: మండలం బత్తిలి సమీపంలో గత నెల 29న జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా కురపాం మండలం నిమ్మమానుగూడకు చెందిన బిడ్డిక రాజు (34) ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడ్డ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సంఘటన విధితమే. క్షతగాత్రుడుని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్టు కేజీహెచ్ నుంచి బత్తిలి ఎస్ఐ ఎం.ముకుందరావుకు సమాచారం అందింది. దీంతో ఆయన మృతుడు రాజు కుటుంబానికి సమాచారం అందించారు. సెల్ఫ్ ఎక్స్‌డెంట్‌గా గుర్తించి కేసు నమోదు చేశారు. రాజు కుమారుడు సురేష్ నల్లరాయిగూడలో చదువుతున్నాడు. తన కుమారుడును ఇంటికి తీసుకువస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

వరి చేను దగ్ధం



అగ్నికి ఆహుతైన వరిచేను..

హరిపురం, జనవరి 3 : మందస మండలం సాబకోట పంచాయతీ సవర రాజపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సవర కామేష్‌కు చెందిన రెండెకరాల వరిచేను కుప్పలు బుధవారం వేకువజామున అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక దళం చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే వరి చేను పూర్తిగా దగ్ధమయ్యింది. ఈ సంఘటనతో సుమారు రూ.60 వేల వరకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా. మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు సోదరుడు కృష్ణమూర్తి, వైసీపీ నాయకులు మడియా రామకృష్ణ, చంద్రశేఖర్, కృష్ణమోహన్ తదితరులు కామేష్‌ను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.



రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే కళావతి

ఎస్టీ జాబితాలో బోయి, వాల్మీకులను చేర్చడం సరికాదు

▸ పాలకొండ ఎమ్మెల్యే కళావతి

సీతంపేట రూరల్, జనవరి 3: రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆదివాసీలు ఉన్నారని, వీరికి సరైన మౌలిక వసతులు లేక ఇంకా అర్ధాకలితో జీవనం సాగిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బోయివాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం ఎంత వరకు సమంజసమని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ప్రశ్నించారు. ఈ మేరకు స్థానిక ఐటీడీఏ కార్యాలయం ప్రధాన గేటు వద్ద ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు ఆమె సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యం, ఆరోగ్యం, విద్య వంటి సౌకర్యాలు అందక ఆర్థికంగా అన్ని రంగాల్లో ఆదివాసీలు వెనుకబడి ఉన్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆరు శాతం రిజర్వేషన్ కొనసాగుతున్నా పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందడం లేదని చెప్పారు. పెరుగుతున్న ఆదివాసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాల్సి ఉందన్నారు. అలా పెంచకుండా ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయ, ఆచార వ్యవహారాల్లో ఎటువంటి సంబంధం లేని చాలా అభివృద్ధి చెంది మైదాన ప్రాంతాల్లో ఉంటున్న బోయి వాల్మీకి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చడంతో నిజమైన ఆదివాసీలు నష్టపోతారని తెలిపారు. 50 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారని, వీరిని ఎస్టీ జాబితాల్లో చేర్చినట్టయితే ఆదివాసీలు తీవ్ర నష్టాలకు గురౌతారని చెప్పారు. ఈ విషయమై ప్రభుత్వం సమాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర లక్ష్మి, ఎస్పీ పెంటయ్య, రామస్వామి, ఆదినారాయణ, రాజారావు, పురుషోత్తం, సుశీల, ఆరిక గోవిందరావు, ఎన్.కాంతారావు, సర్పంచ్‌లు రాము, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దానం ప్రాజెక్టు నీరు.. వృథా

నల్లబొడ్లూరు(హరిపురం)జనవరి 3: మందస మండలం నల్ల బొడ్లూరు వద్ద ఉద్దానం ప్రాజెక్టు ఎయిర్ వాల్వ్ గుండా యథేచ్ఛగా నీరులీకవుతోంది. నీటికోసం సుదూరం వెళ్తున్న సమయంలో ఇలా వృథాకావడం సరికాదని మహిళలువాపోతున్నారు.



రామారావు కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే

హరిపురం, జనవరి 3: పాత్రికేయులు, జన్నిరామారావు మృతి తీరని లోటని, ఆయన కుటుంబాన్ని అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మందస మండలంలోని హరిపురంలోని ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలాసలో నిర్మిస్తున్న హుద్‌హుద్ కాలనీ ఇళ్లల్లో ఒకటి కేటాయించేలా చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, పుల్లా వాసుదేవు, కనగల జగ్గారావు, వైఎస్ఎన్ మూర్తి, సాలిన భీమారావు, బమ్మిడి కర్రయ్య, భావన దుర్యోధన, సార దూర్వాసులు, సాలిన మాధవరావు, జుత్తు చిరంజీవులు, అమ్మినాయుడు, సిర్ల కృష్ణారావు తదితరులు ఉన్నారు.

వజ్జ బాబురావు పరామర్శ

ప్రజా సంఘాల నాయకుడు, సీనియర్ పాత్రికేయుడు జన్ని రామారావు కుటుంబ సభ్యులకు వైసీపీ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ వజ్జ బాబురావు బుధవారం పరామర్శించారు.కుటుంబానికిరూ.ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటు బల్ల గిరిబాబు, డబ్బీరు భవానీ శంకర్, బదకల పులిరాజు, గన్ని కృష్ణ, బల్ల తిరుపతిరావు, జగదీష్ పండా, సాసుమాను చంద్రమౌళి, సుంకర సోమేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు వీజీపురంలో జన్మభూమి

హరిపురం/మందస, జనవరి 3: మందస మండలంలోని వీరగున్నమ్మపురం, కుంటికోట పంచాయతీల పరిధిలో తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, పిడిమందస, నర్సింగపురం పంచాయతీల్లో ఎంపీడీవో పి.చంద్రకుమారి ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

కేసులు పరిష్కరించండి

శ్రీకాకుళం లీగల్, జనవరి 3 : చట్టంతో విబేధించే బాలల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక శాంతినగర్‌కాలనీలో ని జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. బాలలకు సంబంధించి పెండింగ్‌లోని 39 కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గృహహింస, ఎయిడ్స్ బాధిత మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వన్‌స్టాప్ కేంద్రాన్నీ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. కేంద్రంలో నమోదైన కేసులపై ఆరాతీశారు

'మధ్యాహ్న' పథకాన్ని ప్రైవేటుకు అప్పగించొద్దు!'

కలెక్టరేట్ , జనవరి 3 : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని మధ్యాహ్నభోజన పథకం,సీఐటీయూ అనుబంధ సంస్థ అధ్యక్షురాలు కె.నాగమణి డిమాండ్ చేశారు.ఈమేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. వేతనం రూ.5వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గురువులు లేక..గాడితప్పిన బోధన

- ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోచుకోని దుస్థితి
- నియోజకవర్గంలో 95 పోస్టులు ఖాళీలు

వజ్రపుకొత్తూరు, జనవరి3: పలాస నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువుల కొరత వల్ల విద్యా బోధన గాడి తప్పుతోంది. మూడు మండలాల్లో గల 285 పాఠశాలలు 95 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వజ్రపుకొత్తూరు మండలంలో 38, మందసలో 57, పలాస మండలంలో ఆరు పోస్టులు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. దీంతో కనీసం విద్యావలంటీర్లనైనా నియమించాలని పాఠశాలల విద్యా కమిటీలు, సర్పంచ్‌లు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యాశాఖాధికారులకు కోరినా ఫలితం లేకుండాపోతోంది. ప్రభుత్వం నుంచి అనుమతి లేనిదే తాము ఏమి చేయలేమని అధికారులు చెబుతున్నారు.

మారుమూల ప్రాంతాల్లోనే...

పోస్టు భర్తీకాని పాఠశాలలు అధికంగా మారుమూల ప్రాంత పాఠశాలలు కావడంవిశేషం. వజ్రపుకొత్తూరు మండలంలోని పాతటెక్కలి, కంబాలరాయుడుపేట పాఠశాలల్లో 80మందికిపైగా విద్యార్థులు ఉండడంతో ముగ్గురు ఉపాధ్యాయులు అవసరం. కాని ఒకే ఉపాధ్యాయుడితో ఐదు తరగతులు పాఠాలు బోధించాల్సివస్తోంది.ఈపాఠశాలల్లో 30మందికి వరకు విద్యార్థులు ఉండగా, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఈ సంఖ్యను 80కు చేర్చినా ఫలితం లేకుండాపోయింది. మందస మండలంలో గిరిజన ప్రాంత పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భరీకాకపోవడంతో బోధన అటకెక్కుతోంది.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తామని చెప్పుకొస్తున్న నాయకులు ఖాళీలు భర్తీపై చర్యలు తీసుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కనసం విద్యావలంటీర్లనైనా నియమించాలని కోరుతున్నారు.



జీఆర్‌పురం హైస్కూల్‌లో తరగతి గదిలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు

జిల్లా అధికారులకు నివేదించాం



ఉపాధ్యాయుల ఖాళీలపై జిల్లా అధికారులకు నివేదించాం. విద్యావలంటీర్ల నియామకంపై కూడా ఎటువంటి ఆదేశాలు రాలేదు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయితే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ నియామకం జరిగే అవకాశం ఉంది.

పి.కృష్ణప్రసాద్, ఎంఈవో,వజ్రపుకొత్తూరు

వలంటీర్లనైనా నియమించాలి



ఉపాధ్యాయుల ఖాళీల స్థానంలో కనీసం విద్యావలంటీర్లనైనా నియమించాలి.ఈ ఏడాది ఈ ప్రక్రియ చేపట్టకపోవడంతో విద్యా సంవత్సరం విద్యార్థులకు పాఠాలు బోధన జరగక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది.

-బి.జయకృష్ణ, యువజనసంఘ నాయకుడు, గుల్లలపాడు

చిత్తశుద్ధి లేదు..



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండిపోయినా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహించేదిగా ప్రభుత్వ తీరు ఉంది.

-పీజీ.నాయుడు, మాజీ సర్పంచ్, వజ్రపుకొత్తూరు

జన్మభూమితోనే సమస్యల పరిష్కారం

రాష్ట్ర పరిశీలకుడు సూర్యనారాయణ





మెట్టూరులో వైస్ఎంపీపీని నిలదీస్తున్న గ్రామస్థులు, మాట్లాడుతున్న సూర్యనారాయణ

వజ్రపుకొత్తూరు, జనవరి 3: జన్మభూమి సభలు సమస్యల పరిష్కారానికి ఎంతోగానో దోహదం చేస్తాయని జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు కె. సూర్యనారాయణ తెలిపారు.బుధవారం చీపురుపల్లి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలు కూడా పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అలాగే మెట్టూరు, గుణుపల్లి, అక్కుపల్లిలో జన్మభూమి సభలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ గొరకల వసంతరావు, తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి, సర్పంచ్‌లు జోగితరుణీభాయి, సండుపల్లిరామలక్ష్మి, కాస హైమావతి, లైశెట్టి భారతి, ఎంపీటీసీ సభ్యులు చొక్కర దేవకమ్మ, సూరాడ మోహనరావు, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ నిలదీత

మెట్టూరులో జరిగిన గ్రామసభలో ఎంపీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ దాసరి జేజేరావును గ్రామస్థులు ప్రభుత్వ పథకాలపై నిలదీశారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఎన్‌టీఆర్ గృహాలు అర్హులకు అందడంలేదని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీగా ఉండి గ్రామాభివృద్ధిలో ఎటువంటి సహకారం అందించడం లేదని విమర్శించారు. సభలో అరుపులు,కేకలతో గందరగోళం నెలకొంది.

జన్మభూమితోనే గ్రామాభివృద్ధి

సిరిపురం(హరిపురం) జనవరి 3: జన్మభూమితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజాన ఝాన్సీ, ఎంపీపీ దాసరి జయలక్ష్మి తెలిపారు. బుధవారం మందస మండలంలోని పొత్తంగి, సిరిపురం, బెల్లుపటియా, హొన్నాళిల్లో జన్మభూ మి-మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా సర్పంచ్‌లు బోర హిమావతి, పాలక అభిమన్యు, మాధవీతులసీ, సవర ఉమాశంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశాల్లో వీరితోపాటు రాష్ట్ర పరిశీలకుడు, పలాస నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె.సూర్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎంపీడీవో పి.చంద్రకుమారి, తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఎంఈవో శ్రీనివాసరావు, ఈవోఆర్డీ బి.రాజేశ్వరరావు, ఆర్ఐ అమర్‌నాథ్, ఏపీఎం లలిత, ఏపీఓ శ్రీనివాసరావు, టీడీపీ మండలాఅధ్యక్షుడు దాసరి తాతారావు, నాయకులు రట్టి లింగరాజు, బోర వాసురెడ్డి, ఘనశ్యామ్,అగ్గున్న సూర్యారావు,సంతోష్, రమణమూర్తి, రాజేష్, ఐసీడీఎస్ లత, శారదాబాయి, పశువైద్యాధికారులు కిల్లి ఉమాభారతి, బి.రవి, రాజాన మహేష్, సవర లఖియా, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నెలాఖరులో ఫ్లైఓవర్ బ్రిడ్జికి టెండర్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శివాజీ

చిన్నబడాం(పలాస), జనవరి 3: కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభంకానుందని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. బుధవారం అంతరకుడ్డ, చినబాడంల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ అర్ధాంతరంగా ఆగిపోయిన కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణానిక్లి టీడీపీ జిలాఅధ్యక్షురాలు గౌతు శిరీష ప్రత్యేక చొరవ తీసుకొని రవాణాశాఖమంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. తక్షణమే రూ.35కోట్లు కేటాయించగా, పరిపాలనా ఆమోదం లభించిందని,దీనికి సంబంధించి టెండర్లు నెలాఖరులోగా పూర్తవుతాయని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే చినబాడం, అంతరకుడ్డ, పెసరపాడు గ్రామాలకు పూర్తి రహదారి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో సదాశయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, చంద్రన్నబీమా దేశంలోనే తలమానికంగా నిలిచిందన్నారు. పెసరపాడులో శ్మశానం కోసం స్థలం కేటాయించి నిర్మించాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా పించన్లు, చంద్రన్నసంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు, కౌన్సిలర్ కోత అరుణకుమారి,గాలి కృష్ణారావు, లొడగల కామేశ్వరరావుయాదవ్, గురిటి సూర్యనారాయణ, బడ్డనాగరాజు, పుట్టా లోకనాథం, టీపీఎస్ హెచ్.సత్యనారాయణ, ఐసీడీఎస్ పీవో రాజరాజేశ్వరి పాల్గొన్నారు.



కిడ్నీరోగులకు మందులుపంపిణీ చేస్తున్న ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కిడ్నీరోగులకు మందులు పంపిణీ

పల్లిసారథి(వజ్రపుకొత్తూరు),జనవరి3: పల్లిసారథి గ్రామపరిధిలో గల చినవంక, డోకులపాడు, మెట్టూరు,గుణుపల్లి, అక్కుపల్లిల్లో గల కిడ్నీ రోగులకు ఉద్దానం ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు యు.నీలవేణి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ దుర్గారావు, టీడీపీ నాయకులు యు.ఉదయ్‌కుమార్, మోహనరావు,షణ్ముఖరావు పాల్గొన్నారు.

చంద్రన్నకానుకలు...

వెంకటాపురం(వజ్రపుకొత్తూరు): వెంకటాపురంలో చంద్రన్నకానుకలను తెలుగు యువత మండలాధ్యక్షుడు మరడ దుర్యోధన రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మామిడి అప్పారావు, పంచాయతీకార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

అమలకుడియా(పలాస): అమలకుడియా జన్మభూమి సభల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు లబ్ధిదారులకు చంద్రన్న సంకాంత్రి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దువ్వాడ కృష్ణమూర్తినాయుడు,గంగారామ్ పాల్గొనారు.

దివ్యాంగులకు పరికరాలు..

పద్మనాభపురం(పలాస): స్థానిక సత్యసాయి స్పిరిచ్యువల్‌ట్రస్టులో పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ దివ్యాంగులకు పరికరాలను అందజేశారు. ఆయన వెంట నాయకులు టంకాల రవిశంకరగుప్తా, మల్లా కృష్ణారావు, జేఎస్.రావు, జామిరామారావు ఉన్నారు.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చండి

గడ్డూరు(వజ్రపుకొత్తూరు),జనవరి3: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చీపురుపల్లి పంచాయతీ పరిధిలోగల గడ్డూరులో మత్స్యకార మహిళలు, నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు నరహరి, కోదండరావు, జగదీష్ పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోండి

ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు

బ్రాహ్మణతర్ల(పలాస),జనవరి3:సావిత్రిభాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.బుధవారం పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జడ్పీ హైస్కూల్‌లో సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకొనిజాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సువర్ణకుమారి, పద్మ, వాసంతి, యామినిలను సన్మానించారు. కాగా పలాస ప్రభుత్వోన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

పద్మనాభపురం(పలాస):స్థానిక పద్మనాభపురంకాలనీ యూపీ స్కూల్‌లో సావిత్రిబాయిపూలె జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేఎస్ఆర్.లక్ష్మి, బి.రామతులసి, హెచ్.వాసంతి, జి.సత్యవతి, బి.లక్ష్మి, జయప్రద,పద్మ పాల్గొన్నారు.

పూడిజగన్నాథపురం(పూండి): ఉపాధ్యాయినులు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఎం డొక్కరి ధనుంజయులు పిలుపునిచ్చారు. వజ్రపుకొత్తూరు మండలంలోని పూడిజగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిభాయిపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దున్న తులసీరావు, డి .అప్పలస్వామి, ఢిల్లేశ్వరరావు, ఆశాజ్యోతి,సుధారాణి, ధర్మారావు, టి.రూప పాల్గొన్నారు.

చినడోకులపాడు(వజ్రపుకొత్తూరు): సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయినులకు ఆదర్శమని ఎంఈవో పి. కృష్ణప్రసాద్ అన్నారు. చినడోకులపాడులో సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయినుల దినోత్సవాన్ని యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయినులు సంయుక్తరాణి, ఎస్.జయలక్ష్మిలను సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిట్టిబాబు సర్పంచ్ అంబటి లక్ష్మణమ్మ, మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి, యుటీఎఫ్ ప్రతినిధులు జయరామ్, పి.వేణుగోపాల్, సాంబమూర్తి, ఉపేంద్ర పాల్గొన్నారు.

సిరిపురం(హరిపురం):మందస మండలంలోని పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జె.సుందరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయినుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు కె.కుమారి, ఎస్.శ్రీదేవి, పి.శశి, ఇందిర, జయలలిత సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎన్.కరునాకర్, డీపీ చౌదరి, కె.రామేశ్వరరావు, వైపె నాయుడు, ఏబీ షన్ముఖరావు, ఎస్.సోమనాధ్ పాల్గొన్నారు. ▸▸మందస మండలంలోని హరిపురం హైస్కూల్ ఆవరణలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినుల దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యూటీఎఫ్ బాధ్యులు కె.మాధవరావు, ఎస్.భాస్కరరావు, ఆర్.పరమేశ్వరరావు, జి.కోదండరావు, ఆచారి, సోమేశ్వరరావు, ధర్మారావు, రమణ, తవుడు, కృష్ణారావు, మురళి, ప్రకాశరావు, వల్లభరావు పాల్గొన్నారు.

జన్మభూమి హామీలు నెరవేర్చండి

రోటరీనగర్(పలాస),జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం పర్యటన అర్థరహితమని, గతంలో ఇచ్చిన జన్మభూమి హామీలే నేటికీ నెరవేర్చకపోగా ఏ మొహం పెట్టుకొని మళ్లీ పర్యటిస్తున్నారని వైసీపీ కన్వీనర్ డాక్టర్ సీదిరి అప్పలరాజు విమర్శించారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చుకోలేకపోయారన్నారు.కనీసం ఈ జన్మభూమిలోనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి మెట్టకుమారస్వామి, మరడ భాస్కరరెడ్డి, పైల వెంకట్రావు(చిట్టి), దువ్వాడ మధుకేశ్వరరావు, గురయ్యనాయుడు, ఉంగ సాయికృష్ణ, సీదిరి చిరంజీవులు, సన్యాసి అప్పో, శ్రీకాంత్ పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదం జరిగిన స్థలంలో పరిశీలిస్తున్న సీదిరి అప్పలరాజు

మాజీ ఎంపీపీకి పరామర్శ

సవరరాజపురం(మందస):మందస మండలం సవరరాజపురంలో మాజీ ఎంపీపీ సవర కామేశ్‌కు చెందిన ధాన్యం కాలిబూడిదకావడంతో పలాస నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు.

గ్యాస్‌స్టౌలు పంపిణీ

పలాస,జనవరి3: 17వ వార్డులో దీపం పథకం కింద నలుగురికి గురికి గ్యాస్‌స్టౌలను టీడీపీ నాయకుడు దడయాల నర్సింగులు పంపిణీ చేశారు. అలాగే చినబాడం జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఏకరూపదుస్తులను కౌన్సిలరు కోత అరుణకుమారి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు బి.సుభాష్, ఎన్.షణ్ముఖరావు, బి.కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, పి.నిర్మల, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

కాశీనగర్‌లో సాగునీటి సమస్య పరిష్కారం

పర్లాకిమిడి ఎమ్మెల్యే సూర్యారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పర్లాకిమిడి, జనవరి3: గజపతి జిల్లా కాశీనగర్ సాగునీటి సమస్య త్వరలో పరిష్కారంకానుందని ఎమ్మెల్యే కె.సూర్యారావు తెలిపారు. బుధవారం పర్లాకిమిడిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సమితిలో రాణిపేట, సిద్దమడుగు, సియాలి పంచాయతీల్లో ఎత్తిపోతల పథకం లేవని తెలిపారు.దీంతో వందల ఎకరాలు ఆయకట్టు రైతుల సమస్యపై సీఎం నవీన్‌పట్నాయక్‌కు పలుసార్లు లేఖ రాసినట్లు చెప్పారు.ఒక్కో పంచాయతీలో 500 నుంచి రెండు వేల హెక్టార్లకు క్లస్టర్ ద్వారా సాగునీటిని ఎత్తిపోతల పథకం ద్వారా పంపించనున్నట్లు తెలిపారు. సమితిలో చేపడుతున్న ఎత్తిపోతల పథకంలో రాణిపేట, సిద్దమడుగు, సియాలి పంచాయతీలను చేర్చేందుకు ప్రభుత్వానికి కోరినట్లు చెప్పారు.

రెండో పంటకు నీరివ్వండి

రేగిడి, జనవరి 3: తోటపల్లి కుడిప్రధాన కాలువ రాజాం కెనాల్ నుంచి రెండో పంటకు తోటపల్లి కుడి ప్రధాన కాలువ నుంచి సాగునీరందించాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పాలవలస రామినాయుడు అధికారులను కోరారు. బుధవారం ఉంగరాడమెట్ట వద్ద వారు విలేఖరులతో మాట్లాడుతూ తోటపల్లి కుడి ప్రధానకాలువ ద్వారా రాజాం, రేగిడి మండలాల్లోని ఐదువేల ఎకరాల్లో వేసిన మొక్కజొనకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇటీవల కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆరుతడి పంటలకు తోటపల్లి ద్వారా నీరందిస్తామని హామీ ఇచ్చినా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు.అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమపథకాలు అందడంలేదని ఆరోపించారు. రెవెన్యూసదస్సులు ఏర్పాటుచేసినా భూమికి పట్టా, ఇళ్లాలికి ఇంటి పట్టా ఇంతవరకు అందజేయలేదన్నారు. మ్యూటేషన్ల ప్రక్రియలో రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.

రెండు పూరిళ్లు దగ్ధం

పొందూరు, జనవరి 3: మండలంలోని బురిడి కంచరాంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్దపాటి ఈశ్వరరావు, వండాన సెంచులుకు చెందిన పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈశ్వరరావు కుటుంబానికి చెందిన సుమారు నాలుగు తులాల బంగారంతో కాలిపోవడంతో పాటు రూ.2.50 లక్షల వరకు ఆస్తినష్టం జరిగింది. పొందూరు నుంచి అగ్నిమాపక వాహనం చేరేసరికి ఇళ్లు బూడిదయ్యాయి. ఈ సందర్భంగా సిలిండర్ పేలగా, ఎవరూ ఆ సమయంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



ఆహుతవుతున్న పూరి గుడిసెలు

చెత్త తొలగింపు

పర్లాకిమిడి, జనవరి3: పర్లాకిమిడి మెయిన్‌రోడ్డు డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది బుధవారం తొలగించారు. రోజుల తరబడి కాలువలో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు నిల్వ ఉండడంతో ఇబ్బంది పడుతుండడంతో సిబ్బంది చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

డీపీఆర్‌వోగా రవిచంద్రనాయక్

పర్లాకిమిడి,జనవరి3: గజపతి జిల్లా డీపీఆర్‌వోగా రవిచంద్రనాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇది వరకూ రాయగడ జిల్లా డీపీఆర్‌వోగా మూడేళ్లపాటు పని చేశారు. ఇక్కడ డీపీఆర్‌వోగా ఉన్న బీరం చి నారాయణప్రదాన్ గంజాం జిల్లా ఛత్రపూర్ డీపీఆర్‌వోగా బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన డీపీఆర్‌వోను సన్మానించారు.



మాట్లాడుతున్న పాఢి

బెత్తగూడలో పోలీసు క్యాంటీన్ ప్రారంభం

పర్లాకిమిడి, జనవరి 3: బెత్తగూడలో గల పోలీసు రిజర్వుడు కార్యాలయ ప్రాంగణంలో క్యాంటీన్‌ను ఎస్పీ అముల్యకుమార్‌దాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పోలీసులకు చౌకధరల్లో ఈ క్యాంటీన్‌లో సరకులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహ్మద్‌ఇంతియజ్, దుర్యోధనబెహరా, ఆర్‌ఎఫ్ హోమ్‌గార్డులు పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం హోంగార్డు అధికారులు, జిల్లా పోలీసులతో సమస్యలపై ఎస్పీ చర్చించారు.



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ అమూల్యకుమార్‌దాస్

హౌస్‌సర్జన్ల స్టైఫండ్ పెంపు

పర్లాకిమిడి, జనవరి 3: రాష్ట్రంలో పలు కళాశాలలో వైద్యవృత్తిలో ఉన్న హౌస్‌సర్జన్లకు స్టైఫండ్‌ను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు రూ.15 నుంచి రూ.20వేల వరకూ పెంచుతూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈఏడాది ఏప్రిల్ నుంచి పెంచిన స్టైఫండ్ వర్తిస్తుంది. రాష్ట్రంలో గల ఎంకేసీజీ (బరంపురం), ఎస్‌కెవి మెడికల్ ఆసుపత్రి (కటక్), ఉర్లామెడికల్ కళాశాల హౌస్‌సర్జన్లకు ఈపెంపు వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

సంక్షిప్తం

కిడ్నీరోగులకు మందుల పంపిణీ



యర్రగోవిందపుట్టుగ(కవిటి రూరల్), జనవరి3: మండలంలోని యర్రగోవిందపుట్టుగ పాఠశాల ఆవరణలో యర్రగోవిందపుట్టుగ, సహాలాలపుట్టుగ, తొత్తిడిపుట్టుగల్లోని 90 మంది కిడ్నీ రోగులకు నెలకు సరిపడా మందులు ఉచితంగా మిషన్ ఉద్దానం ఎన్ఆర్ఐ తరపున అమెరికాలో తెలుగు వైద్యులు కుమార్‌కొత్తపల్లి, ఆకుల రవి, రఘుత సూర్యాప్రకాష్ బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కో బాధితుడికి వెయ్యి నుంచి రెండు వేలవిలువ చేసే మందులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలోని తెలుగు ప్రజలు నిధి ఏర్పాటు చేసి కిడ్నీ రోగులకు మందులు పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్దానంలో పరిశోదన కేంద్రం ఏర్పాటుచేసి కిడ్నీ వ్యాధి నిర్మూలనకు సహకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు దుర్గారావు, కిరణ్‌కుమార్, శైలజ, సందీప్, శ్రీకృష్ణమూర్తి సేవాసంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జనసేనా సేవాదళ సభ్యులు దాసరిరాజు, దుర్యోధన, రవిరెడ్డి, సాయిప్రదీప్ పాల్గొన్నారు.



నిర్వాసితులతో మాట్లాడుతున్న అరుణ

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

ఎల్.ఎన్.పేట, జనవరి 3: వంశధార నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని రైతు కూలి సంఘ జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ తెలిపారు. బుధవారం మండలంలోని శ్యామలాపురం వద్ద తులగాం నిర్వాసితుల పునరావాస కాలనీలో మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు ఫేజ్-2 నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించకపోవడం కక్ష సాధింపేనని విమర్శించా రు.పునరావాసకాలనీల్లో తాగునీటి సౌకర్యం, గుడి సెలు, పాకలు, రేకుల షెడ్లకు విద్యుత్ సౌకర్యం లేక నిర్వాసితులు అవస్థలకు గురువుతున్నారని తెలిపారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసరావు, బెహరా శంకరరావు పాల్గొన్నారు.

7న చదరంగం పోటీలు

టెక్కలి, జనవరి 3: టెక్కలి అంబేద్కర్ భవనంలో ఈనెల ఏడోతేదీన సిక్కోలు చదరంగ చాంపియన్ పోటీలు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅండర్ -9, అండర్-11, అండర్-13 విభాగాల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సనపల భీమారావు బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.ఐదువేల నగదు తోపాటు ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 9912559735 నెంబర్‌కు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు

హరిపురం: మండలంలోని బహాడపల్లిలో ఇద్దరు తాపీమేస్త్రీలకు విద్యుదాఘాతానికి గురయ్యారు. డిమిరియాకు చెందిన సీర అశోక్, పి.దుర్యోదన పని ముగించుకొని కిందకు దిగుతుండగా తీగలు తగడంతో విద్యుదాఘాతానికి గురికావడంతో 108లో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం

పాతపట్నం జనవరి 3: గిరిజనుల్లో అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి తెలిపారు. మెళియాపుట్టి మండలానికి మంజూరైన గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను పాత పట్నం వైటీసీలో తాత్కాలిక బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఆంగ్లమాధ్యంలో కార్పొరేట్ స్థాయికి మించి నాణ్యత ప్రమాణాలతో బోధనకు ఏకలవ్య స్కూల్ దోహదపడుతుందని తెలిపారు. ఐటీడీఏ పీవో శివశంకర్ మాట్లాడుతూ ఏకలవ్యస్కూల్‌లో డిజిటల్ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. బాలబాలికలకు వేర్వేరుగా వసతిగృహాల ఏర్పాటుచేయడంతోపాటు సీబీఎస్ఈ సిలబస్‌తో కూడిన ఆంగ్లమాధ్యంలో బోధించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బొమ్మిక ఆశ్రమస్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సీతారామ్మూర్తి, డిప్యూటీ డీఈవో గూన రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ పి.మన్మథరావు, ఎంపీపీ కొల్లాశారద, జడ్పీటీసీ సభ్యురాలు సీమ మీనాక్షీదేవి, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు వీరభద్రరావు, డీసీసీబీ డైరెక్టర్ మిరియాబిల్లి శ్యాంసుందరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు పైలలక్ష్మయ్య, పైల బాబ్జీ పాల్గొన్నారు.



మాట్లాడున్న వెంకటరమణమూర్తి

'జన్మభూమి' గ్రామసభ రసాభాస

- వండువలో ఇరువర్గాల తోపులాట
- సభను అడ్డుకున్న ఎమ్మెల్యే కళావతి
- పోలీసుల జోక్యం.. తగ్గని ఉద్రిక్తత





జన్మభూమిలో అధికారులను నిలదీస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఇరువర్గాలను అడ్డుకుంటున్న పోలీసులు

వండువ (వీరఘట్టం), జనవరి 3: వండువ గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభ రసాభాసగా మారింది. ఇరు వర్గాల తోపులాటతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి.. సర్పంచ్ విజయకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు మనోరమతో కలిసి సభను అడ్డుకున్నారు. అధికారులు ఎమ్మెల్యేకు నచ్చజెప్పినా ఆమె ససేమిరా అన్నారు. నాలుగేళ్లగా అర్హులైన 90 మంది పింఛన్లు అందడం లేదని, గ్రామసభలో గుర్తించినప్పటికీ ఉపాధి పనులు చేపట్టలేదని, 200 మందికి జాబ్ కార్డులు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. గ్రామాభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఏకపక్షంగా ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తున్నారని అధికారులను నిలదీశారు. మరుగుదొడ్ల బిల్లులు, రుణాల పంపిణీ జన్మభూమి కమిటీ సభ్యుల సూచనల మేరకే పంపిణీ చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే అనుచరులు, టీడీపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కొద్దిపాటి తోపులాటకు దారితీసింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పినప్పటికీ పరిస్థితులు చల్లారలేదు. సుమారు మూడు గంటల పాటు ఇరువర్గాల మధ్య జరిగిన వాదోపవాదనల కారణంగా ఎటువంటి సమస్యలు ప్రస్తావించకుండానే అధికారులు సభను ముగించారు.

ఎస్.రంగారాయపురంలో అధికారులకు చేదు అనుభవం



ఎస్.రంగారాయపురంలో సభను బహిష్కరించడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

ఎస్.రంగారాయపురం(సంతకవిటి), జనవరి 3: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం రెండో రోజు బుధవారం కూడా అధికారులకు చేదు అనుభవమే ఎదురైంది. బొద్దూరు, ఎస్.రంగారాయపురం, సిరిపురం, గరికిపాడులో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఎస్.రంగారాయపురంలో అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. సభను బహిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఉప సర్పంచ్ ఇనమల సీతాపతి మాట్లాడుతూ, గత జన్మభూమిలో సమస్యలపై ఇచ్చిన వినతులు పరిష్కారం కాలేదన్నారు. ● బొద్దూరులో నిర్వహించిన కార్యక్రమంలో అప్పారావు అనే రైతు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జలసిరి కోసం గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకుంటే ఇప్పటికీ బోరు మంజూరు కాలేదని, అలాంటప్పుడు ఈ సమావేశాలు ఎందుకని నిలదీశారు. తామేమీ చేయలేమని ఎంపీడీవో సమాధానం చెప్పడంతో రైతులు ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. తహసీల్దార్ గార సురేష్, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, సర్పంచ్ మొయ్యి అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

దోనుబాయి, పుబ్బాడలో బహిష్కరణ

సీతంపేట రూరల్, జనవరి 3: బోయివాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్టు శాసనమండలిలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మత్స్యకారులను, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని దోనుబాయి, పుబ్బాడ పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను ఆదివాసీలు బహిష్కరించారు. దోనుబాయి సర్పంచ్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ వెంకునాయుడు, పుబ్బాడ సర్పంచ్ కేశవరావు జన్మభూమి జరగకుండా అడ్డుకున్నారు.

అర్హులందరికీ పింఛన్లు

- ఉగాది నుంచి పంపిణీ చేస్తాం
- 'జన్మభూమి'లో మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, జనవరి 3, (రావివలస): అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ కొత్తగా మంజూరైన పింఛన్లను ఉగాది నుంచి అందిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం రావివలసలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 పింఛన్లు అవసరం కాగా రెండువేల చొప్పున విడుదలయ్యాయని, మిగిలినవి త్వరలో మంజూరు చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రేషన్ కార్డుదారులకు కిలో కందిపప్పును రూ.40 అందించనున్నట్లు చెప్పారు. అలాగే, అరకిలో పంచదార సైతం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కిరోసిన్ ఇంజిన్ ఉన్న రైతులను గుర్తించి వారికి కిరోసిన్ సరఫరా చేస్తామని మంత్రి తెలిపారు. వంశధార ఎడమ కాలువ కింద రెండు పంటలు వేసుకునేందుకు మరో మూడు నెలల్లో సాగునీరు అందిస్తామన్నారు. రూ.90కోట్లతో వంశధార, నాగావళి అనుసంధానం శ్రీకారం చుట్టనున్నామన్నారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చంద్రన్న బీమా పథకం ప్రధాన కారణంగా నిలవనుందన్నారు. ఉగాది నుంచి పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ.35వేలు చొప్పున చంద్రన్న పెళ్లికానుక అందిస్తామన్నారు. దేశ చరిత్రలోనే హిజ్రాలకు నెలకు రూ.1500 పింఛన్ అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. ఒంటరి మహిళలకు కూడా పింఛన్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ దరఖాస్తులను డీఆర్‌డీఏ స్వీకరించనుందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి శివరాంప్రసాద్, ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో హరిహరరావు, ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యులు సుప్రియ, లమ్మత లక్ష్మి, హనుమంతు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారావు, సర్పంచ్ జగదీష్, ఎల్.ఎల్.నాయుడు, బగాది శేషగిరి, చాపర గణపతి, తదితరులు పాల్గొన్నారు.



స్వయం శక్తి సంఘాలకు రుణాల చెక్కులు అందిస్తున్న మంత్రి కళా, కలెక్టర్



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

'జన్మభూమి'తో సమస్యల పరిష్కారం

- జిల్లాలో 25వేల బోర్లకు అనుమతులు
- మంత్రి కళా వెంకటరావు

టీడీవలస(జి.సిగడాం), జనవరి 3: ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు జన్మభూమి- మా ఊరు కార్యక్రమం దోహదపడుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, విద్యుత్ శాఖామంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. బుధవారం టీడీవలసలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగావళి, వంశధార నదులు అనుసంధానం చేసి మిగులు జలాలను విశాఖపట్నం తరలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. రబీ కోసం మడ్డువలస జలాశయం ద్వారా నీరు విడుదల చేసిన సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 25 వేల బోర్లకు అనుమతులు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. రూ.4 లక్షల వ్యయంతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. లో వోల్టేజి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌లు పెడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రైతులకు ట్రాక్టర్లు, స్వయం శక్తి సంఘాలకు రూ. 56 లక్షలు వడ్డీ లేని రుణాల చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రుణమాఫీ పత్రాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశారు. దివ్యాంగురాలు మక్క రామలక్ష్మి వివాహానికి సంబంధించి రూ.2 లక్షల చెక్కు ఇచ్చారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కలెక్టర్ కె.ధనంజయరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రజల వద్దకు పాలనే ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో అమరావతి ప్రత్యేకాధికారి బాలకృష్ణ, డీఎంహెచ్‌వో సనపల తిరుపతిరావు, ప్రత్యేకాధికారి కేవీ ఆదిత్యలక్ష్మి, సర్పంచ్ టి.జగన్మోహిని, ఎంపీపీ డి.సూరీడమ్మ, జడ్పీటీసీ సభ్యుడు టంకాల లక్ష్మి, టీడీపీ నాయకులు కుమరావు రవికుమార్, భూపతి శ్రీరామ్మూర్తి, బి.వెంకటేశ్వరరావు, బెవర జగన్నాథరావు, వీవీ గోపాలరావు పాత్రో, కామోజుల సీతారాం, పొగిరి అక్కలనాయుడు, పలిశెట్టి సూర్యనారాయణ, టి.మౌళీశ్వరరావు, తహసీల్దార్ టి.నర్సయ్య , అధికారులు పాల్గొన్నారు.

[redacted] సంక్షిప్తం



మంత్రితో చర్చిస్తున్న కాకినాడ పోర్టు అధికారి మూర్తి

భావనపాడు పోర్టుపై కదలిక

టెక్కలి, జనవరి3: భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సంబంధించి 2,050 ఎకరాల్లో నిర్మాణం చేసేందుకు అదానీ కంపెనీ టెండర్లు దక్కించుకున్న వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల 31న ఈ ఫైల్‌పై సంతకం చేశారు. ఇప్పటికే రెవెన్యూ యంత్రాంగం భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. త్వరలో విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల సదస్సులో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకోనుంది. ఈ నేపథ్యంలో బుధవారం కాకినాడ పోర్టు ఆఫీసర్ కెప్టెన్ మూర్తి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి ఈ విషయంపై చర్చించారు. పోర్టు పనులకు ప్రభుత్వం ఆమోద ముద్ర లభించిన తరువాతే పనులు జరుగుతాయని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మర్రిపాడు, భావనపాడు, దేవునల్తాడ గ్రామాలకు సంబంధించి 2,050 ఎకరాల స్థలం పోర్టుకు అవసరం అని గుర్తించడంతో పాటు మర్రిపాడుకు సంబంధించి కుటుంబ సర్వేను అధికారులు నిర్వహించారు.



మాట్లాడుతున్న ధర్మాన

కాలయాపన సరికాదు

(కలెక్టరేట్, జనవరి 3)

మత్స్యకారుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ కాలయాపన సరికాదని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కలెక్టరేట్ వద్ద గత 24 రోజులు మత్స్యకారులు చేస్తున్న రిలేనిరాహార దీక్షల్లో బుధవారం ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే వారిని ఎస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. మత్స్యకారులకు తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మైలపల్లి లక్ష్ముడు, డి.సుధ , డి.చిన్నారావు పాల్గొన్నారు.

సీఎం ఫోన్ ఎత్తండి

టెక్కలి: పింఛన్లు, రేషన్ సరుకులతో పాటు ఇతర సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఫోన్లకు వస్తున్న వాయిస్ కాల్స్‌ను ఎత్తి సమాధానం చెప్పాలన్నారు. జిల్లాలో 26శాతం మాత్రమే ఈ ఫోన్‌కు సమాధానం చెబుతున్నారని, మిగతా వారు కూడా పథకాలపై తమ అభిప్రాయం చెప్పాలన్నారు.

సారూ... హామీలు నెరవేర్చరూ!

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. సిక్కోలును ప్రగతి పథంలో నడిపిస్తానని జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారీ చెబుతున్నారు. జిల్లాకు వచ్చిన ప్రతిసారీ ఎన్నో హామీలు ఇచ్చారు. ఇలా 2014 అక్టోబరు నుంచి ఇప్పటివరకు 66 హామీలు ఇచ్చారు. ఇందులో వ్యక్తిగతంగా కొందరికి ఇచ్చిన చిన్నచిన్నహామీలను మినహాయిస్తే 60 హామీల వరకు నెరవేరాల్సి ఉంది. ఇన్నేళ్లలో సగానికిపైగా కార్యరూపం దాల్చలేదు. సీఎం ఇచ్చిన హామీల్లో కొన్నింటికి నిధుల సమస్య, మరికొన్ని అధికారులు పట్టించుకోక, పర్యవేక్షించక కాగితాలపైనే మూలగాల్సిన దుస్థితి దాపురించింది. ప్రధానంగా జిల్లా తలరాతను మార్చివేసే వరి పరిశోధన కేంద్రం, మెరైన్ యూనివర్సిటీ ఏర్పాటుపై అడుగు ముందుకు పడలేదు. భావనపాడు, కళింగపట్నం ఫిషింగ్‌హార్బర్‌ల నిర్మాణం ముందుకు కదల్లేదు. జిల్లా కేంద్రానికి ఇచ్చిన భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ, ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం కాగితం దాటనేలేదు. వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు సీఎం హామీ మేరకు రూపొందించిన రూ.240 కోట్లతో తోటపల్లి ఆధునికీకరణ ప్రతిపాదనలకూ మోక్షం కలగలేదు. ఇలా ఎన్నో ఎన్నెన్నో.. ఈ నేపథ్యంలో నేడు సీఎం చంద్రబాబు ఇచ్ఛాపురంలో జన్మభూమి కార్యక్రమానికి హాజరవుతున్నందున జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఆయన ఇచ్చిన హామీల ప్రస్తుత పరిస్థితిపై "ఆంధ్రజ్యోతి" అందిస్తోన్న కథనం.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి జిల్లాకు వస్తున్నారు. నాలుగేళ్ల కాలంలో ఆయన జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వరాలు కురిపించారు. వాటిలో కొన్ని ఆచరణలోకి రాగా... చాలా అంశాలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉండిపోయాయి. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని, వెనుకబడిన జిల్లా పేరును మారుస్తానని చేసిన బాసలు ఆర్థిక సమస్యలతో కొన్ని, అధికారుల అలసత్వంతో కొన్ని పట్టాలెక్కలేదు. మరోసారి జన్మభూమి- మాఊరులో పాల్గొనేందుకు వస్తున్న ముఖ్యమంత్రి పెండింగ్ సమస్యలపై దృష్టిసారించి వాటికి మోక్షం కల్పించాలని జిల్లా వాసులు కోరుతున్నారు. జిల్లా వాసులకు ముఖ్యమంత్రే స్వయంగా ఇచ్చిన హామీలు... వాటి పరిస్థితిపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న కథనం....

- జిల్లాలో పడకేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీలు
- ఇచ్ఛాపురంలో కలగా ఉద్యాన కళాశాల ఏర్పాటు
- కాగితాలపైనే వరి పరిశోధన కేంద్రం, మెరైన్, ఓపెన్ యూనివర్సిటీ
- గాలిలోనే భావనపాడు, కళింగపట్నం ఫిషింగ్ హార్బర్
- వంశధార, అనుసంధానం, ఆఫ్‌షోర్, రాజాం రహదారుల విస్తరణ మెరుగు



శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నియోజకవర్గం

● 2015 ఫిబ్రవరి 14న శ్రీకాకుళంలో రైతు సదస్సు సందర్భంగా పర్యటించిన సీఎం రూ.119 కోట్లతో నగరానికి భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ప్రాథమిక పనులకు అమృత్ స్కీం కింద రూ.35.34 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు కాగితాల్లో పేర్కొన్నారు. కానీ పనులేవీ మొదలు కాలేదు. ● రూ.150 కోట్లతో నగరంచుట్టూ 19.20 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై అధ్యయనం చేసిన విశాఖ నగరాభివృద్ధి సంస్థ భూసేకరణకు అయ్యే వందలకోట్ల ఖర్చును పేర్కొంటూ ప్రభుత్వానికి నివేదిక పంపింది. అక్కడి నుంచి ఎలాంటి సమాధానం లేదు. ● శ్రీకాకుళం రూరల్ మండలంలో సీఎం చంద్రబాబు హుద్‌హుద్ తుపాను బాధితులను పరామర్శించడానికి 2014 అక్టోబరు 23న వచ్చారు. ఆ సందర్భంలో భూగర్భ విద్యుత్తు లైన్లు వేస్తామని ప్రకటించారు. ఇందుకు అధికారులు రూ.28.11 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. కానీ ఈ పనీ జరగలేదు. ● టేకు,సరుగుడు చెట్లు నష్టపోయినందున పరిహారం ఇస్తామని చెప్పారు. నెరవేరలేదు. ఈ హామీ నెరవేర్చడానికి రూ.12.28కోట్లు అవసరమని ప్రభుత్వానికి అధికారులు నివేదిక పంపారు. ఆచరణకు నోచుకోలేదు. ● లక్ష మరుగుదొడ్లను జిల్లాలో వందరోజుల్లో నిర్మిస్తామని అదే రోజున ప్రకటించారు. కానీ ఈహామీ ఇంకా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ పరిశీలనలోనే ఉంది. ● 2015 డిసెంబరు 7న పర్యటించినప్పుడు శ్రీకాకుళంలో మెరైన్‌యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఇదీ కలగానే ఉంది.



నరసన్నపేట: రాజుల చెరువు అభివృద్ధి కలేనా!

● 2015 ఫిబ్రవరి 14న పోలాకి మండలంలో రైతుసదస్సు సందర్భంగా సీఎం ఇక్కడ డీఎల్‌పురంలో వ్యవసాయభూముల పరిరక్షణకు డ్రైనేజీ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ పనిని దొరయ్య అండ్ కో కంపెనీకి అప్పగించారు. రూ.7.69కోట్ల వరకు ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. పని నత్తనడకగా నడుస్తోంది. ● అదే సందర్భంలో నరసన్నపేటలో రాజులచెరువును పర్యాటక కేంద్రంగా మార్చుతామని హామీ ఇచ్చారు. కానీ ఇది అసాధ్యమని అధికారులు ఆ తరువాత తేల్చారు.

ఎచ్చెర్లలో వరి పరిశోధన కేంద్రమేదీ?

● 2015 డిసెంబరు 7న జనచైతన్య సదస్సుకు వచ్చినప్పుడు ఎచ్చెర్లలో ఓపెన్ యూనివర్సిటీ మంజూరు చేస్తామన్నారు. ఇది అసాధ్యమని అధికారులే తేల్చేశారు. ● ఎచ్చెర్లలో వరిపరిశోధన కేం ద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వ్యవసాయశాఖ కమిషనర్ నుంచి ఎలాంటి స్పందన లేదు. ● 2016 సెప్టెంబరు 18న రణస్థలం మండలం పతివాడపాలెంలో పంచాయతీ భవనం మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. ఇంతవరకు అనుమతి లభించలేదు.



పలాస: నువ్వలరేవు వంతెన సాగు....తోంది!


● ఉప్పుటేరు-నువ్వలరేవు మధ్య వంతెన నిర్మాణానికి సీఎం 2015 డిసెంబరు 7న జనచైతన్య యాత్ర సందర్భంలో హామీ ఇచ్చారు. ఆర్వాత రూ.30 కోట్లు మంజూరయ్యాయి. కానీ పూర్తికాలేదు. ప్రస్తుతం పిల్లర్ల స్థాయిలోనే నిర్మాణం కొనసా..గుతోంది.





టెక్కలి : భావనపాడు ఫిషింగ్ హార్బర్ కోసం ఎదురుచూపులే!

● 2015 ఫిబ్రవరి 14న టెక్కలి నియోజకవర్గంలో రైతు సదస్సుకు హాజరైన సీఎం కళింగపట్నం, భావనపాడులో ఫిషింగ్‌హార్బర్ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెరవేరలేదు. బెంగళూరుకు చెందిన సీఐసీఈఎఫ్ బుడగట్లపాలెంలో స్థలం గుర్తించింది. ఆ తర్వాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ● భావనపాడు వద్ద హార్బర్ కోసం వేప్కాస్ కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించారు. రెండేళ్లు దాటినా ఇంకా డీపీఆర్ కూడా రూపొందించలేదు,



ఆమదాలవలస: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మోక్షమేదీ?

● పొందూరు మండలంలో ప్రభుత్వ ఆర్ట్స్,సైన్స్ డిగ్రీకళాలను ఏర్పాటు చేస్తామని సీఎం 2014 అక్టోబరు 15న హామీ ఇచ్చారు. రాజమండ్రిలోని ఆర్జేడీ నుంచి ఇందుకు సానుకూలత వ్యక్తపరుస్తూ కాలేజ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదిక పంపించారు. ఇందుకు సంబంధించి కాలేజీ మంజూరు ఉత్తర్వులు వెలువడలేదు. ● మోదలవలసలో రెల్లిగెడ్డ ఆధునికీకరణకు సీఎం హామీ ఇచ్చారు. పనులు కనీసం సగం కూడా పూర్తికాలేదు.

పాలకొండ: డయాలసిస్ యూనిట్ ఎప్పుడు?

● వీరఘట్టం మండలంలో గతేడాది సెప్టెంబరు 11న పర్యటించిన సీఎం ప్రైవేటు ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ బాధితులకు పెన్షన్లు ఇస్తామని ప్రకటించారు. ఈ హామీ నెరవేరలేదు. కేవలం ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు మాత్రమే పెన్షన్ అవకాశం కల్పించింది. ●గతేడాది సెప్టెంబరు 6 పర్యటనలో తోటపల్లి ఆయకట్టు ఆధునికీకరణకు హామీ ఇచ్చారు. అధికారులు రూ.240కోట్లతో అంచనాలు తయారుచేసి జలవనరులశాఖకు పంపారు. కానీ ఇది ఆమోదానికి నోచుకోలేదు.





పరుగులిడుతున్న సీఎం హామీలివే...

● వంశధార ప్రాజెక్టును పూర్తిచేస్తామని 2015 డిసెంబరు 7న సీఎం ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్వాసితుల కోసం సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.421 కోట్లు మంజూరు చేశారు. దీంతో పరిహారం పంపిణీ పూర్తయింది. హిరమండలం రిజర్వాయర్ పనులు 70 శాతానికిపైగా కొలిక్కి వచ్చాయి ప్రాజెక్టు పూర్తికి గతేడాది నుంచి ప్రతి సోమవారం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. దీంతో ఈ ఏడాది ప్రాజెక్టు ప్రారంభం కానుంది. ● 2015లో రైతు సదస్సుకు శ్రీకాకుళం వచ్చినప్పుడు రిమ్స్‌లో కొత్తభవనాల నిర్మాణానికి రూ.20కోట్లు, 100నుంచి 150 సీట్ల వరకు పీజీ సీట్లు పెంచడానికి రూ.10కోట్లు ఇస్తామని వెల్లడించారు. ఈ హామీ నెరవేరింది. రిమ్స్‌లో భవన నిర్మాణంతోపాటు పీజీ సీట్లు పెరిగాయి. ● 2015 ఫిబ్రవరిలో ఇచ్చిన హామీ మేరకు బొంతు-సారవకోట ఎత్తిపోతల పథకానికి రూ.180 కోట్లు మంజూరయ్యాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది నిర్మాణమైతే 11,700 ఎకరాలకు సాగునీరందుతుంది. ● పలాసలో ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తికి 2015 డిసెంబరు ఏడున సీఎం హామీ ఇచ్చారు. రెండేళ్లపాటు ముందుకు వెళ్లలేదు. గతేడాది చివర్లో ప్రాజెక్టుకు సీఎం రూ.466 కోట్లు మంజూరుచేశారు. దీంతో శరవేగంగా పరుగులు తీస్తున్నాయి. ● అదే సమయంలో వంశధార-నాగావళి నదుల అనుసంధానానికి ఇచ్చిన హామీ కార్యరూపం దాలుస్తోంది. గతేడాది చివర్లో ఇందుకు రూ.90 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. ● పలు చిన్నతరహా ఎత్తిపోతల పథకాలకు ఇచ్చిన హామీలకు సంబంధించి హైడ్రాలజీ అనుమతులు రావలసి ఉంది. ● రాజాంలో రహదారుల విస్తరణకు గతేడాది జనవరి 6న సీఎం హామీ ఇచ్చిన తర్వాత పనుల్లో కదలిక వచ్చింది. రూ.3.89కోట్ల నిధులకు అనుమతులు రావడంతో పనులు వేగంగానే జరుగుతున్నాయి. ● నరసన్నపేటలో సీఎం 2015 ఫిబ్రవరి 14న ఎర్రన్నాయుడి పార్కు అభివృద్ధికి హామీ ఇచ్చారు. దీంతో అధికారులు రూ.34.50 లక్షలు మంజూరుచేశారు. ఈ పనులు ప్రస్తుతం 80శాతం పూర్తయ్యాయి. ఫిబ్రవరిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.



ఇచ్ఛాపురంలో హార్టీకల్చర్ కళాశాల ఏర్పాటయ్యేనా?

● నియోజవర్గంలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు సీఎం 2015 డిసెంబరు 7న జనచైతన్య సదస్సులో హామీ ఇచ్చారు. కవిటి మండలం సిలిగాం వద్ద స్థలం పరిశీలించిన అధికారులు ఆ తర్వాత రావడం మానేశారు. కాలేజీ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందనేది కూడా తేల్చలేదు. వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ సాంకేతిక బృందం వచ్చి పరిశీలించిన తర్వాత పనులు తదుపరి దశకు తీసుకువెళ్తామన్న అధికారులు ఆతర్వాత దాని ఊసే మర్చిపోయారు. ● హుద్‌హుద్ తర్వాత కవిటి ఇద్దువానిపాలెంలో మత్స్యకారులకు సీఎం 498 ఇళ్లను మంజూరు చేశారు. ఇంతవరకు ఇవి పూర్తికాలేదు. ప్రారంభించిన కొన్ని ఇళ్లు ఎక్కడివక్కడే ఉన్నాయి. ● ఉద్దానం మంచినీటి ప్రాజెక్టును రూ.20 కోట్లతో ఆధునికీకరిస్తామని 2015 డిసెంబరున హామీ ఇచ్చారు. దీంతో రూ.19.30 కోట్లతో గ్రామీణనీటి సరఫరాశాఖ ఇంజనీర్లు నివేదిక తయారు చేశారు. ఇంతవరకు పంచాయతీరాజ్‌శాఖ నుంచి నిధులు విడుదల కాలేదు.



రాజాంలో మురుగునీటి పారుదల అవస్థేనా?

● జన్మభూమి మా ఊరు కార్యక్రమం కోసం గతేడాది జనవరి 6న రాజాంలో పర్యటించిన సీఎం ఇక్కడ మూడు చెరువులను సుందరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇంతవరకు ఏ పనీ జరగలేదు. వుడాకు అప్పగించినా పనుల్లో పురోగతి లేదు. ● అదే రోజు రాజాం పట్టణానికి రింగ్‌రోడ్డు నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఆతర్వాత సీఎం హామీ మేరకు కలెక్టర్, వుడా వీసీ ఇక్కడ పర్యటించారు. రింగ్‌రోడ్డు నిర్మాణానికి రూ.35 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ పరిపాలనశాఖ కమిషనర్ నుంచి అనుమతులు రాలేదు. ● పట్టణంలో మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మిస్తామన్నారు. ఇందుకు రూ.48 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి నివేదిక రూపొందించారు. ఇది ప్రస్తుతం మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వద్ద మూలుగుతోంది.

పరిశోధనా కేంద్రం ఏర్పాటయ్యేనా?

● కొబ్బరి రైతుల ఎదురుచూపులు

సోంపేట/ కవిటి: ఉద్దానం రైతుల ప్రధాన జీవనాధారమైన పంట కొబ్బరి. ఊరించే ప్రకటనలతో ఊహల్లో బతకుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కొబ్బరి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్దాన ప్రాంతపర్యటన నేపథ్యంలో పరిశోధన కేంద్రంపై ఓ మంచి ప్రకటన వస్తుందని ఆశిస్తున్నారు. రెండో కొనసీమగా గుర్తింపు పొందిన ఉద్దానం కవిటి మండలంలో కొబ్బరి పరిశోధన కేంద్రం ఏర్పా టు చేయాలంటూ స్థానిక రైతులు ప్రభుత్వాన్ని ఏళ్లుగా వేడుకుంటున్నారు. దీనిపై నేతలు అదిగో ఇదిదో అంటు ప్రకటనలే తప్ప అమలుకు ఎవరూ కృషి చేయడంలేదు. కనీసం ఇప్పటికైనా ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఊతమిచ్చినట్లువుతుందని స్థానికులు భావిస్తున్నారు. పరిశోధన కేంద్రం ఏర్పాటుకు సంబంధంచిన నాయకులు ఇచ్చిన హామీలు గాలిలో కలసిపోయాయి. జిల్లాలో కొబ్బరిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2లక్షలు మంది ఆధారపడి ఉన్నారు. ఏటా రూ. 200 కోట్లు లావాదేవాలు జరుగుతున్నాయి. ఉభయ గోధావరి జిల్లాల తరువాత అత్యధికంగా ఉద్దా నం లోనే కొబ్బరి సాగవుతోం ది. 30వేల ఎకరాలకు పైగా విస్తీ ర్ణంలో సాగు చేస్తున్నారు. కొబ్బ రి రైతులకు 1999 తుపాను పీడకలగా మిగిలిపోయింది. 1999, 2013, 2014లో సంభవించిన తుపాన్లతో ఉద్దానం కొబ్బరిరైతులు కోలుకోలేకుండా ఉన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటించిన ముగ్గురు ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్, ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిలు కొబ్బరి పరిశోధన కేంద్రం ఏర్పాటు అవశ్యకత గుర్తించి స్పష్టమైన హామీ ఇచ్చారు. చంద్రబాబు హయంలో 2003 లో కొబ్బరి పరిశోధనా కేంద్రానికి, బదులు పరిశీలన క్షేత్రాన్ని కవిటిలో ఏర్పాటు చేశారు. దీనివల్ల పెద్దగా ఫలితం కనిపించలేదు.



ఉద్దానంలో కొబ్బరితోటలు

సింకిలి ..కిలికిలి

కంచిలి

ఉద్దానం ప్రాంతంలో 1999లో పర్యటించిన ముఖ్యమంత్రి కంచిలి మండలంలోని సింకిలి సాగరాన్ని జలాశయంగాతీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటికీ ఇది కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వ హయాంలో గంగాసాగరాన్ని మినీ రిజర్వాయర్‌గా మార్చినప్పటికీ ఇంత వరకు పనులు నత్తనడకగా సాగడంతో నిధులు వెనక్కి మరలాయి. భూసేకరణతో పాటు రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో అధికారులు ఊదాసీన వైఖరి అవలంబించడంతో అర్థాంతరంగా నిలిచిపోయాయి. కంచిలి మండలంలోని సాగునీటి వనరులు అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ నేరవేరలేదు. 2014 ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన చంద్రబాబు సింకిలి, గంగాసాగరాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆతరువాత ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఇచ్ఛాపురం పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ఇప్పుడైనా సింకిలి సాగరాన్ని రిజర్వాయర్‌గా మార్చే ప్రతిపాదనకు బూజు దులుపుతారని, అపరబగీరథుడిగా పేర్గాంచిన ఆయన రైతులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు.



రిజర్వాయర్‌గా మార్చాల్సిన సింకిలి సాగరం ఇదే...

ఉత్తమ సేవలకు పురస్కారం

» ఉపాధ్యాయినులకు విశాఖలో పూలే అవార్డులను ప్రదానం చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సిక్కోలు మహిళా ఉపాధ్యాయినులు పురస్కారాలను స్వీకరించారు. బుధవారం విశాఖపట్నం ఆంధ్రాయూనివర్శిటీ కాన్వొకేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పూలే జయంతి వేడుకల్లో శ్రీకాకుళం అంధవరపు వరహా నరసింహం (వరం) నగరపాలక ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని పెంకి ఇందిరా మణి, శ్రీకాకుళం కస్తూరిబా బాలికా విద్యాలయం వ్యాయామోపాధ్యాయిని బూక సన్యాసమ్మ, పోలాకి కేజీబీవీ జీవశాస్త్ర ఉపాధ్యాయిని జి.జ్యోతి, లావేరు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఎస్.హైమావతి, రణస్థలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.గౌరీశ్వరమ్మ, కంచిలి మండలం పురుషోత్తపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయిని బి.సుబ్బమ్మ, ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాల వ్యాయామోపాధ్యాయిని పి.జయలక్ష్మి, రేగిడి ప్రత్యేక అవసరాల కేంద్రం ఐఈఆర్‌టీ ఉపాధ్యాయిని యు.మహేశ్వరి విద్య, మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు. విద్య, క్రీడారంగానికి ఈ మహిళామణులు చేసిన సేవలను మంత్రి కొనియాడారు. వరం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి.ఇందిరామణి సావిత్రిబాయి పూలే రాష్ట్ర మహిళా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా పీఆర్‌టీయూ నగరశాఖ గౌరవ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, అధ్యక్షుడు వి.శరత్‌బాబు, ప్రధానకార్యదర్శి డీవీఆర్ పట్నాయక్, కేవన్ గుప్తా, మహిళా ఉపాధ్యక్షురాలు సీహెచ్ జ్ఞానశ్రీ తదితరులు అభినందించారు.



మంత్రి గంటా చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తున్న మహిళా ఉపాధ్యాయినులు బి.సన్యాసమ్మ, జి.జ్యోతి, ఎస్. హైమావతి, పి. ఇందిరామణి, ఎస్.గౌరీశ్వరమ్మ, బి.సుబ్బమ్మ, పి.జయలక్ష్మి, ఉప్పు మహేశ్వరి

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియొనెల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బానీ(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కున్హర నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?
ఎ) లిబియా బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటినో చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాష్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

నోటిఫికేషన్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్‌ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Marg, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1) హిమాలయాలు, 2) ద్వీపకల్ప పీఠభూమి, 3) గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని వర్ణించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినప్పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది

2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.

3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు

4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.

7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.

8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1) జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...

1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.

2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.

3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది

2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.

3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది

4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది

5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.



దివ్యాంగులకు ఫిజియోథెరపీ

ఇచ్ఛాపురం,జనవరి3: మండల విద్యావనరుల కేంద్రంలో 11 మంది దివ్యాంగ చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ సేవలు అందించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ భార్గవి, అసిస్టెంట్ ఏఎల్ఎస్‌సీవో మురళీకృష్ణ, ఎంఈవో అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో సమస్యల పరిష్కారం







కొర్లాం సర్పంచ్‌ను సన్మానిస్తున్న అధికారులు, ఈదుపురంలో సమస్యలు వివరిస్తున్న యువతి, పెద్దశ్రీరాంపురంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సత్యారావు

కొర్లాం (సోంపేట), జనవరి3 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నట్టు ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మామిడిపల్లి, టి.శాసనాం, కొర్లాంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొర్లాంలో ఎంపీటీసీ సభ్యుడు పీవీ రమణ మాట్లాడుతూ, గొనకపాడు ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరారు. ఉత్తమ పంచాయతీగా కొర్లాం ఎంపికవడంతో సర్పంచ్ శివంగి సావిత్రిని సన్మానించారు. మామిడిపల్లి జరిగిన సభలో గ్రామానికి చెందిన సీహెచ్ అరుణ మాట్లాడుతూ, మా అబ్బాయి తరుణ్‌తో పాటు మరో విద్యార్థి నవీన్ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో పదికి 10 పాయింట్లు తెచ్చుకున్నారని, కానీ వారికి ఎలాంటి ప్రతిభ అవార్డు దక్కలేదన్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివిన ఓ విద్యార్థికి 9.6పాయింట్లు వస్తే ప్రతిభ అవార్డు ఇచ్చారని, మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడమే నేరామా అని ఆమె అధికారులను ప్రశ్నించారు. మామిడిపల్లి, తురకశాసనాం, కొర్లాం సర్పంచ్‌లు పాతిన శేషగిరి, పి.రూప, శివంగి సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ప్రత్యేకాధికారి ఎం.కరుణాకరరావు, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం, ఎంఈవో ఎస్.జోరాడు, ఏవో పి.శ్రీదేవి, కొర్లాం ఎంపీటీసీ సభ్యుడు పీవీ రమణ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈదుపురంలో గళం విప్పిన యువత

ఇచ్ఛాపురంరూరల్, జనవరి3: ఈదుపురంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు ఆధ్వర్యంలో జన్మభూమి -మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు సమస్యలపై గళమెత్తారు. ఆసుపత్రి లేకపోవడంతో ఇచ్ఛాపురం, కవిటికి వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఏ వీధిలో కూడా రోడ్లు, కాలువలు లేవని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంక్ , జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ● కొఠారిలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవు రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జి.చిట్టమ్మ, సాడి రాధాకుమారి, ప్రత్యేధికారి బి.లవరాజు, ఎంపీడీవో హెచ్.సత్యం, డీటీ ఎం.గణపతి, ఉపతహసీల్దార్ మురళీకృష్ణ, విద్యుత్ ఏఈ రవిశంకర్, ఏపీఎం సూర్యనారాయణ, ఏపీవో ఎస్.ప్రమీల, వెటర్నరీ డాక్టర్ బి.శిరీష, ఐసీడీఎస్ పీవో నాగలక్ష్మి, ఎంఈవో అప్పారావు, డి.కామేస్ తదితరులు పాల్గొన్నారు.

వెంటనే నివేదిక అందించండి

కవిటి, జనవరి3: ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి సంబంధించి గ్రామ సభల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ నర్సింగరావు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నోడల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులను వెంటవెంటనే కార్యాలయానికి అందజేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో పి.రామకృష్ణారావు, ఈవోపీఆర్డీ డి.సుదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించకపోతే ప్రభుత్వ పథకాలు బంద్

కంచిలి, జనవరి3: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, లేదంటే ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తామని మండల ప్రత్యేకాధికారి కె.సత్యారావు అన్నారు. పెద్దశ్రీరాంపురం, కొజ్జిరియా, బొగాబెణి, అంపురంలో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి జరగాలంటే వ్యవసాయంతో పాటు పరిశ్రమలు అవసరమన్నారు. పరిశ్రమల స్థాపన కోసం భూములను ఇవ్వాలని, అవసరమైతే ఊళ్లను వదిలిపెట్టి వెళ్లాలని ప్రత్యేకాధికారి సత్యారావు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, సర్పంచ్‌లు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు ఎవరితో చెప్పుకోవాలి

ఇచ్ఛాపురం, జనవరి3: జన్మభూమి కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడితే ప్రజలు ఎవరితో సమస్యలు చెప్పుకుంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. బుధవారం 4, 5వార్డుల్లో కౌన్సిలర్లు గేదెల శేఖర్, రవిబెహరా ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కార వేదికైన జన్మభూమికి అధికారుల రాకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, కౌన్సిలర్ ప్రతినిధులు పి.కోటి, ఎన్.కోటి, లోకేశ్వరావు మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

కవిటి రూరల్, జనవరి3: మండలంలోని రాజపురం, డి.గొనపపుట్టుగ, భైరిపురం గ్రామాల్లో తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణారావు ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కిరణ్ కుమారి, జడ్పీటీసీ సభ్యుడు రమేష అధ్యక్షత వహించారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులతో పాటు చంద్రన్న కానుకలు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుదర్శనరావు, ఆర్ఐ జీవన్ కుమార్, వెంటేశ్వర పాణిగ్రహి, నాయకులు పొదల కృష్టారావు, సదానంద్‌రౌళో, ఎస్.వి. రమణ, జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.







నాల్గో వార్డులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి, రాజపురంలో గర్భిణులకు సీమంతాలు, డి.గొనపపుట్టుగలో చంద్రన్న కానుకలును అందిస్తున్న దృశ్యం



సాగరమాలలో బారువకు స్థానం కల్పించాలి

బారువ(సోంపేట), జనవరి3 : కేంద్రప్రభుత్వం ప్రకటించిన సాగరమాల పథకంలో భాగంగా బారువలో పోర్టు నిర్మించాలని అఖిలపక్షం నాయకులు కోరారు. బారువలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లాకు కేటాయించిన రెండు పోర్టుల్లో బారువను కలపాలని కోరారు. ఇందుకోసం పోరాటాం కొనసాగిద్దామని తీర్మానించారు. బ్రిటీష్ కాలంలో బారువ తీరం నుంచి షిప్‌ల ద్వారా రాకపోకలు సాగించేవారన్నారు. పోర్టుకు అనువైన ప్రదేశమైన బారువను ఎంపిక చేయాలన్నారు. దీనికోసం దశలవారి పోరాటం కొనసాగించాలని తీర్మానం చేశారు. దుమ్ము దీనబందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో సర్పంచ్ యర్ర తారకేశు, జగతి సర్పంచ్ శమళ్ళ జయప్రకాశ్, భువనేశ్వర పాణిగ్రాహీ, తెప్పల ధర్మారావు, పీఎం సూర్యనారాయణ, బీ.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థికి ఆర్థిక సాయం



విద్యార్థి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

బారువ(సోంపేట), జనవరి3 : సంస్కారభారతి పాఠశాలలో చదువుతున్న బారువకు చెందిన పందిరి సుమన్ ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో పాఠశాల యాజమాన్యం సుమన్‌కు రూ 50,300 ఆర్థిక సాయం బుధవారం అందజేసింది. కార్యక్రమంలో సంస్కారభారతి చైర్మన్ వై.దేవరాజు, కరస్పాండెంట్ నిమ్మన దాసు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ కవిబాబు, ఏవో పాపారావు, సర్పంచ్ యర్ర తారకేశ్వరరావు, స్థానిక పాఠశాల హెచ్‌ఎం జీ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

సమస్యలపై యూడీఎఫ్ వినతి



ఎమ్మెల్యేకు వినతిప్రతం అందిస్తున్న యూడీఎఫ్ నాయకులు

రామయ్యపుట్టుగ(కవిటి రూరల్), జనవరి3: ఉద్దానంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే అశోక్‌కి యూడీఎఫ్ (ఉద్దానం అభివృద్ధి వేదిక) సభ్యులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలు చెప్పారు. కిడ్నీ వ్యాధి శాశ్వత నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని, కొబ్బరి, జీడి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూడీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.రామారావు, డి.గాంధీవర్మ, పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌చార్జీలు దేవరాజ్, దాసు, వాసు, కోదండరామయ్య, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమరం

కవిటి, జనవరి3: ఉద్దానం ప్రజల సమస్యలపై ఉషోదయ యువజన సంఘం సమరం చేస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు టి.జయరాం అన్నారు. బుధవారం కవిటి ఉషోదయ సంఘ భవనంలో సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆటో చార్జీలు, టిఫిన్ ధరలు, నాణ్యత, పరిశుభ్రత, చికెన్ ధరలు వంటి అంశాలపై చర్చించారు. సకాలంలో సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందించాలని కోరారు. ఎలాంటి మోసాలకు పాల్పడవద్దన్నారు. లేదంటే ప్రజల పక్షం నిలిచి పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సభ్యులు ఎల్.రాజేష్, ఎం.ఆదినారాయణ, ఎ.రాజు, కె.ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు

గొనకపాడు(సోంపేట), జనవరి3 : గొనకపాడు పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన సొండిపుడి, పొత్తంగి సిరిపురం విద్యార్థులు ధరణి, సంధ్యకు ఎస్ఎంసీ చైర్మన్, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు.



మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

▸ ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





బెంకిలి, బెలగాంలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

కవిటి రూరల్, జనవరి3: సావిత్రిబాయి పూలే జీవితాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, విశ్వనాథం అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బుధవారం ఆర్.బెలగాం, రాజపురం పాఠశాలల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోధ్యాయులు మాట్లాడుతూ, సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి అని.. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి స్త్రీమూర్తిని మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయినులు పావని, పద్మ, మంజుల, తులసీబాయ్, రమాదేవీ, సంధ్యారాణిలను సన్మానించారు.

సోంపేట, జనవరి3 : జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బెంకిలి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులు ఉమాదేవి పాణిగ్రాహి , నగిరి లీలారాణిను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బల్ల బాబూరావు, ఉపాధ్యాయులు యర్ర జోగారావు, నగిరి మోహనరావు, సర్పంచ్ మడ్డు చామంతి, తదితరులు పాల్గొన్నారు. జింకిభద్ర పాఠశాలలో పద్మావతి, నీలిమలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బెహరా వేణుగోపాల్, ఎస్ఎంసీ చైర్మన్ కాశిన విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు మాధవరావు, గోవిందరావు, ఢిల్లీరావు, కాంతారావు, శిరీష పాల్గొన్నారు. బారువ గాంధీపేట పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు యు.వి.ప్రసద్, తేజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణసాయి జూనియర్ కళాశాల డీన్ బి.ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్ జి.జయశంకర్, కె.శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

కవిటి, జనవరి3: స్థానిక ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.బెనరీ, ఉపాధ్యాయుల ఎ.హిమకుమార్, ఎం.రామకృష్ణ, రాజేష్‌సాహు, ఎం.గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్, జనవరి 3 : ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరావు పాల్గొన్నారు.

కంచిలి, జనవరి3 : స్థానిక కృష్ణసాయి విద్యా సంస్థల్లో డీన్ ప్రకాశరావు ఆధ్వర్యంలో, బలియాపుట్టుగ ప్రభుత్వ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో యూటీఎఫ్ నాయకులు ఎన్.రవి, సుదర్శన్ బెహరా, జె.భగవతిరావు, పెద్దలు పురుషోత్తం రెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ఇచ్ఛాపురం, జనవరి3: అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు సమాజానికే ఆదర్శమని ఇచ్ఛాపురం మున్సిపల్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. బుధవారం బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మవల్లి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయులు దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి మణి పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో వారికృషి వెలకట్టలేనిదన్నారు. మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ధనలక్ష్మిబాయి, పీఈటీ జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయిని మీనాక్షిని సత్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆర్.మోహన్‌రావు, ఎల్.బాబూరావు, బి.సూర్యనారాయణ, శ్రీనివాసరావు, ఎస్.ధనుంజయరావు, ప్రేంకుమార్, శంకర్, ఏపీటీఎఫ్ సభ్యులు అనంతాచార్యులు, సోమేశ్వరావు, మల్లేసు, తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ సివిల్ జడ్జి మణిని సన్మానిస్తున్న ఉపాధ్యాయినులు

సంక్షిప్తం



దివ్యదర్శనంకు పయనం

కవిటి, జనవరి3: దేవాదాయశాఖ ఆధ్వర్యంలోఉచితంగా పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. బుధవారం కవిటి నుంచి బయలు దేరిన దివ్యదర్శన యాత్రకు సంబంధించిన నాలుగు బస్సులను ఆయన ప్రారంభించారు. నాలుగు బస్సుల్లో 160 మంది ఉచితంగా తిరుపతి, శ్రీకాళహస్తీ, విజయవాడ, అన్నవరం, సింహాచలం, వంటి 8 పుణ్యక్షేత్రలు దర్శించుకోవచ్చునని చెప్పారు. దర్శనానికి వెళ్లిన వారందరికీ ఉచితంగా టిఫిన్, భోజనం, సదుపాయం సైతం కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.శేఖర్, ఎంపీడీవో పి.రామకృష్ణారావు, దేవాదాయశాఖ ఏసీ వి.శ్యామలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

5న వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, జనవరి3 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 5న నియోజకవర్గ వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్టు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాలబ్రహ్మానంద సరస్వతి తెలిపారు. 'స్వామి వివేకానంద విజయ రహస్యాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చండి



సోంపేట: ర్యాలీ చేస్తున్న మత్స్యకారులు, విద్యార్థులు

సోంపేట, జనవరి3 : మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ ఇసుకలపాలెం, గొల్లగండి, బారువ కొత్తూరు, వాడపాలెం, ఎకువూరు, నడుమూరు, బట్టిగళ్లూరు, ఎర్రముక్కాంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, మత్స్యకారుల అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు సూరడ చంద్రమోహన్ కోరారు. మడ్డు రాజారావు, ఎం.రామారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్, జనవరి3: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ డొంకూరులో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. 50ఏళ్ల దాటిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని, మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గురుమూర్తి, సర్పంచ్ ప్రతినిధి బి.జానకిరావు, బి.కాంతారావు, సీహెచ్.సూర్యనారాయణ, బడే రామారావు, బి.చంద్రయ్య, సీహెచ్.బాలయ్య, బి.రామయ్య పాల్గొన్నారు.



డొంకూరులో ర్యాలీ చేస్తున్న మత్స్యకారులు

చంద్రన్న కానుకల పంపిణీ

కవిటి రూరల్, జనవరి3: బెజ్జిపుట్టుగ, గొండ్యాలపుట్టుగ, కొత్తపాలెంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పొందల కృష్ణారావు, సర్పంచ్ శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు బాలకృష్ణ, వీఆర్వో బాలకృష్ణ పాల్గొన్నారు.

తలతంపర(కంచిలి), జనవరి 3: తలతంపరలో జన్మభూమి కమిటీ సభ్యుడు బృందావన్ సాహు ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

విద్యార్థుల ఆందోళన

సోంపేట, జనవరి3 : సోంపేట-కవిటి రోడ్డుపై చెత్తవేయడంపై సంస్కారభారతి విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. వెంటనే చెత్త తొలగించాలని రోడ్డుపై బైఠాయించారు. పట్టణంలోని చెత్తంతా ఇక్కడ వేసి సాయంత్రం నిప్పుపెడుతుండడంతో పొగకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పదిరోజుల్లో చెత్త తొలగిస్తామని ఈవో జ్యోతిరెడ్డి చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు జిల్లాకు సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి తొలిసారి వస్తున్న నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీ స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తమ నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి యత్నించాలని... హామీలు రాబట్టాలని స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ సిద్ధమయ్యారు. మరోపక్క అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తోంది. జిల్లా పోలీసు శాఖ భారీభద్రత ఏర్పాటు చేసింది. ఒడిశా రాష్ట్రానికి సమీపంలో ఇచ్ఛాపురం ఉన్నందున అదనపు బలగాలను మోహరించింది. బుధవారం ఎస్పీ త్రివిక్రమవర్మ, జేసీ చక్రధర్‌బాబు, ఎమ్మెల్యే అశోక్‌లు ఇచ్ఛాపురంలోని సురంగిరాజా మైదానాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై స్థానిక అధికారు లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

పర్యటన ఇలా...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 11.15 గంటలకు విజయవాడలోని గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానం ద్వారా మధ్యాహ్నం 12.30 గంటలకు విశాఖపట్టణంలో దిగుతారు. అనంతరం అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో 12.40 గంటలకు బయలుదేరి 1.50 గంటలకు ఇచ్ఛాపురం పట్టణంలోని జ్ఞానభారతి స్కూల్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా స్థానిక సురంగిరాజా మైదానానికి వస్తారు. మధ్నాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్న 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో స్వచ్ఛభారత్-బహిరంగ మలవిసర్జన రహిత జిల్లా అనే అంశంపై ప్రసంగిస్తారు. మళ్లీ సాయంత్రం 4.35 గంటలకు జ్ఞానభారతి స్కూల్‌కు చేరుకుంటారు. హెలీకాప్టర్‌లో బయల్దేరి సాయంత్రం 5.40 గంటలకు విశాఖ చేరుకుంటారు.

మరోపక్క సీఎం బహిరంగ సభలో ఎక్కువసేపు పాల్గొనాల్సి ఉన్నప్పటికీ సాయంత్రం వేగంగా వెలుతురు మందగిస్తుందన్న కారణంతో పర్యటన షెడ్యూల్‌ను వెనక్కి జరిపారు. బహిరంగ సభ అనంతరం వెంటనే విశాఖకు వెళ్లేలా చూస్తున్నారు. ఆ మరుసటి రోజు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జన్మభూమి సభకు హాజరవుతారు.

సభకు భారీఎత్తున తరలిరావాలి : ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి సభకు 200 బస్సుల్లో టీడీపీ కార్యకర్తలు, మహిళలు తరలిరావాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. 'జన్మభూమి' సభకు భారీ ఎత్తున జనసేకరణ చేసే బాధ్యత ప్రతి నాయకుడు.. కార్యకర్తదేనని స్పష్టం చేశారు. 'ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను గుర్తించి.. ముఖ్యమంత్రికి నేరుగా వినతి పత్రాన్ని అందజేయాలి. కార్యకర్తలు హెలీప్యాడ్ స్థలం నుంచే సీఎంతో ర్యాలీగా రావాలి. మన సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాలి. నియోజకవర్గంలోని కొబ్బరి రైతులు, మత్స్యకారుల తదితర ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నాం. కోకోనట్ పార్క్, మత్స్యకారులకు కోల్డ్ స్టోరేజ్, మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నికల్ కాలేజ్, ఐటీఐ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. ఈ సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా'మని ఎమ్మెల్యే అశోక్ పేర్కొన్నారు. టీడీపీ శ్రేణులతోపాటు ప్రజా సహకారంతో ముఖ్యమంత్రి పర్యటన.. జన్మభూమి గ్రామసభ విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని, జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల తులసీదాస్‌రెడ్డి, యూత్ అధ్యక్ష కార్యదర్శులు చాట్ల లోహిదాస్‌రెడ్డి, జిలానీ, సూపర్‌బజార్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి బుద్దాల నిర్మలారెడ్డి, పట్టణ కార్యదర్శి ఇందిర, కౌన్సిలర్లు టి.శ్రీనువాససాహు, నాగరాజుపాత్రో, బాలయ్యరెడ్డి, నందిగాం కోటి సుభాష్ పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

పకడ్బందీగా ఏర్పాట్లు



ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి బహిరంగ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని జేసీ చక్రధర్‌బాబు అధికారులకు సూచించారు. పనుల ఆలస్యంపై మండిపడ్డారు. మరో 24 గంటల్లో సభ జరగనుంది. కానీ, ఇప్పటివరకూ పనులు పూర్తి చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. జ్ఞానభారతి మైదానం నుంచి హెలీప్యాడ్ నుంచి స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం మీదుగా బస్టాండ్ నుంచి సభా ప్రాంగణానికి చేరుకునే రోడ్డు మార్గంతో పాటు మైదానంలోకి వచ్చే రహదారిని కూడా బాగుచేయాలని ఎమ్మెల్యే అశోక్ ఆర్అండ్‌బీ అధి కారులకు సూచించారు. పట్టణానికి రెండు వైపులా వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. మైదానంలో స్టాల్స్ ఏర్పాటుపై పలు సూచనలు చేశారు. జ్ఞానభారతి పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ హెలీప్యాడ్ వద్ద బుధవారం హెలీకాప్టర్ విన్యాసాలు చేసింది.

భారీ బందోబస్తు

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: సీఎం పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జెడ్‌ప్లస్ కేటగిరితోపాటు జిల్లాలో ఉన్న 457 మంది పోలీసులను బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. ఇందులో ఏడుగురు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 50 మంది ఎస్‌ఐలు, 80 ఏఎస్సైలు, 400 మంది కానిస్టేబుళ్లతోపాటు, హోంగార్డులను కూడా రంగంలోకి దించారు. ఇప్పటికే బలగాలు ఇచ్ఛాపురం చేరుకున్నాయి.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

శ్రీకాకుళం సిటీ, జనవరి 3 : దివంగత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పేరిట శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) క్రీడామైదానంలో 37వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 5 నుంచి జరగనున్నట్లు రాష్ట్రమాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ అధ్యక్షుడు ఖాసింఖాన్, సలహాదారు బొడ్డేపల్లి నారాయణరావు, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా జగదీష్, డీఎస్‌డీవో బడి శ్రీనివాసకుమార్ తెలిపారు.

బుధవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 'జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాప్ సౌజన్యంతో శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో ఈ పోటీలు నిర్వహిస్తాం. వే ఫౌండేషన్ సీఈవో గంటా స్వామి ఆధ్వ ర్యంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు చల్లా శ్రీనివాసరావు, ఎండీ ఖాసింఖాన్, ఎండీ రజియా, బొడ్డేపల్లి నారాయణరావు, పాలకొండ అప్పారావు, చల్లా జగదీష్, ఎం.వాసుదేవాచారి, డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్ ఎప్పటికప్పుడు ఏర్పా ట్లను పర్యవేక్షిస్తున్నారు. పోటీలకు ఆతిథ్యమిస్తున్న ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశాం. 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌తో పాటు ఈవెంట్స్ నిర్వహణకు చర్యలు తీసుకున్నాం. గురువారం సాయంత్రం అన్ని అథ్లెటిక్స్, ఈవెంట్స్‌తో పాటు రన్నింగ్ ట్రాక్‌కు మార్కింగ్ చేసి తుది మెరుగులు దిద్దుతామ'న్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్‌డీవో, ఖాసింఖాన్ తదితరులు


▸▸ 13 జిల్లాల నుంచి 1200 మంది హాజరు

ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి మాస్టర్ అథ్లెట్స్ హాజరు కానున్నారు. 35 ఏళ్ల మొదలుకుని 90 ఏళ్ల వయోవిభాగం వరకూ పురుషులకు, మహిళలకు జరగనున్న ఈ పోటీల్లో సుమారు వెయ్యి మంది వరకూ హాజరు కానున్నారు. ఇందులో 300 మంది వరకూ మహిళలు ఉన్నారు. టెక్నికల్ అఫీషియల్స్‌గా మరో 60 మంది, అథ్లెటిక్స్ కోచ్‌లు, జిల్లా సంఘ ప్రతినిధులు, పీఈటీలు, వలంటీర్లు ఇలా మొత్తం 1200 మంది హాజరవుతున్నట్టు ప్రతినిధులు తెలిపారు. కాగా పోటీలకు హాజరయ్యే పురుషులకు ఆర్ట్స్ కళాశాల కొత్త భవనంలో వసతి కల్పిస్తుండగా, మహిళలకు అదే ప్రాంగణంలో ఉన్న గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లోవసతి కల్పిస్తున్నారు. పరిశీలకులు, అఫీషియల్స్‌కు స్థానికంగా హోటళ్లలో బస కల్పిస్తున్నారు. వైటీసీ ఎదురుగా భోజన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

▸▸ 12 ఏజ్ కేటగిరీలు... 20 ఈవెంట్లు

ఈ పోటీల్లో 35ప్లస్, 40,45,50,55,60, 65,70,75,80, 85,90 ప్లస్ ఏళ్ల మధ్య 12 వయో కేటగిరీల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 100,200,400, 800, 1500, 5వేలు, 10 వేల మీటర్ల పరుగుపందాలు, 5కే నడక, లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్‌జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో, 110, 400 మీటర్ల హర్డిల్స్, పోల్‌వాల్ట్ తదితర ఈవెంట్లలో పోటీలు జరగనున్నాయి.

▸▸ పోటీలను విజయవంతం చేయండి



నెల రోజులుగా స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌కు సన్నా హాలు చేస్తున్నాం. ట్రోఫీని ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించాం. శాప్ సహాయ సహకారాలు కోరాం. ఇప్పటికీ శాప్ నిధులు రాకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. నాణ్యమైన పతకాలను ఢిల్లీ నుంచి తెప్పిస్తున్నాం. మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. ముఖ్యంగా వేదికతో పాటు వసతి, భోజనాలకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మాస్టర్స్ క్రీడాకారులకు ట్రాక్ సూట్‌లను అందిస్తున్నాం. జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేలా ఈ పోటీలను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరై విజయవంతం చేయాలి.

- గంటా స్వామి, మీట్ కన్వీనర్, వే ఫౌండేషన్ సీఈవో

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3. बगुला



రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
నిచ్చెన

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



జాతీయ స్థాయి కళా ఉత్సవ్‌కు

నీరజ బృందం ఎంపిక

▸▸రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానం

శ్రీకాకుళం సిటీ, జనవరి 3 : శ్రీకాకుళం టంగుటూరి ప్రకాశం నగర పాలకోన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినుల బృందం అమరావతిలో జరిగిన రాష్ట్రస్థాయి కళాఉత్సవ్-2017లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. నృత్య దర్శకురాలు డా.టి.నీరజ ఆధ్వర్యంలో ఈ బాలికలు అద్భుత ప్రదర్శన చేశారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం ద్వారా జాతీయ స్థాయి కళా ఉత్సవ్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 3 నుంచి 6 వరకూ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరగనున్న జాతీయ కళాఉత్సవ్‌లో పాల్గొంటారు. వీరు గురువారం సాయంత్రం ప్రదర్శన ఇవ్వనున్నారని నీరజ తెలిపారు. జాతీయ స్థాయి కళా ఉత్సవ్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.



రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం కైవసం చేసుకున్న విద్యార్థినులు





ఎంపికైన బీఆర్ అంబేద్కర్ వర్సిటీ హాకీ జట్టు, క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్

ఉత్సాహంగా హాకీ జట్టు ఎంపిక పోటీలు

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: ఈ నెల 22 నుంచి 28 వరకు దక్షిణ భారత స్థాయి అంతర్ యూనివర్సిటీల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే శ్రీకాకుళం బీఆర్ అంబేద్కర్ వర్శిటీ జట్టు ఎంపిక పోటీలు బుధవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ పోటీలను వర్సిటీ పాలకమండలి సభ్యులు బి.లక్ష్మణరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.బాబూరావు, అంబేద్కర్ వర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.ఎం. శ్రీనివాస రావు ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల పీడీ ఎ. మోహనరాజు, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి వాసుదేవాచారి, అంబేద్కర్ వర్శిటీ స్పోర్ట్స్ గ్రౌండ్ ఇన్‌చార్జి బి.రాజశేఖర్ పోటీల లను పర్యవేక్షించారు. జట్టు వివరాలను తెలిపారు.

● జట్టు ఇదే..

పి.గోవిందరావు, జి.షణ్ముఖరావు, కె.భానుప్రకాష్, జి.యుగంధర్, ఎ.అనిల్‌కుమార్, ఎస్.రాజేష్, ఎస్.కృష్ణప్రసాద్, ఎం.రమణమూర్తి, ఎ.వెంకటేష్, జి.శంకర్‌గణేష్, ఎ.గోవిందరాజులు, ఆర్. మనోజ్‌కుమార్, బి.రుద్రనేత్ర, పి.నవీన్, ఎం.మహేష్, డి.రమణ, బి.రామచంద్ర, కె.రాజశేఖర్.

ఆమదాలవలస

ఘనంగా అయ్యప్ప తిరువీధి

ఆమదాలవలస రూరల్, జనవరి 3: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి బుధవారం అయ్యప్ప తిరువీధి నిర్వహించారు. గురుస్వాములు ఉమాశంకర్, తమ్మినేని విద్యాసాగర్, రమణయ్య, రాజు ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన రహదారిలో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.


తిరువీధిలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ప్రభుత్వ విప్ రవికుమార్
- గ్రామాల్లో జన్మభూమి సభలు
- చంద్రన్న సరుకుల పంపిణీ

ఆమదాలవలస రూరల్, జనవరి3: జన్మభూమి కార్యక్రమంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వెళ్లిందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. జొన్నవలస, కొత్తవలస, ఎస్ ఆర్సీపేట, చింతలపేట గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. జన్మభూమి ప్రత్యేకాధికారి విక్రాంతి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎంపీడీవో ఎంఏ అబీబ్, తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు మెట్ట సుజాత, టీడీపీ మండల అధ్యక్షుడు తమ్మినేని చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ, జన్మభూమి కమిటీ సభ్యులు కోట గోవిందరావు, ఏవో దుంపల ఉషారాణి, హౌసింగ్ డీఈ జి.రంగారావు, ఐసీడీఎస్ పీవో నళినీదేవి, సర్పంచ్‌లు గొండు రమణమూర్తి, జోగి చంద్రశేఖర్, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, గురుగుబెల్లి మోహనరావు, టీడీపీ నాయకులు జి.గిరి పాల్గొన్నారు.



పింఛన్ ధ్రువీకరణ పత్రాన్ని పంపిణీ చేస్తున్న విప్,
బూర్జ.. రేషన్‌కార్డులు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా బహిష్కరణ

పొందూరు, జనవరి 3: ప్రభుత్వం పింఛన్ల మంజూరులో ప్రదర్శిస్తున్న పక్షపాతం, నిర్లక్ష్యానికి నిరసనగా జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించినట్టు పిల్లలవలస సర్పంచ్ జి.సరోజనమ్మ తెలిపారు. ఆమె బుధవారం విలేకర్లతో మాట్లాడారు. గ్రామానికి చెందిన 15 మందికి పింఛన్లు తొలగించారని, వారికి తిరిగి మంజూరు చేయాలని కోరామన్నారు. కాని ఇంతవరకు నిర్లక్ష్యం ప్రదర్శించారని పేర్కొన్నారు. సమస్యలు తీర్చని జన్మభూమి ఎందుకని ఆమె ప్రశ్నించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

బూర్జ, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు, జడ్పీటీసీ సభ్యుడు ఆనెపు రామకృష్ణ తెలిపారు. అన్నంపేట, అయ్యవారిపేట, ఓవీ పేట, లచ్చయ్యపేట గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. అయ్యవారిపేట జన్మభూమి కార్యక్రమంలో శ్మశాన వాటిక రహదారికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరత్నం, ఎంపీడీవో రవీంద్రబాబు, తహసీల్దార్ కిరణ్‌కుమార్, జేఈలు దుర్గాప్రసాద్, దాలయ్య, శివన్నాయుడు, సాయిరాం, సర్పంచ్‌లు పడాల సుజాత, మామిడిలక్ష్మి, గిరడ చిన్నంనాయుడు, నక్క కుమారితోపాటు పరిడాల శ్యామ్, వావిలపల్లి గోరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

ఆమదాలవలస రూరల్, జనవరి 3: పేద ప్రజలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి అన్నారు. 2వవార్డు కృష్ణాపురంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కమిషనర్ బొడ్డేపల్లి రాము, కూన అప్పలనాయుడు, తమ్మినేని విద్యాసాగర్, బి.గోవిందరావు, బీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపిస్తాం..


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస, జనవరి3: పేద ప్రజలకు అండగా ఉంటాం.. 22వవార్డు లక్ష్ముడుపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. లక్ష్ముడుపేటలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో రూ.65లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దుంపల చిరంజీవిరావు, తమ్మినేని విద్యాసాగర్, గురుగుబెల్లి నాగేశ్వరరావు, కూన అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

సరుబుజ్జిలి, జనవరి 3: గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి తెలిపారు. షళంత్రి, కొండవలస, రొట్టవలస, తెలికిపెంట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.పావని, తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్, ఏఎంసీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, జన్మభూమి కమిటీ మండల సభ్యుడు ఎస్.సూర్యనారాయణ, సర్పంచ్‌లు జలజాక్షి, నీలంనాయుడు, ఎం.భద్రమ్మ, జి.కృష్ణవేణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీహరి

పదవున్నా లేకున్నా అభివృద్ధే ధ్యేయం

పొందూరు, జనవరి3: పదవులున్నా, లేకున్నా మండల అభివృద్ధే తన ధ్యేయమని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ స్పష్టంచేశారు. దళ్లిపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక వర్గాలన్నింటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. తన హయాంలోనే మండలంలో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని చెప్పారు. గ్రామంలో రోడ్లు, కాలువలు దారుణంగా ఉన్నాయని పలువురు గ్రామస్తులు విప్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లలవలస, ధర్మపురం, బాణాం గ్రామాల్లోనూ జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు లోలుగు శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, జన్మభూమి మండల కమిటీ సభ్యులు వి.సత్యం, ఐ.నారాయణరావు, కె.సూర్యారావు, కేవీ రమణ, వరదరాజు, పోలినాయుడు, ప్రత్యేకాధికారి మెట్ట వెంకటేశ్వరరావు, దిలీప్‌కుమార్, సుబ్రహ్మణ్యం, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విప్ రవికుమార్

రైస్ మిల్లులకు పరిశ్రమ హోదా ఉండాలి

ఆమదాలవలస, జనవరి3: రైస్ మిల్లులకు పరిశ్రమ హోదా ఉండాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. పట్టణంలో నియోజకవర్గస్థాయి మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్యవర్గం నుంచి ఒకే వర్గం, ఒకేప్రాంతానికి పరిమితం కాకుండా జిల్లాలో విస్తరించాలని సూచించారు. ధాన్యం మిల్లుల్లో ఎంతోమంది ఉపాధి పొందుతున్నందున హోదా కల్పిస్తే బాగుంటుందని అన్నారు. రైతులు పండించే ధాన్యానికి మిల్లర్లు నేరుగా గిట్టుబాటు కల్పించాలని కోరారు. మార్కెట్ హెచ్చు తగ్గులున్న రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానం, మడ్డువలస కాలువ విస్తరణ చేస్తామన్నారు. వచ్చే ఏడాది నుంచి ఖరీఫ్ సీజన్‌లో కూడా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.


మాట్లాడుతున్న విప్ రవికుమార్

నూతన కార్యవర్గం..

ఆమదాలవలస రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా పేడాడ వెంకటరమణ, కార్యదర్శిగా సువ్వారి అనిల్ కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా మేనేజర్ ఆర్.వెంకటేశ్వరరావు, బోయిన రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

పదవుల కన్నా సేవలు మిన్న

- అలియన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు తిరుపతిరాజు

పొందూరు, జనవరి 3: సమాజానికి, తోటి వ్యక్తులకు సేవ చేసే నైజం ఉండాలే గాని పదవులు ముఖ్యం కావని అలియన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బి.తిరుపతిరాజు అన్నారు. మండల కేంద్రంలో క్లబ్ పొందూరు శాఖ బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జామి అనిల్ ఆధ్వర్యంలో ఉన్నతమైన సేవలందించాలని కోరారు. మండలం నుంచి అధ్యులుగా జామి అనిల్, ప్రధాన కార్యదర్శిగా జి.కార్తిక్, ట్రెజరర్‌గా గుడ్ల ప్రదీప్ ముఖ్య సభ్యులుగా కె.శాంతారాం, ఎ.అక్కలనాయుడు, ఎ.రవికుమార్, శంకర్ తదితరులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పి.శాంతమ్మ, డాక్టర్ ఎన్ఆర్ విజయ, వీఎం రావు, ఎన్.రామకృష్ణ, హెచ్.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

పొందూరు, జనవరి 3: మొదలవలస గ్రామంలో బుధవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన వీధిలో నిలిచిన నీటిని తొలగించారు. బురదమయంగా మారిన రహదారిని శుభ్రం చేశారు. తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేశారు. సర్పంచ్ ఎం.ధనలక్ష్మి, ఎం.సీతారామరాజులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్న దృశ్యం

సంక్షిప్తం


ఉపాధి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఉపాధి పనులతో వలసల నివారణ

ఆమదాలవలసరూరల్, జనవరి 3: ఉపాధి పనులతో గ్రామాల్లో వలసలు నివారించవచ్చునని సర్పంచ్ జోగి చంద్రశేఖర్ అన్నారు. సైలాడ గ్రామంలో చింతపుట్టి చెరువులో ఉపాధి పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు యడ్ల రాంబాబు, ఫీల్డ్అసిస్టెంట్ పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు సాయమందిస్తున్న దృశ్యం

అగ్ని బాధితులకు వితరణ

పొందూరు, జనవరి 3: బి.కంచరాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ విప్ సతీమణి కూన ప్రమీల వితరణ అందించారు. బుధవారం బాధితులను పరామర్శించారు. ఎన్టీఆర్ గృహకల్ప కింద బాధితులకు ఇళ్ల మంజూరు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.సత్యం, వి.మురళి, సూరయ్య పాల్గొన్నారు.


మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

సావిత్రీభాయికి ఘన నివాళి

పొందూరు, జనవరి 3: సావిత్రీబాయి పూలే మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని లోలుగు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సీహెచ్ లక్ష్మణరావు అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వై.గోపాలరావు ఆధ్వర్యంలో పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ పి.నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతోనే మహిళలకు గౌరవం పెరుగుతుందని తహసీల్దార్ దిలీప్ చక్రవర్తి అన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బాణాం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈవోఆర్డీ సత్యనారాయణ, హెచ్ఎం నాగరాజు, సర్పంచ్ రవిబాబు, మాజీ సర్పంచ్ కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



రెడీమేడ్ దుకాణంలో వానరం

వానరంతో అవస్థలు

టెక్కలి, జనవరి 3: ఓ వానరం టెక్కలి వాసులను అవస్థల పాలు చేస్తోంది. దుకాణాల్లో చొరబడి సామాన్లు చిందరవందర చేస్తోంది. తరిమేందుకు ప్రయత్నిస్తే దాడి చేస్తుండడంతో వ్యాపారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ వానరం బాధ భరించలేకున్నామని, పంచాయతీ యంత్రాంగానికి ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'టెక్కలిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా'

రావివలస(టెక్కలి), జనవరి 3: అభివృద్ధి పనులను పరుగులుపెట్టించి టెక్కలి నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. బుధవారం ఆయన టెక్కలి మండలం రావివలసలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడారు. ప్రజలు సహకరిస్తే మరిన్న అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. రాష్ట్రంలో అతి ఎక్కువ ఎత్తిపోతల పథకాలు టెక్కలి నియోజకవర్గానికి మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. కొన్ని నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని సాగునీరు అందిస్తున్నాయన్నారు. చిన్నసాన ఎత్తిపోతల పథకం ప్రధాని చేతల మీదుగా వర్చువల్ లాంచింగ్‌కు సిద్ధం అయ్యిందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయమని వెల్లడించారు. గ్రామాల్లో తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులు చేపట్టడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు తాను పడుతున్న కష్టానికి నియోజకవర్గ ప్రజలు ఓటు రూపంలో కూలీ అందిస్తేనే తాను చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టినట్లు అవుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు, ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యులు కర్జిక సుప్రియ, లమ్మత లక్ష్మితో పాటు బగాది శేషగిరి, చాపర గణపతి, హనుమంతు రామకృష్ణ, బడే జగదీష్, నర్తు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

'ప్రజా సంక్షేమానికే జన్మభూమి'

లఖిదాసుపురం(నందిగాం): ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు, ఎంపీడీవో పి.రాంబాబు చెప్పారు. దిమిలాడ, లఖిదాసుపురం, బడగాం, దేవుపురం పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు సర్పంచ్‌లు సావిత్రమ్మ, లోకనాథం, కలవయ్య, గున్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదాసయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకముందు సీఎం సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. వైద్య శిబిరాలు నిర్వహించారు.



నందిగాం: గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

సంక్షిప్తం



శిథిలావస్థకు చేరిన భవనం

శిథిలావస్థలో పాఠశాల భవనం

బోరుభద్ర(సంతబొమ్మాళి), జనవరి 3: మండలంలోని బోరుభద్ర జడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. 1995లో నిర్మించిన ఈ భవనాల్లో సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇది సక్సెస్ పాఠశాల కావడంతో ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో విద్యాబోధన సాగుతోంది. అయితే సెక్షన్లకు తగ్గట్టు గదులు లేకపోవడంతో ఉన్నవాటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. సక్సెస్ పాఠశాలలకు పూర్తిస్థాయిలో వసతి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే విద్యార్థులకు తగ్గట్టు భవనాలు లేకపోవడంతో కొన్ని తరగతులు పాత భవనాల్లో నిర్వహిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన భవనం తొలగించి నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు

సంతబొమ్మాళి జనవరి 3: బీజేపీ బూత్ కమిటీలను 14 మందితో ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నీతలు తెలిపారు. బుధవారం సంతబొమ్మాళిలో నిర్వహించిన సమావేశంలో ఐదు బూత్‌లకు ఒకరు చొప్పున ఇన్‌చార్జిలను నియమించినట్లు ఆ పార్టీ నాయకుడు హనుమంతు ఉదయ్‌భాస్కర్ తెలిపారు. వీరు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతాడ చిన్నారావు, చంద్రశేఖర్, మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగ భద్రత కల్పించండి'

టెక్కలి, జనవరి 3: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ట్రాన్స్‌కో డీఈఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పి.శ్రీనివాసరావు, జీరు ప్రేమ్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, తమిళనాడు తరహాలో చదువు, వయసుతో సంబంధం లేకుండా మీటర్ రీడర్లు అందరికీ పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని, మీటర్ రీడర్లను విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్, సీతారాం, కుమారస్వామి, పోలినాయుడు, శ్రీనివాస్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు

'ఆర్టీసీ కార్మికులకు ఓటీ తగ్గించాల్సిందే'

టెక్కలి, జనవరి 3: ఓటీలు తగ్గించి చట్ట ప్రకారం 8 గంటల డ్యూటీని అమలు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎన్‌ఎంయూ టెక్కలి డిపో కార్యదర్శి కణితి దశరథుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ బసవల ధనుంజయరావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించాలని కోరుతూ ఎన్‌ఎంయూ ఆధ్వర్యంలో బుధవారం డిపో ఎదుట రిలే దీక్షలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాలం చెల్లిన టిమ్ మిషన్ల స్థానంలో కొత్తవి ఇవ్వాలని, మహిళా కండక్టర్లకు స్పేర్ డ్యూటీలు వేయాలని, ప్రతి కార్మికుడికి మూడు రోజుల సెలవు ఇవ్వాలని, ఓటీ షెడ్యూలు నియంత్రించాలని కోరారు. ఈ రిలే దీక్షల్లో ఎ.గురునాథరావు, ఎస్.ఎస్.రమణ, ఎన్.లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



టెక్కలిలో ధర్నా చేస్తున్న ఎన్‌ఎంయు కార్మికులు

నేడు అచ్చెన్న నర్శిపురం రాక

నందిగాం, జనవరి 3: మండల పరిధి నర్శిపురంలో గురువారం నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రానున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు గ్రామసభ ప్రారంభమవుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అజయ్‌కుమార్, బాలకృష్ణ, చంద్రశేఖర్, పి.ఇంద్రవేణి, ఎస్‌దామోదరరావు, తదితరులు విజ్ఞప్తి చేశారు.

పాఠశాలకు మైకుసెట్ వితరణ

లఖిదాసుపురం(నందిగాం), జనవరి 3: మండల పరిధి లఖిదాసుపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు స్థానిక ఉద్యోగులు మైక్‌సెట్ వితరణ చేశారు. పాఠశాలలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో దీన్ని ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావుకు అందజేశారు. సర్పంచ్ లోకనాథం అందించిన స్ఫూర్తితో మైక్‌సెట్ సమకూర్చారు. 26న విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందజేయనున్నట్లు గోవిందరావు ప్రకటించారు.

'సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి'



నందిగాం: సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

టెక్కలి, జనవరి 3: దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం ఆమె జయంతిని మండలంలోని సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల, పెద్దసాన ప్రాథమికోన్నత పాఠశాలల్లో నిర్వహించార. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. మదర్ థెరీసా, అమ్మఒడి, లింగాలవలస పాఠశాలల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు డి.ఎ.స్టాలిన్, సత్తారు వేణికుమారి, ఉపాధ్యాయులు పి.చంద్రిక, ఎ.రమాదేవి, ఎస్.శారదాంబ, పి.లక్ష్మీకాంతం, సునీత, కె.దీపాలక్ష్మీ, తదితరలు పాల్గొన్నారు. పాతనౌపడలో దళిత ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా రామారావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారావు, నీలారావు, మోహనరావు, అప్పారావు, లోలాక్షి, యోగి ఆదినారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిని ఘన నివాళి

నందిగాం: దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ మండల శాఖ నాయకులు ఎల్.అప్పలరాజు, శంకరరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి ఆశయాలు సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.సింహాచలం, కె.చంద్రశేఖరరావు, పి.మోహనరావు, కె.బాబూరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్మశాన వాటిక ఆక్రమణ

బూరగాం(టెక్కలి), జనవరి 3: మండలం బూరగాంలో శ్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణలు తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఇప్పటికే పలు వినతులు దీనిపై అందించామని, జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో కూడా దీనిపై అధికారులకు వివరించనున్నామని తెలిపారు.


ఆక్రమణను చూపిస్తున్న గ్రామస్థుడు

సంక్షిప్తం


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

'సీపీఎస్ విధానం రద్దు చేయాల్సిందే'

వేంఘవరం(సంతబొవమ్మాళి) జనవరి 3: సీపీఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ ఉపాధ్యాయులు బుధవారం జన్మభూమి గ్రామసభలో అధికారులకు వినతి ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం శాపంగా మారిందని, దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1 తరువాత నియమితులైన 1.84 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం భద్రత లేకుండా పోతారని పేర్కొన్నారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో బాడాన రాజు, అనూరాధ, రవి, దుర్గారావు, నారాయణ తదిరతులున్నారు.


తుదిమెరుగులు దిద్దుకుంటున్న కోటబొమ్మాళి రైతుబజారు

చురుగ్గా రైతు బజారు పనులు

కోటబొమ్మాళి, జనవరి 3: మండల కేంద్రం కోటబొమ్మాళిలో రైతుబజారు, చేపల మార్కెట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇవి ప్రారంభం అయితే ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు ఫలితాన్నిస్తాయి. ఇంతవరకు ఇరుకు రోడ్లు అయినప్పటికీ అన్నిరకాల దుకాణాలు రోడ్డుపైనే ఉండడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునేందుకు వీలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు ఎక్కువ. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల సమస్యలను గుర్తించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పటికీ ఈ దుకాణాలు రోడ్డుపైనే ఉంటే ఫలితం ఉండదని, వెనువెంటనే రైతుబజారు, చేపల మార్కెట్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇవి మరో వారం రోజుల్లో ప్రారంభానికి సిద్ధం కానున్నాయి.

కేసులు పరిష్కరించండి

శ్రీకాకుళం లీగల్, జనవరి 3: చట్టంతో విబేధించే బాలల కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామలాదేవి సూచించారు. శాంతినగర్ కాలనీలోని జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు.

ఇంకుడుగుంతల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు?

మేఘవరం(సంతబొమ్మాళి), జనవరి3: మరుగుదొడ్లు, ఇంకుడు గోతుల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారంటూ జన్మభూమి గ్రామసభలో అధికారులను మేఘవరం గ్రామస్థులు నిలదీశారు. బుధవారం మేఘవరం పంచాయతీలో జన్మభూమి నిర్వహించారు. పంచాయతీకి 310 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, చాలామంది నిర్మాణం పూర్తి చేసినా ఇంతవరకూ బిల్లులు ఎందుకు చెల్లించలేదని వంక సోమేశ్వరరావు, జోగారావురెడ్డి శంకరరెడ్డి అధికారులను ప్రశ్నించారు. దీంతో జన్మభూమి గ్రామసభ రసాభసాగా మారింది. జన్మభూమి సభ్యులు కలుగజేసుకొని బిల్లులు చెల్లించేలా చూస్తామని హామీఇచ్చి శాంతింపజేశారు. జగన్నాథపురం, ఆర్.ఎస్.పురం, మరువాడ పంచాయతీల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో ప్రభావతి, తహసీల్దార్ రామారావు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న మేఘవరం గ్రామస్థులు →



'సేవా కార్యక్రమాలు విస్తృత పరచండి'

నందిగాం, జనవరి 3: సేవా కార్యక్రమాలు విస్తృతపరిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని జడ్పీటీసీ సభ్యుడు కురమాన బాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించాలని కోరారు. సర్పంచ్ నడుపూరు శ్యామల, ఎంపీటీసీ సభ్యుడు ఎం.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రోగ్రాం అధికారి టి.విజయలక్ష్మి ఏడు రోజులు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.లక్ష్మమ్మ, వైస్‌ప్రిన్సిపాల్ బి.కూర్మారావు ఆంగ్లోపాధ్యాయుడు కె.వైకుంఠరావు, వలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు బాలకృష్ణ

'సావిత్రీబాయి ఆదర్శప్రాయురాలు'


హిరమండలం: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


కొత్తూరు: ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న దృశ్యం

హిరమండలం, జనవరి 3: సావిత్రీబాయి పూలేను ఉపాధ్యాయినులు ఆదర్శంగా తీసుకోవాలని పాత హిరమండలం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు డి.సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆమె జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, పాతహిరమండలం-2 ప్రాథమిక పాఠశాలల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను సన్మానించారు.

ఆదర్శప్రాయురాలు

చాపర(మెళియాపుట్టి): దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే ఆదర్శప్రాయురాలని ఎంఈవో ఎస్.దేవంద్రరావు అన్నారు. చాపర జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రీబాయి జయంతిని యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె అడుగుజాడల్లో నడిచి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గణపతిరావు, మణిమాల, పార్వతమ్మ, ఎం.వి.రమణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

కొత్తూరు: స్థానిక ఎంఆర్‌సీలో బుధవారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కె.త్రినాథరావు మాట్లాడుతూ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులు మీనాకుమారి, పద్మావతి, హేమలత, మయూరి, సిహెచ్.లక్ష్మిని దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

మెట్టూరు(కొత్తూరు), జనవరి 3: ప్రభుత్వం అందజేస్తున్న యూనిఫాంను విద్యార్థులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సర్పంచ్ బర్రి గోవిందరావు అన్నారు. బుధవారం ఆయన మెట్టూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న దృశ్యం →



రక్షణగోడ నిర్మించరూ...


రక్షణ గోడ నిర్మించాల్సిన కోనేరు

నందిగాం, జనవరి 3: మండల కేంద్రం నందిగాం పూడిచెల్లెమ్మ కోనేరుకు రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. జాతీయ రహదారి నుంచి గ్రామానికి వచ్చే మార్గంలో పూండి రహదారిని ఆనుకుని ఉన్న ఈ చెరువుకు గతంలో నిర్మించిన రక్షణగోడ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో రాత్రి వేళల్లో వాహనాలు తప్పుకునే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. దీనికితోడు వర్షాలు కురిసినప్పుడు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎక్కువ నీరు ఉండే సమయంలో ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికైనా చెరువుకు రక్షణగోడ నిర్మించి ప్రమాదాలు నివారణకు దోహదపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

40 బస్తాల బియ్యం సీజ్

కొత్తూరు, జనవరి 3: మండలంలోని లబ్బ పంచాయతీ పరిధి తాండ్రమానుగూడ, సీతంపేట మండలం ఈతమానుగూడలో అక్రమంగా నిల్వ చేసిన 40 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్టు విజిలెన్స్ సీఐ జి.చంద్ర తెలిపారు. విజిలెన్స్ ఎస్పీకి అందిన సమాచారం మేరకు బుధవారం ఈ రెండు గ్రామాల్లో దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు చెప్పారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: 2 కంట్రీస్
భవాని	: ఎంసీఏ

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: ఎంసీఏ



చంద్రన్న బీమా సాయం అందజేత

లావేరు, జనవరి3 : కేశవరాయపురానికి చెందిన ఇనపకుర్తి వరలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఆమె భర్త నాగభూషణంకు చంద్రన్న బీమా కింద రూ.5వేలు తక్షణసాయంగా ఏఎంసీ ఛైర్మన్ తోటయ్య దొర అందజేశారు. అలాగే...గురుగుబిల్లికు చెందిన లుట్ట పార్వతి మృతి చెందడంతో ఆమె భర్త అసిరయ్యకు రూ.2లక్షల బాండు అందజేశారు.

శ్రీకాకుళం

గార - శ్రీకాకుళం రూరల్

‘అన్నివర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యం’



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న భాస్కరరావు

గార, జనవరి 3 : అన్నివర్గాల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. ఈమేరకు బుధవారం వమరవెల్లి పంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండలంలో శివారుగ్రామాలకు సాగునీరు అందించేందుకు గార వద్ద వంశధార తీరంలో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే... అంబళ్లవలస వద్ద రెండో ఎత్తిపోతల పథకం మంజూరుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు. గ్రామాల్లో సమస్యలను జన్మభూమి గ్రామసభల్లో ప్రస్తావించి.. వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. సర్పంచ్ లోపింటి భవానిరాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, తహసీల్దార్ ఎ. సింహాచలం, ఎంపీడీవో పక్కి కాంతారావు, ఎంఈవో మామిడి భాస్కరరావు, ఏవో పైలా నవీన్, ఏపీఎం జి.శ్రీధర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● బూరవెల్లిలో సర్పంచ్ మళ్ళ ఆగ్నేయ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో అంపోలు నీటి సంఘం అధ్యక్షుడు మళ్ల అబ్బాయినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎంపీ, మంత్రి , ఇతర ప్రజాప్రతినిధులు సహకారంతో పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పట్నాయక్(డీఎస్‌డబ్ల్యూఓ), ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు , ఎంపీడీవో పక్కి కాంతారావు, హౌసింగ్ ఏఈ శంకరరావు, ఈవోఆర్‌డీ రామ్మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, జన్మభూమి కమిటి సభ్యులు మళ్ల పద్మారావు, మళ్ల జనారదనరావు, మళ్ల నర్సింగరావు, అరవల పెద్దబాబు, బీసీ సంక్షేమ వసతిగృహ అధికారులు రావాడ దుర్యోదనరావు, రాజారావు, లక్ష్మీకాంతమ్మ తోపాటు వివిధశాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ సమైఖ్యత , దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు , దేశనాయకుల వేషదారణలు అందర్నీ అలరించాయి. బలరాంపురంలో కూడా సర్పంచ్ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పట్నాయక్, తహసీల్దార్ సింహాచలం, జడ్పీటీసీ ప్రతినిధి గొండు వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్తం



ఆనందపురంలో పారిశుధ్య పనులు

గ్రామాభివృద్ధే ధ్యేయం

ఆనందపురం (జి.సిగడాం), జనవరి 3: గ్రామాభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు సర్పంచ్ పొగిరి ప్రమీలారాణి అన్నారు. ఈమేరకు బుధవారం ఆనందపురంలో పారిశుధ్య పనులు చేయించారు. మంత్రి కళావెంకటరావు చొరవతో గ్రామంలో సీసీ రహదారులు, కొళాయిలు, అంగన్‌వాడీ భవనం తదితరు వసతులు కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పొగిరి అక్కలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు బి.గరికినాయుడు, పొగిరి నారాయణరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత.. సావిత్రిబాయి పూలే





సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం.. హాజరైన విద్యార్థులు

బలగ, జనవరి 3: మహిళల్లో స్ఫూర్తి నింపిన ఘనత సావిత్రిబాయి పూలేదని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నారు. దేశంలో తొలిమహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని పీఎస్‌ఎన్‌ఎం స్కూల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకవైపు దేశంలో స్వాతంత్ర్యపోరాటం మరోవైపు రాజరికవ్యవస్థ కట్టుబాట్ల నడుమ ఓ మహిళ ముందుకు వచ్చి ఎందరో మహిళలకు విద్యావంతులుగా తీర్చిదిద్దిందని కొనియాడారు. వితంతువులకు పునఃవివాహం మహిళల విద్య,స్వేచ్ఛపై పోరాడి విజయం సాధించిన చరిత్ర సావిత్రిబాయి పూలేది అని గుర్తుచేశారు.కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన పీఎస్‌ఎన్‌ఎంహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సదాశివుని శంకరరావు మాట్లాడుతూ... మహత్మజ్యోతిరావు పూలే అడుగుజాడల్లోనడుస్తూ సావిత్రిబాయి పూలే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో ఐడీఎల్ యూత్‌క్లబ్ అధ్యక్షుడు రొక్కం భాస్కర్, ఉపాధ్యాయుడు సీహెచ్‌వీ రాధాకృష్ణవేణి, పి. రమణకుమారి, పి. జీవరత్నం, డి. లక్ష్మి, పి. పూర్ణిమ, చంద్రభూషణ్‌సత్పతి, పైడి భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లలో సర్పంచ్ లక్ష్మీజనార్దన్

పోర్టు కళింగపట్నంలో సంబరాలకు ఏర్పాట్లు

గార జనవరి 3 : గార మండలంలోని పోర్టు కళింగపట్నంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లకు మొదలయ్యాయి. జిల్లాలోనే భారీ ఎత్తున ఇక్కడ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సర్పంచ్ మైలపిల్లి లక్ష్మీజనార్దన్ చర్యలు తీసుకున్నారు. ఈమేరకు కెప్టెన్ జనార్దన్, ఉపసర్పంచ్ బత్తుల గోవింద, పప్పు శరత్, పంచాయతీ పెద్దలతో కలిసి సంక్రాంతి సంబరాలకు సంబంధించిన గోడపత్రిలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలను అత్యంతవైభవంగా, సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తామని వివరించారు.

‘రైస్ మిల్లులకు పరిశ్రమ హోదా ఉండాలి’

ఆమదాలవలస, జనవరి3: రైస్ మిల్లులకు పరిశ్రమ హోదా కల్పించాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. పట్టణంలో నియోజకవర్గస్థాయి మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్యవర్గం నుంచి ఒకే వర్గం ఒకేప్రాంతానికి పరిమితం కాకుండా జిల్లాలో విస్తరించాలని సూచించారు. ధాన్యం మిల్లుర్స్ ఎంతో మంది ఉపాధి పొందుతున్నందన హోదా కల్పిస్తే బాగుంటుందని అన్నారు. రైతులు పండించే ధాన్యానికి మిల్లర్లు నేరుగా గిట్టుబాటు కల్పిచాలని కోరారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిచాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు త్వరగతిన పూర్తి చేస్తామని తెలిపారు. వంశధార, నాగావళి అనుసంధానం చేయటం, మడ్డువలస కాలువను విస్తరిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ఖరీఫ్ సీజన్‌లో కూడా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



బాధితులకు సాయమందిస్తున్న దృశ్యం

పదవున్నా లేకున్నా అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న విప్ రవికుమార్

పొందూరు, జనవరి3: పదవులున్నా, లేకున్నా మండల అభివృద్ధే తన ధ్యేయమని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ స్పష్టంచేశారు. దళ్ళిపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక వర్గాలన్నింటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. తన హయాంలోనే మండలంలో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని చెప్పారు. గ్రామంలో రోడ్లు, కాలువలు దారుణంగా ఉన్నాయని పలువురు గ్రామస్థులు విప్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లలవలస, ధర్మపురం, బాణాం గ్రామాల్లోను జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు లోలుగు శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ ఛైర్మన్ అన్నెపు రాము, జన్మభూమి మండల కమిటీ సభ్యులు వి.సత్యం, ఐ.నారాయణరావు, కె.సూర్యారావు, కేవీ రమణ, వరదరాజు, పోలినాయుడు, ప్రత్యేకాధికారి మెట్ట వెంకటేశ్వరరావు, దిలీప్‌కుమార్, సుబ్రహ్మణ్యం, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు వితరణ

పొందూరు, జనవరి 3: బి.కం చరాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ విప్ సతీ మణి కూన ప్రమీల వితరణ అందించారు. బుధవారం బాధితులను పరామర్శించారు. ఎన్టీఆర్ గృహకల్ప కింద బాధితులకు ఇళ్లు మంజూరు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.సత్యం, వి.మురళి, సూరయ్య పాల్గొన్నారు.

తీరగ్రామాల్లో స్కూల్స్ బంద్

ఎచ్చెర్ల, జనవరి 3: డి.మత్స్యలేశం, బడివానిపేట, బుడగట్లపాలెం పంచాయతీల్లోని ప్రభుత్వ పాఠశాలలు బుధవారం బంద్ చేపట్టాయి. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వారది ఎర్రయ్య, అల్లుపల్లి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు మూగి శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మూగి కొర్లయ్య, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు మూగి రామారావు, చింతపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంగిలో ఎన్‌ఎస్‌ఎస్ సేవాశిబిరం

బలగ , జనవరి 3 : ప్రభుత్వ మహిళా కళాశాల శ్రీకాకుళం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 విభాగం ఆధ్వర్యంలో శ్రీకాకుళం మండలం వప్పంగిలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేకసేవా శిబిరం, స్వచ్ఛభారత్ ర్యాలీ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డా. కె.శ్రీరాములు, సర్పంచ్ వై. శాంతకుమారి, గొండు అసిరప్పుడు, హెచ్‌ఎం దాలినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతిఫెడరిక్, శంకర్‌నారాయణ, పీవో కరుణ పాల్గొన్నారు.



‘స్వచ్ఛ’ నినాదం ఏమైంది..?



చౌక్‌బజారు కూడలిలో చెత్తపోగులు



పాలకొండ రోడ్డులో వేసిన వ్యర్థాలు

పాతశ్రీకాకుళం , జనవరి 3 : శ్రీకాకుళం నగరంలో స్వచ్ఛ నినాదానికి అర్థం మారుతోంది. స్వచ్ఛ సిక్కోలు అంటూ ప్రకటనలు.. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకులు అంటూ అధికారులు హడావుడి చేయడం మినహా క్షేత్రస్థాయిలో స్వచ్ఛత అమలు చర్యలు చేపట్టడంలేదు. నగరం ప్రధాన వీధుల్లో రోజుల తరబడి చెత్తపోగులు దర్శనమిస్తున్నా.. వాటిని సకాలంలో తరలించాలనే స్పృహ వారికి కరువైంది. ఇదిలా ఉండగా.. రహదారులపై పశువుల సంచారం, నగరంలో పందుల స్వైర విహారాలకు అడ్డకట్ట, కుక్కల నియంత్రణకు చర్యలు అంటూ చేస్తున్న వారి ప్రకటనలకు అతీగతీ లేకుండా పోతోంది. ప్రతి వార్డులో ఆవులు, కుక్కలు, పందుల సంచారాన్ని నిలువరించే నాథులే కరువయ్యారు. ఈమేరకు పుణ్యపువీధి, బలిజేపల్లివారి వీధి, బొందిలీపురం, నానుబాలవీధి, పాలకొండ రోడ్డు, ఏడురోడ్ల కూడలి, పెద్దమార్కెట్‌లో యథేచ్ఛగా పశువులు తిరుగుతున్నా.. చర్యలు చేపట్టని తీరు పలు విమర్శలకు తావిస్తోంది. గతంలో పశువుల సంచారం విషయంలో కార్పొరేషన్ అధికారులు కఠినంఆ వ్యవహరించేవారు. పశువులు, పందులు సంచరిస్తే.. వాటిని బంధించి.. సంబంధిత యజమానులకు అపరాధరుసుం విధించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. దీంతో నగరవాసులకు ఇబ్బందులు తప్పడంలేదు.



ప్రధాన రహదారిలో పశువులు కుక్కల తిష్ట

ఆకట్టుకున్న సైకత శిల్పం

జన్మభూమి- మాఊరు సందర్భంగా బుధవారం స్థానిక తుమ్మావీధిలోని యువకులు సైకత శిల్పాన్ని రూపొందించారు. జన్మభూమి రెండోరోజు కార్యక్రమం ఆనందం- ఆరోగ్యం పేరిట తయారు చేసిన సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంది. సైకత శిల్పం తయారు చేసిన యువకులను ప్రశంసించారు.

-శ్రీకాకుళం సిటీ



తుమ్మావీధి యువకులు రూపొందించిన సైకత శిల్పం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

శ్రీకాకుళం రూరల్ , జనవరి 3 : జన్మభూమి -మా ఊరు సందర్భంగా శ్రీకాకుళం రూరల్ మండలం ఖాజీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు జన్మభూమి రుణం తీర్చుకుందాం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో జి.తేజేశ్వరి, జె.వసంతకుమార్, వి.సుగుణ ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు గొర్లె మహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ సుమతి, ఎంపీటీసీ సభ్యుడు బాబూరావు, గ్రామ పెద్దలు ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, కార్యదర్శి స్వరూప్, ఉపాధ్యాయులు కనకరాజు, శ్రీగౌరిలు ఉన్నారు.



వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

జోరందుకున్న వస్త్ర వ్యాపారం

▸ కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిట

నగరంలో సంక్రాంతి కళ కనబడుతోంది. సంక్రాంతి పండగకు ఇంకా రోజుల వ్యవధే ఉండటంతో వస్త్ర వ్యాపారం జోరందుకుం ది. బ్రాండెడ్ షాపులతో పాటు నగరంలోని పెద్దషాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. నగరపాలక సంస్థ రహదారులపై వస్త్ర దుకాణాలు కళ కళలాడుతు న్నాయి. పెద్ద వస్త్ర దుకాణాలకు మించి ఫుట్‌పాత్‌లపై వ్యాపారం అధికంగా సాగుతోంది. ఇదిలా ఉండగా..ఈ ఏడాది పెద్దషాపుల్లో వస్త్రాల కొనుగోలు చేసేవారు ధరాఘాతానికి గురవుతున్నారు. మునుపెన్నడూ లేని విధం గా ధరలు పలుకుతుండటంతో బెంబేలెత్తుతున్నారు. ధరలు ఆశించిన మేర లేకపోవడంతో కొనుగోలుదారులు ఫుట్‌పాత్ దుకాణాలకే ఓటేస్తున్నారు.

-కలెక్టరేట్



ఫుట్‌పాత్ దుకాణంలో కొనుగోలుదారులు

సంక్షిప్తం



రికార్డులను పరిశీలిస్తున్న శ్యామలాదేవి

కేసులు పరిష్కరించండి

శ్రీకాకుళం లీగల్, జనవరి 3 : చట్టంతో విభేదించే బాలల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక శాంతినగర్ కాలనీలోని జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. బాలలకు సంబంధించి పెండింగ్‌లోని 39 కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గృహహింస, ఎయిడ్స్ బాధిత మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వన్‌స్టాప్ కేంద్రాన్నీ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచలిచ్చారు. కేంద్రంలో నమోదైన కేసులపై ఆరా తీశారు. కేంద్రంలో న్యాయసలహాదారు నియామకంపై ఐసీడీఎస్ అధికారులకు లేఖ ద్వారాతెలియచేస్తామని ఆమె వివరించారు.



బహుమతులు అందజేస్తున్న పాటిల్

ఫిర్యాదులపై సత్వర చర్యలు

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: జన్మభూమి - మాఊరు కార్యక్రమం ద్వారా స్వీకరించే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని ఐపీఎస్ అధికారి, శ్రీకాకుళం డివిజన్ జన్మభూమి -మాఊరు ప్రత్యేకాధికారి విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం శ్రీకాకుళం నగరంలోని 12వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని నిర్వహణ తీరుతెన్నులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ ప్రతినిధి మాదారపు వెంకటేష్, నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ జీవరత్నం కూడా మాట్లాడారు. అనంతరం జన్మభూమిలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడాపోటీల్లో విజేతలకు ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటిల్ బహుమతులు అందజేశారు.

శ్రీకాకుళం సిటీ

అలరించిన సంగీత కచేరీ

పాతశ్రీకాకుళం , జనవరి 3 : స్థానిక బాపూజీ కళామందిర్‌లో బుధవారంవిజయనగరం ఎంఆర్ నృత్యకళాశాల ప్రిన్సిపాల్ బీపీ నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన సంగీత కచేరి అందరినీ అలరించింది. ఎంఎస్‌ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మాట్లాడే బొమ్మ ప్రదర్శన కార్యక్రమంకడుపుబ్బా నవ్వించింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, భాస్కరరావు యణరావు, నిక్కు అప్పన్న, జగన్నాధనాయుడు ఉన్నారు.



సంక్షిప్తం



నిజామాబాద్‌లో వృద్ధుల ఎదురుచూపు

పింఛన్ల కోసం అవస్థలు

గార, జనవరి 3 : మండలంలో పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో బుధవారం సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో లబ్ధిదారులు అవస్థలు పడ్డారు. రెండు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా వికలాంగులు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు. ఇకనైనా పింఛన్ల పంపిణీలో సాంకేతిక సమస్యలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

'సౌకర్యాలు కల్పనకు కృషి'



భాస్కరరావు

గార, జనవరి 3 : మండలంలోని ప్రభుత్వ పాఠ శాలల్లోని విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతోందని ఎంఈవో మామిడి భాస్కరరావు అన్నారు. ఈమే రకు బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. మండలంలో 71 ప్రాథమిక, 15 ప్రాథమికోన్నత, 9 ఉన్నతపాఠశాలలు, రెండు గురుకుల పాఠశాలలు, ఒక కేజీబీవీ ఉన్నాయన్నారు. ఈ ఏడాది విద్యార్థులకు రెండేసి జతల ఏక రూప దుస్తులు పంపిణీ చేశామన్నారు.పాఠశాలల్లో మరుగుదొడ్లు, వంటగదులు మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. స్వచ్ఛదూత్‌లు నియమించామని ఆయన వివరించారు.



మాట్లాడుతున్న వైకుంఠరావు

'మాదారపు' అర్హతలేమిటి..?

డేఅండ్‌నైట్ జంక్షన్, జనవరి 3 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వేదికపై కూర్చోవడానికి టీడీపీ నగరపార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేశ్‌కు ఉన్న అర్హత ఏంటని వైసీపీ నగరపార్టీ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు ప్రశ్నించారు.ఈమేరకు బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గతంలో నగర జన్మభూమి కమిటీ సభ్యుడిగా మదారపుపై ఎన్నో విమర్శలు ఉన్నాయని గుర్తుచేశారు. నీతి, నిజాయతీ అంటూ 24 గంటలు చెప్పుకునే గుండ దంపతులు మాదారపు వెంకటేశ్‌ని ఏ నీతి సూత్రం కింద వేదికల మీదకు రానిస్తున్నారో వివరించాల్సిన ఉందన్నారు. ఆయనతో కోరాడ రమేష్, చిట్టి రామారావు, పి.సుగుణారెడ్డి, అల్లిబిల్లి విజయ ఉన్నారు.

'జన్మభూమి'తో సర్వతోముఖాభివృద్ధి

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: ప్రస్తుతం జరుగుతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమంతో శ్రీకాకుళం నగర సమస్యలను పూర్తిస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం శ్రీకాకుళంలోని 3, 7, 10, 44వ డివిజన్లలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ ప్రజలతో చేయించారు. జన్మభూమి ఆవశ్యకతను వివరించే కరపత్రాలు అందజేశారు. ఇదే వేదికపై చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... చంద్రబాబుప్రభుత్వం ఎన్నో సంక్షేమపథకాలు అమలుచేస్తోందని, వాటిని వాస్తవ లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. జన్మభూమ కమిటీ నాయకుడు మాదారపు వెంకటేశ్ మాట్లాడుతూ... ఈ నాలుగు వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తిస్తామన్నారు.





ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు.. జన్మభూమిలో పాల్గొన్న మహిళలు

● గర్భిణులకు సీమంతాలు

ఈ సందర్భంగా గుజరాతీపేట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలను ఎమ్మెల్యే లక్ష్మీదేవి స్వయంగా నిర్వహించారు. వారిని ఆశీర్వదించి పసుపు, కుంకుమ, జాకెట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమాల్లో జన్మభూమి కమిటీ ప్రతినిధులు గుమ్మా నాగరాజు, చిట్టి నాగభూషణం, ఇప్పిలి తిరుమలరావు, జామి భీమశంకరరావు, 44వ డివిజన్ ఇన్‌చార్జి కవ్వాడి సుశీల, కవ్వాడి రవి, బమ్మిడి కృష్ణారావు, రొక్కం భాస్కర్, సంతోష్, శివప్రసాద్ దేవ్, పంగ మధు, చిన్నారావు, నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ జి.వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ ఎం.జీవరత్నం, ఏసీపీ దేవకుమార్, జన్మభూమి కమిటీ నాయకులు బరాటం గుప్త, శిల్లా శ్రీనివాసరావు, ఎస్వీ రమణ మాదిగ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.యశోద, కార్యకర్తలు రాజేశ్వరి, శ్రీదేవి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

'మధ్యాహ్న' పథకాన్ని ప్రైవేటుకు అప్పగించొద్దు!'



మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన

కలెక్టరేట్ , జనవరి 3 : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని మధ్యాహ్న భోజన పథకం, సీఐటీయూ అనుబంధ సంస్థ అధ్యక్షురాలు కె.నాగమణి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. నిర్వాహకులకు కనీసవేతనం రూ. 5వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిల్లులు నెలసరిగా చెల్లించకపోతే నిర్వాహకులు పథకాన్ని ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. గ్యాస్ సిలెండర్ రాయితీపై చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు సమస్యలు పరిష్కారానికి ఈనెల 23న ఒక్కరోజు సమ్మె చేస్తున్నట్టు సంఘనాయకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మహలక్ష్మి, సంఘనాయకులు ఎన్.గీతాబాల తదితరులు పాల్గొన్నారు.

● వంట నిర్వాహకులకు 'ధర్మాన' మద్దతు

మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు సమస్యలు పరిష్కరించే వరకు వారి పోరాటాలకి మద్దతు ఇస్తానని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన ధర్నా శిబిరానికి విచ్చేసి వంట నిర్వాహ కులకు మద్దతు ప్రకటించారు.

ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే..

» ఎంఆర్‌పీఎస్ నేతలు డిమాండ్



మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: మాదిగ, ఉపకులాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ సక్రమంగా అమలు... ఎస్సీ కులాలవారిని ఏ, బీ, సీ, డీ లుగా విభజించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి తిరుమలమాదిగ, రాష్ట్ర నాయకులు కానుకుర్తి శంకర్‌మాదిగ, బోనగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా బుధవారం శ్రీకాకుళంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2014 ఎన్నికల సమయంలో ప్రతిపక్షంలో ఉన్న అప్పటి మాజీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం కె.చంద్రశేఖరరావు ఎస్సీ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా దీక్షలు చేస్తున్నప్పటికీ కృష్ణమాదిగను అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు. అతడిని తక్షణమే విడుదల చేసి మాదిగలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం చంద్రబాబు వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాణా శ్రీనివాస్ మాదిగ, గొంటి పోలయ్య, సవలాపురపు చిన్నయ్య, దీర్ఘాసి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే.. గొప్ప సంఘ సంస్కర్త





శార్వాణి పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుక.. పెద్దపాడులో ఉపాధ్యాయినులకు సన్మానం

పాతశ్రీకాకుళం, జనవరి 3: అరసవల్లిరోడ్డులోని శర్వాణి విద్యాలయంలో బుధవారం భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధినేత అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సనాతస భారతీయ సంస్కృతిలో స్త్రీలకు విశిష్టస్థానం, గౌరవం ఉందని గుర్తుచేశారు. భర్త సహకారంతో శిశు హత్యలకు వ్యతిరేకంగా మొదటి ఆశ్రమం స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త అని కీర్తించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు చంద్రపతిరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని కోరాడ లక్ష్మీరాజ్యంని సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆంజనేయులు, హెచ్‌ఎం రేఖ, దేవభూషణరావు, మూల నారాయణరావు, ఎ.హరిబాబు, వేణు, బి.మన్మథరావు, చంద్రశేఖర్, కె.రమేష్, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు చంచలి ఆదినారాయణ, రాజమహంతి భానుచందర్ తదితరులు ఉన్నారు.

అరసవల్లి, జనవరి 3: పెద్దపాడులోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల పాఠశాలలో బుధవారం ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని వై.యశోదలక్ష్మి మాట్లాడుతూ.... సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు బి.భవాని(ఇంగ్లీష్), యశోద(సాంఘికశాస్త్రం)లను సన్మానించారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

వావిలవలస(రేగిడి), జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి అన్నారు. బుధవారం వావిలవలసలో చంద్రన్న సరుకులు పంపిణీచేశారు. పార్టీ నాయకులు కె.మహేశ్వరరావు, పి.రామినాయుడు పాల్గొన్నారు.


సరుకులు అందిస్తున్న నాయకులు

సంక్షిప్తం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

క్విజ్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

రాజాంరూరల్, జనవరి 3: కంచరాం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో విద్యార్థులకు బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించినట్లు హెచ్ఎం ఎం.సాయిశ్వరి, స్కూల్ కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి పిల్ల తిరుపతిరావు తెలిపారు. 3, 4, 5 తరగతులకు జూనియర్స్, 6, 7, 8 తరగతులు సీనియర్స్ జట్లుగా విభజించి పోటీ నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో దోసరి జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రథమ, కంచరాం పాఠశాలకు ద్వితీయ బహుమతి లభించాయి. జూనియర్స్ విభాగంలో కంచరాం ప్రాథమిక పాఠశాల ప్రథమ, రామినాయుడువలస పాఠశాల జట్టు ద్వితీయ బహుమతులు గెలుపొందాయి. వీరికి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కె.శివప్రసాద్, బెవర శ్రీనివాసరావు, మర్రాపు శ్రీను, పొదిలాపు శ్రీను, ఇద్దుబోయిన సంగాం, సీ తారాం, ప్రవీణ్, శంకరరావు, ఎస్.రవి, పి.వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు శ్రీకాకుళంలో విద్యుత్ పింఛనర్ల సంఘం సమావేశం

రాజాంఅర్బన్, జనవరి 3: జిల్లా విద్యుత్ పింఛనర్ల సంఘ సమావేశం గురువారం శ్రీకాకుళం ఎన్జీవో హోంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పైడిరెడ్డి, కార్యదర్శి విశ్వనాథం, శ్రీకాకుళం బ్రాంచి అధ్యక్షుడు యు.జనార్దనరావు తెలిపారు. పింఛనర్ల సమస్యలు, ఇతర విషయాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఉదయం 10 గంటలకు ప్రతి పింఛనుదారుడు హాజరుకావాలని కోరారు.

7న మెగా కంటి వైద్యశిబిరం

రాజాంఅర్బన్, జనవరి 3: స్థానిక శ్రీవిద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఈనెల 7న ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి మహేశ్వరరావు, బీవీ సూర్యనారాయణ తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు పరీక్షిస్తారన్నారు. 7న ఉదయం 9 గంటల నుంచి ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

'జన్మభూమి'ని సద్వినియోగం చేసుకోండి

రాజాంరూరల్, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పథకాలు అందజేసేందుకు లబ్ధిదారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. బుధవారం అంతకాపల్లి, బొద్దాం, పెనుబాక, ఎం.జోగివలస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిం చారు. అంతకుముందు సీఎం సందేశాన్ని చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఎంఈవో ఆర్వీఆర్జే రాజు, ఈవోపీఆర్డీ బి.మోహన్‌కుమార్, ఏఈలు ఆనందరావు, మహేశ్వరరావు, ఏపీవో ఈశ్వరమ్మ, ఏపీఎం ఎన్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అంతకాపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జన్మ భూమి లోగో ఆకారంలో మానవహారం నిర్వహించారు.


రాజాంరూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సంకిలి (రేగిడి): రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు పథకాలు ఇవ్వాలని ఆదేశిస్తోందని.. అయితే అనేక జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నా ఇంతవరకు తమకు మంజూరు చేయలేదని మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం, తహసీల్దార్ నక్క సరళను పలువురు ప్రజలు నిలదీశారు. సంకిలిలో బుధవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికి ఐదు జన్మభూమి గ్రామసభలు నిర్వహించినా అర్హులకు పథకాలు వర్తింపజేయక పోవడం వెనుక ఆంతర్యమే మిటని ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి సంధ్యాశ్రీనివాసరావు, జంపఆనంద ప్రభాకర్, కెంబూరి చంద్రరావు, మజ్జి అప్పలనర్సమ్మ తదితరులు ప్రశ్నించారు. పింఛన్లు, గృహాలు, రేషన్ కార్డులు, రైతు రథం తదితర సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా మంజూరు చేయాల్సి ఉన్నా అధికారులు, స్థానిక నాయకులు వివక్షచూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చే శారు. అప్పాపురం, ఆడవరం, లక్ష్మింపురం గ్రామాల్లో గ్రా మసభలు నామ మాత్రంగా జరిగాయి. కేవలం గంట వ్యవధి లోనే ముగించి మమ అనిపించేశారన్న విమర్శలు వినిపించాయి. కార్యక్రమాల్లో ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఏపీఎం బాసిన గోవిందరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, ఏవో మధుసూదనరావు, ఏపీవో జిఅరుణకుమారి, వెటర్నరీ సర్జన్ పొట్నూరు స్వాతి తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి లోగో ఆకారంలో మానవహారం

పట్టువర్ధనం (వంగర): ప్రజా సమస్యలను పరిష్కరించుకునేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కె.వెంకటరావు, ఎంపీడీవో వై.అమ్మడమ్మ కోరారు. బుధవారం పట్టువర్ధనం, శ్రీహరిపురం, తలగాం, రుషింగి గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం నిర్వహించారు.శ్రీహరిపురం, పట్టువర్దనంలో గతంలో ఇచ్చిన వినతులు ఏమయ్యా యని పలువురు బాధితులు అధికారులను నిలదీశారు. తహసీల్దార్ మంగు, ఎంపీడీవో బాలరాజు, ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఏవో బాబ్జి, ఈవోపీఆర్డీ మూర్తి, జేఈ కార్తీక్, ఎంఈవో దుర్గారావు పాల్గొన్నారు.

పొనుగటివలస (రాజాంఅర్బన్): పుర సేవ యాప్‌తో సమస్యలు పరిష్కారమవుతాయని, దీనిని వినియోగించుకోవాలని నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్ కుమార్ అన్నారు. పొనుగుటివలస, మారుతీ నగర్ కాలనీల్లో బుధవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. మారుతీనగర్ కాలనీలో సుమారు 500 గృహాలు, ఆరులైన్లు ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో కాలువలు, రోడ్లు, శ్మశాన వాటిక లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు యు.జనార్దనరావు, బి.సూరపునాయుడు, కె.ఉమామహేశ్వరరావు, బి.కూర్మనాయకులు, కె.కృష్ణమూర్తి, భగవాన్, బలరాం నాయుడు, అన్నాజీ తదితరులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ.. కాలనీలో ప్రభుత్వ స్థలం ఉంటే శ్మశాన వాటిక నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టీపీవో ఝాన్సీ, టీపీఆర్వో కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, వైద్యాధికారి కరణం హరిబాబు పాల్గొన్నారు.


వంగర: మాట్లాడుతున్న నాయకులు


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్


రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

7న 'జన్మభూమి'లో 5 కే రన్

◆ డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్

రాజాంరూరల్, జనవరి 3: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న రాజాంలో 5 కే రన్ నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ కోరారు. బుధవారం కంచరాం తృప్తి రిసార్ట్స్‌లో మురళి మాస్టార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఎంఆర్ ఐటీ నుంచి కంచరాం తృప్తి రిసార్ట్స్ వరకు 5 కే రన్ సాగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్ ఎస్ఎస్, ఎన్‌సీసీ, నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొనాలని సూచించారు. సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు మాట్లాడుతూ.. 5 కే రన్‌లో పాల్గొనదలచిన వారు మండల పరిషత్, తహసీల్దార్, నగరపంచాయతీ కార్యాలయాలతో పాటు కళాశాలలు, పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకొని ముందుగా వారి జాబితాలను నిర్వాహకులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, పీడీ అరుణకుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్

విద్యార్థులకు ఆటల పోటీలు

గడిముడిదాం(రాజాంఅర్బన్), జనవరి 3: గడిముడిదాం ప్రాథమికోన్నత పాఠశాలలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. బాలురకు కబడ్డీ, బాలికలకు ఖోఖో, బాలబాలికలకు మ్యూజికల్ చైర్, లెమన్‌అండ్ స్పూన్‌తో పాటు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ బి.లక్ష్మం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ముదిలి సత్యంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు జనవరి 3 వరకు ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్నవారికి గురువారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9441467894 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

సినిమాలు

రాజాం

అప్సర ఏసీ - ఎంసీఏ
సీతారామ ఏసీ - హలో
సీతారామ మిని- ఒక్కక్షణం

పేదలకు దుప్పట్ల పంపిణీ

వండానపేట(రేగిడి), జనవరి 3: వండానపేటలో రూబెన్‌పాల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పేదలకు ఆ సంస్థ జిల్లా ఇన్‌చార్జి ముంజేటి జగన్మోహనరావు దుప్పట్లు పంపిణీచేశారు. సంస్థ చైర్మన్ నేదూరి రూబెన్‌పాల్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముంజేటి కిశోర్‌కుమార్, చల్లా స్వామినాయుడు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

రాజాంరూరల్, జనవరి 3: భారతదేశ తొలి ఉపాధ్యాయిని, స్వాతంత్ర్య సమరయోధురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజాం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.సులోచన, వడ్డి ఉషారాణిలను సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జరజాన నీలయ్య, ప్రధాన కార్యదర్శి బిల్లాణ రామకృష్ణ మాట్లాడుతూ.. స్వతంత్ర పోరాటంలో ఉంటూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో సావిత్రీబాయి పూలే విశేష కృషి చేశారని, ఆమెను ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు డి.రామప్పడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొత్స జానకీరావు, ప్రతినిధులు త్రినాథ, సుదర్శనరావు, పాండ్రంకి శ్రీనివాసరావు, విజయకుమారి, ఎచ్చెర్ల, వంగర, రేగిడి, సంతకవిటి ఎంఈవోలు కారు పున్నయ్య, వై.దుర్గారావు, ప్రసాదరావు, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే కంచరాం జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతిని నిర్వహించారు. యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వడ్డి ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రమాదేవి, మంజుల, కల్యాణమ్మ, సుజాత, రూపావతిలను హెచ్ఎం బి.సాయీశ్వరి తదితరులు సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారేళ్ల కృష్ణమూర్తి, పి.సురేష్‌కుమార్, బెవర శ్రీనివాసరావు, మర్రాపు శ్రీనివాసరావు, టి.శివప్రసాద్, వెంకటేశ్వర్లు, రవికిరణ్, మూడడ్ల శ్రీనివాసరావు, జె.నీలయ్య పాల్గొన్నారు.



రాజాం రూరల్: ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న నిర్వాహకులు



రాజాంఅర్బన్: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి

రాజాంఅర్బన్: డోలపేట, బొద్దాం ఉన్నత పాఠశాలలు, అంతకాపల్లి, గడిముడిదాం ప్రాథమికోన్నత పాఠశాలల్లో తొలి ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వీవీ వసంతరావు, విజయలక్ష్మి, గీతారాణి, ఎం. సత్యంనాయుడు ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయినిగా, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న పూలే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు విజయశ్రీ, అనసూయ, జ్యోతికుమారి, అరుణకుమారి, రాధలను సత్కరించారు.

వంగర: భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రీ బాయిపూలే ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శప్రాయమని ఉపాధ్యాయులు కె.రమణ, పక్కి వాసు అన్నారు. బుధవారం మద్దువలస, శివ్వాం, పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉపాధ్యాయినులు శిరీష, శ్రీదేవి, రాణి, రమాదేవి, సవ్యవతి, సత్యవాణి, బాలమ్మలను సత్కరించారు.

సంక్షిప్తం

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

రుషింగి(వంగర), జనవరి 3: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని మండల ఉపాధ్యాయులు టి.సూర్యారావు, వి.ధనుంజయ కోరారు. బుధవారం రుషింగి జన్మభూమి కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు లక్షింపేట కోర్టులో విచారణ

వంగర: లక్షింపేట ఘటనలో ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో శుక్రవారం విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ టి.వెంకటేష్ తెలిపారు. జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి వి.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ విచారణ సమయంలో గ్రామంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అలరించిన సంగీత కచేరీ



బీఏ నారాయణను సత్కరిస్తున్న జగన్మోహనరావు

పాతశ్రీకాకుళం , జనవరి 3 : స్థానిక బాపూజీ కళామందిర్‌లో బుధవారం విజయనగరం ఎంఆర్ నృత్యకళాశాల ప్రిన్సిపాల్ బీఏ నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన సంగీత కచేరి అందరినీ అలరించింది. ఎంఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మాట్లాడే బొమ్మ ప్రదర్శన కార్యక్రమం కడుపుబ్బా నవ్వించింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, భాస్కరరావు యణరావు, నిక్కు అప్పన్న, జగన్నాథం నాయుడు ఉన్నారు.

'సీపీఎస్ రద్దుకు అంతా కలిసి రావాలి'

మెట్టూరు(కొత్తూరు), జనవరి 3: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని చేపట్టిన పోరాటానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసిరావాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ పెదకోట బాలరాజు కోరారు. బుధవారం ఆయన మెట్టూరులో ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్టీయూ, ఎన్‌జీవో సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంతా కృషిచేద్దామన్నారు. ఈనెల 9న తాలూకా కేంద్రాల వద్ద ధర్నా నిర్వహిం చనున్నట్టు చెప్పారు. అనంతరం పెన్షన్ సాధన సమితి ఎంపిక ఏకగ్రీవంగా జరిపారు. బోడ శ్రీను, బర్రి పురుషోత్తం, కె.శాంతారావు, ఆర్.ధర్మారావు, మరో పది మంది కార్యకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆరుతడి పంటలకు సాగు నీరందించండి

రాజాంఅర్బన్, జనవరి 3: ఆరుతడి పంటలకు తోటపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అప్పలనాయుడు, రాజాం డివిజన్ ఏపీ రైతు సంఘ కార్యదర్శి పాలవలస రామినాయుడు, గౌరవాధ్యక్షుడు రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక తోటపల్లి ప్రాజెక్టు రాజాం సబ్‌డివిజన్ కార్యాలయం సూపరింటెండెంట్ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా రబీకి సాగునీరు అందించడమేకాకుండా రాయితీపై మొక్కజొన్న తదితర విత్తనాలు అందజేస్తామని జిల్లా అధికారులు హామీ ఇచ్చినా అమలు కాకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈఈ రామచంద్రరావు కార్యాలయంలో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడగా తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన పిల్లకాలువల పనులు జరుగుతున్నాయని, కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నట్లు అప్పలనాయుడు తెలిపారు.

కేసులు పరిష్కరించండి



రికార్డులను పరిశీలిస్తున్న శ్యామలాదేవి

శ్రీకాకుళం లీగల్, జనవరి 3 : చట్టంతో విబేధించే బాలల కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక శాంతినగర్ కాలనీలో ని జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. బాలలకు సంబంధించి పెండింగ్‌లోని 39 కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గృహహింస, ఎయిడ్స్ బాధిత మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వన్‌స్టాప్ కేంద్రాన్నీ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచలిచ్చారు. కేంద్రంలో నమోదైన కేసులపై ఆరా తీశారు. కేంద్రంలో న్యాయసలహాదారు నియామకంపై ఐసీడీఎస్ అధికారులకు లేఖ ద్వారా తెలియచేస్తామని ఆమె వివరించారు.

ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే

శ్రీకాకుళం సిటీ, జనవరి 3: మాదిగ, ఉపకులాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ సక్రమంగా అమలు... ఎస్సీ కులాలవారిని ఏ, బీ, సీ, డీ లుగా విభజించా లని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి తిరుమలమాదిగ, రాష్ట్ర నాయకులు కానుకుర్తి శంకర్‌మాదిగ, బోనగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా బుధవారం శ్రీకాకుళంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2014 ఎన్నికల సమయంలో ప్రతిపక్షంలో ఉన్న అప్పటి మాజీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం కె.చంద్రశేఖరరావు ఎస్సీ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా దీక్షలు చేస్తున్నప్పటికీ కృష్ణమాదిగను అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు. అతడిని తక్షణమే విడుదల చేసి మాదిగలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం చంద్రబాబు వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాణా శ్రీనివాస్ మాదిగ, గొంటి పోలయ్య, సవలాపురపు చిన్నయ్య, దీర్ఘాసి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఆర్‌అండ్‌బీ అతిథి గృహం పూర్తయ్యేదెప్పుడో?

రాజాంఅర్బన్, జనవరి 3: ఆర్‌అండ్‌బీ అతిథి గృహం పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయో అధికారులకే తెలియడం లేదు.. కాంగ్రెస్ హయాంలో ఆర్‌అండ్ అతిథి గృహం నిర్మాణానికి నిధులు మంజూరు అయినా పనులు సకాలంలో ప్రారంభించకపోవడం, పనులు చేపట్టిన తరువాత జాప్యం జరగడంతో నిధులు చాలవంటూ పనులు నిలిపివేశారు. రాజాం మెయిన్‌రోడ్డులో ఉండే డీఈ, ఏఈ కార్యాలయం పూర్తిగా శిథిలమై కూలిపోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయ సమీపంలో రూ.2.25 కోట్లతో అతిథి భవనంతో పాటు కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. పనులు కొంతమేర పూర్తి చేసి నిధులు చాలకపోవడంతో నిలిపివేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ డీఈ జనార్దనరావును వివరణ కోరగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అదనపు నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, గత ఏడాది జూలైలో ఆ ప్రతిపాదనలు వెనక్కి వచ్చేయడంతో మరలా పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



అర్ధంతరంగా ఆగిన ఆర్‌అండ్‌బీ భవనం

పోర్టు కళింగపట్నంలో సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు

గార జనవరి 3 : గార మండలంలోని పోర్టు కళింగపట్నంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లకు మొదలయ్యాయి. జిల్లాలోనే భారీ ఎత్తున ఇక్కడ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సర్పంచ్ మైలపిల్లి లక్ష్మీజనార్దన్ చర్యలు తీసుకున్నారు. ఈమేరకు కెప్టెన్ జనార్దన్, ఉపసర్పంచ్ బత్తుల గోవింద, పప్పు శరత్, పంచాయతీ పెద్దలతో కలిసి సంక్రాంతి సంబరాలకు సంబంధించిన గోడపత్రికలకు విడుదల చేశారు.

పాతపట్నం

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

బలద(కొత్తూరు), జనవరి 3: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఆరోపించారు. బుధవారం ఆమె బలదలో గడపగడపకూ వైసీపీ నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విఫలమయ్యారన్నారు.


గడపగడపకూ వైసీపీలో రెడ్డి శాంతి

సంక్షిప్తం


సూచనలు ఇస్తున్న ఎంఈవో

'పాఠశాలల్లో పల్లె నిద్ర'

హిరమండలం, జనవరి 3: పదో తరగతిలో ఉత్తీర్ణత పెంచడంపై ప్రత్యేక దృష్టిసారించామని, ఈ నెల మూడో వారం నుంచి ప్రతి వారం ఒక ఉన్నత పాఠశాల ఉన్న గ్రామంలో పల్లె నిద్ర చేయనున్నామని ఎంఈవో రాంబాబు చెప్పారు. బుధవారం ఆయన గులుమూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. సంబంధిత ఉన్నత పాఠశాల హెచ్ఎం, సీఆర్పీలతో కలిసి రాత్రి పూట విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎలా చదువుతున్నదీ పరిశీలిస్తామని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తామని వెల్లడించారు.


మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ భగవాన్

'భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి'

మిరియాపల్లి(ఎల్.ఎన్.పేట), జనవరి 3: ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎల్.ఎన్.పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.భగవాన్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మిరియాపల్లిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మనస్పర్థలు తొలగి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో కొనసాగిన నిలదీతల పర్వం


ఎల్.ఎన్.పేట: నిలదీస్తున్న గ్రామస్థులు


హిరమండలం: విద్యార్థినుల నృత్యప్రదర్శన


మెళియాపుట్టి: వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట, జనవరి 3: మండలంలో వరుసగా రెండో రోజు కూడా జన్మభూమి గ్రామసభల్లో నిలదీతల పర్వం కొనసాగింది. బుధవారం ముంగెన్నపాడు, గొట్టిపల్లిల్లో సర్పంచ్‌లు దుంగ అమ్మన్న, యారబాటి రాంబాబు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. సీఎం సందేశాన్ని వినిపించిన అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు. పింఛన్లు, రేషన్‌కార్డులపై సర్పంచ్ రాంబాబు మాట్లాడుతుండగా ఆర్.ఆనందరావు జోక్యం చేసుకుని గ్రామంలో అర్హులకు పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇద్దరూ వాగ్వాదానికి దిగి అసభ్యపదజాలాన్ని వినియోగించారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తుపోయారు. గత జన్మభూమిలో 19 మందికి రేషన్ కార్డులు ఇచ్చినప్పటికీ రెండు నెలల తర్వాత సరుకులు నిలిపివేశారని పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై డీటీ నారాయణమూర్తి స్పందిస్తూ సాంకేతిక కారణాల వల్లే ఇలా జరిగిందని చెప్పినప్పటికీ వారు సంతృప్తి చెందలేదు. అర్హులకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు ఇవ్వకపోవడంపై కొంతమంది అధికారులు, నాయకులపై మండిపడ్డారు. వేలిముద్రలు పడకపోవడంతో పింఛన్లు, రేషన్ అందివ్వడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు వి.ఆనందరావు కోరారు. గొట్టిపల్లిలో మాత్రం గ్రామసభ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు సుగుణ, మండల ప్రత్యేకాధికారి జి.రాజారావు, ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్, తహసీల్దార్ బి.వెంకటరావు, ఎస్.కిశోర్‌బాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

దీనబంధుపురం(మెళియాపుట్టి): సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి గ్రామసభలని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఎ.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దీనబంధుపురం, జాడుపల్లి పెద్దపద్మాపురంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ జె.చలమయ్య, ఎంపీడీవో సలాన చిరంజీవి, డీటీ ప్రసాదరావు, సలాన మోహనరావు, రామారావు, సంతోషికుమార్, మల్లిక, ప్రసాదరావు, లింగాల విజయ, లుకలాపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

హిరమండలం: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రత్యేక ఆహ్వానితుడు గవర చిట్టిబాబు అన్నారు. రెండో రోజు గులుమూరు, భగీరథపురం పంచాయతీల్లో జన్మభూమి నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా గులుమూరులో విద్యార్థినులు వేసిన రంగవల్లికలు, చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మణరావు, ఎంపీడీవో రామస్వామి, తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు, సర్పంచ్‌లు రవికుమార్, రామలింగేశ్వరరావు, కె.అప్పలరాజు, లోలుగు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

సదాసీదాగా గ్రామసభలు

కొత్తూరు: మండలంలో రెండో రోజు జన్మభూమి గ్రామసభలు సదాసీదాగా జరిగాయి. ఎంపీడీవో రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అల్తి, హంస పంచాయతీల్లో, తహసీల్దార్ సావిత్రి ఆధ్వర్యంలో దిమిలి, కుద్దిగాంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు అందజేశారు.

అభివృద్ధికి చిరునామా టీడీపీ పాలన

బడ్డుమర్రి(పాతపట్నం): తెలుగుదేశం పాలన అభివృద్ధికి చిరునామాగా నిలుస్తోందని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి చెప్పారు. బడ్డుమర్రి, పెద్దలోగిడి, సరాలిల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు రూపొందించిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. బడ్డుమర్రి పంచాయతీ పరిధి శిష్టుజగన్నాథపురంలో రక్షిత మంచినీటి పథకం, సరాలిలో ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికీ రోడ్డు సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కె.శారద, జడ్పీటీసీ సభ్యురాలు ఎస్.మీనాక్షీదేవి, డీసీసీబీ డైరెక్టర్ ఎం.శ్యాంసుందరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కొంచాడ వీరభద్రరావు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దుకు అంతా కలిసి రావాలి'

మెట్టూరు(కొత్తూరు), జనవరి 3: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని చేపట్టిన పోరాటానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసిరావాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ పెదకోట బాలరాజు కోరారు. బుధవారం ఆయన మెట్టూరులో ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్‌టీయూ, ఎన్‌జీవో సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంతా కృషిచేద్దామన్నారు. ఈనెల 9న తాలూకా కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు చెప్పారు. అనంతరం పెన్షన్ సాధన సమితి ఎంపిక ఏకగ్రీవంగా జరిపారు. బోడ శ్రీను, బర్రి పురుషోత్తం, కె.శాంతారావు, ఆర్.ధర్మారావు, మరో పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.


సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

వృద్ధురాలికి ఆసరా



ఎల్.ఎన్.పేట, జనవరి 3: ఆమెది ఏ ఊరో తెలియదు. ఎక్కడి నుంచి వచ్చిందో కూడా తెలియదు. భిక్షాటన చేస్తున్న ఆమెకు వండంలంలోని పెద్దకొల్లివలస పంచాయతీ పరిధి జగన్నాథపురం ఆసరా కల్పించారు. మూడు రోజులుగా గ్రామంలో తిరుగుతున్న ఆమెకు భోజన సదుపాయం కల్పించారు. ఆమె తన వివరాలు చెప్పలేకపోతోంది. ఆమె కోసం ఎవరైనా వచ్చేవరకూ ఆశ్రయం కల్పిస్తామని గ్రామస్థులు తెలిపారు.

'వేగం కన్నా ప్రాణం విలువైనది'

హిరమండలం, జనవరి 3: వేగం కన్నా ప్రాణం ఎంతో విలువైనదని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం ఆయన ఆటో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రయాణికుల ప్రాణాలు మీమీదే ఆధారపడి ఉన్నాయన్నది మరువరాదన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు

'ఆరోగ్యమే మహాభాగ్యం'

మెళియాపుట్టి, జనవరి 3: ఆరోగ్యమే మహాభాగ్యమని స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివకుమార్ అన్నారు. జన్మభూమిలో భాగంగా బుధవారం ఆరోగ్యం-ఆనందంపై ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ మూడు రోడ్ల జంక్షన్ వరకూ సాగింది. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, వైద్య సిబ్బంది

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్	ఒక్క క్షణం

హిరమండలంలో..

వరలక్ష్మి	హలో

కొత్తూరులో..

గౌరీశంకర	హలో
ఉమాశంకర	ఎంసీఏ

ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోండి

జె.గోపాలపురం (వీరఘట్టం), జనవరి 4: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.జనార్దన నాయుడు తెలిపారు. బుధవారం జె.గోపాలపురంలో 'ఆరోగ్యం- ఆనందం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎన్ఎం సుభాషిణి, జన్మభూమి కోఆర్డినేటర్ డి.రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

సంక్షిప్తం



రిలే దీక్షలు చేపడుతున్న ఎన్ఎంయూ కార్మికులు

సమస్యలు పరిష్కరించండి

పాలకొండ టౌన్, జనవరి 3: ఆర్టీసీ నెక్ రీజియన్ పరిధిలో కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎన్ఎంయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వైకుంఠరావు, కేఆర్ఎస్ పట్నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులకు సిక్‌లపై జీతాలు అందించాలని, ఓటీలు తగ్గించి 8 గంటల డ్యూటీ వేయాలన్నారు. అన్ని డిపోల్లో కొత్త టైమ్స్ అందించాలని కోరారు. మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీలు వేయాలని డిమాండ్ చేశారు. డీజే బాబు, వైఎన్‌రావు, ఆర్ఎన్ రావు, విజీ నాయుడు, పీజీ రావు దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి బి.సూరయ్య, ఎంవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కృషి



పాడిరైతులకు ప్రోత్సాహక నగదు అందజేస్తున్న రమణబాబు

సంకిలి (రేగిడి), జనవరి 3: గ్రామాల్లో పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి విశాఖ డెయిరీ కృషి చేస్తోందని బోర్డు డైరెక్టర్ రమణబాబు అన్నారు. బుధవారం సంకిలిలో పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2016-17లో పాలు సరఫరా చేసిన పాడి రైతులకు జిల్లాలో రూ.8 కోట్లు పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇప్పటికే రైతులకు ప్రోత్సాహకంగా నగదు అందజేశామన్నారు. రేగిడి, వంగర మండలాల్లో 3200 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.38 లక్షలు పంపిణీ చేసినట్లు చెప్పారు. పాడిపశువులు కొన్న రైతుల బీమాలో భాగంగా మృతి చెందిన పది పాడి ఆవులకు ఒక్కో అవుకు రూ.30 వేల చొప్పున రూ.3.10 లక్షలు పంపిణీచేశారు. సమావేశంలో విశాఖ డెయిరీ రాజాం మేనేజర్ వీర్రాజు, యూనిట్ అధికారి బూరి అచ్యుతరావు, జి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

▸▸ **జడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి**



భామిని: మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి

కీసర (భామిని), జనవరి 3: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయడం సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. దిమ్మిడిజోల, కీసర గ్రామాల్లో బుధవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తరువాత ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నా మొఒక్కవోని దీక్షతో రాష్ట్రాభివృద్ధితో పాటు పథకాలను సమర్థంగా అమలుచేస్తున్నా రన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు జన్మభూమి గ్రామసభలు వేదిక లుగా నిలుస్తున్నాయన్నారు. గ్రామాభివృద్ధిలో యువత, మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలన్నారు. గిరిజన సలహా మండలి సభ్యుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అధికారులు సహకరిస్తేనే ప్రజా ప్రతి నిధుల మనుగడ సాగుతుందన్నారు. సీతంపేట, భామిని మండలాల్లో రైతులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా ఎందుకు పట్టించుకోవడం లేదని ఏఈఈ డి.రవికుమార్‌ను ప్రశ్నించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, జాబ్‌కార్డు లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే కాట్రగడ-బి, వడ్డంగి గ్రామాల్లో తహసీల్దార్ బి.సత్యం ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడు ఎం.జగదీశ్వరరావు, సర్పంచ్ ఎస్.పగడాలమ్మ, కె.సబిత, పి.రెయ్యమ్మ, నిమ్మల శకుంతల, వి.ప్రకాశరావు, తోట సింహాచలం, ఏవో ఎం.మురళీ కృష్ణ, బి.భాస్కరరావు, డి.రవికుమార్, ఆర్.బాబూరావు, తిరుమలరావు పాల్గొన్నారు.



పాలకొండ టౌన్: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి అశోక్

చినబగ్గ (సీతంపేట రూరల్): అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప జేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో యు.రాధాకృష్ణ తెలిపారు. కీసరజోడు, చినబగ్గ పంచా యతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహిం చారు. అనంతరం చిన్నారులకు బేబి కిట్‌లు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించారు. జేఈ సంతోష్, ఏఈ తిరుపతిరావు, సీడీపీవో నాగరాణి పాల్గొన్నారు.

పెదకోటిపల్లి (పాలకొండ టౌన్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు, ఎంపీపీ వారాడ లక్ష్మీసుమంత్‌నాయుడు కోరారు. పెదకోటిపల్లి, ఎల్.ఎల్.పురం, అంపిలి, కొండాపురం గ్రామాల్లో బుధవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ప్రజలు వారి సమస్యలను జన్మభూమి గ్రామసభకు హాజరైన అధికారుల దృష్టికి తీసు కువస్తే తక్షణమే పరిష్కారం లభిస్తుందన్నారు. అరుహులైన వారికందరికీ పింఛన్లు, ఇళ్లు రేషన్ కార్డులను అందజేస్తున్నామని చెప్పారు. ఎల్ ఎల్ పురంలో మత్స్యకారులకు చేప పిల్లలను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింత సంగం నాయుడు, వైస్ ఎంపీపీ లెంక వరలక్ష్మి, మత్స్య శాఖ ఏడీ కె.గంగాధర్, తహసీల్దార్ ఎన్.వరప్రసాదరావు, ఎంపీడీవో తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పాలకొండ టౌన్: గ్రామసభలో మాట్లాడుతున్న దామోదరరావు



సీతంపేట రూరల్: చిన్నారులకు బేబి కిట్‌లను అందిస్తున్న అధికారులు

పాలకొండ టౌన్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని నగరపంచాయతీ 'జన్మభూమి' ప్రత్యేకాధికారి, ఐటీడీఏ ఈఈ కె.అశోక్, చైర్‌పర్సన్ పల్లా విజయనిర్మల పేర్కొన్నారు. పట్టణంలోని 7, 8, 9, 10 వార్డుల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ ఎస్.చూడామణి, ఐసీడీఎస్ పీవో శోభారాణి, కౌన్సిలర్లు అంపోలు శ్రీనివాసరావు, ఆనాపు జవరాజు, సీ.హెచ్ నాగరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి సావిత్రీబాయి పూలే కృషి



పెదకాపువీధి పాఠశాలలో ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్, జనవరి 3: మహిళలు, అనాథలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు శ్లాఘనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సంఘసంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయినుల దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి ఆమె స్వయంగా ఉపాధ్యాయ శిక్షణ పొంది విశిష్ట సేవలు అందించారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఎ.సుజాతమ్మ, యు.పద్మజలను, పెదకాపువీధి పాఠశాలలో ఎస్.విజయకృప, ఎం.విజయలక్ష్మి, టి.గౌరీశ్వరి, భ్రమరాంబ, మంగమ్మ, అంపిలి మండల పరిషత్ పాఠశాలలో శీమల శశిరేఖ, కొత్తపల్లి ప్రమీలారాణి, జి.అమ్మన్న, తంపటాపల్లి హైస్కూల్‌లో హెచ్ఎం చౌదరి లీలావతి ఆధ్వర్యంలో సీహెచ్.లీలావతి, ఎంచిరంజీవి, పి.హేమలత, టి.జయసుధ, ఎం.గుణసుందరిలను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వి.లక్ష్మణరావు, జె.రమేష్, టి.గోవిందరావు, కె.జనార్దనరావు, సీహెచ్ అచ్యుతరావు, ఎం.సంపత్ కుమార్, ఎం.జగన్మోహనరావు, వి.పుష్పనాథం, కేఎన్‌వీ ప్రసారావ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

భామిని: విద్యతోనే సమాజంలో పూర్తిగా మార్పు వస్తుందని, దీనిలో బాలికా విద్య ముఖ్యమైనదని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మంజు బహదూర్ అన్నారు. బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రీ బాయి పూలే చదువు ఒక్కటే సమాజాన్ని మార్చగలదని నమ్మి ఆచరించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.ప్రకాశరావు, సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.సుందరరావు, ఎన్.రత్నకుమార్, పి.నాగయ్య, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9849002949 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్ - హాలో

శ్రీవెంకటగౌరి- ఎంసీఏ

వీరఘట్టం

బీఎంఆర్- ఒక్కక్షణం



ఎండీఎంను పరిశీలిస్తున్న ఎంఈవో

మెనూ పాటించాలి

లింగాలపాడు (జలుమూరు), జనవరి 3: మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వారానికి తప్పనిసరిగా 3 కోడి గుడ్లు వడ్డించాలని ఎంఈవో బి.మాధవరావు ఆదేశించారు. లింగాలపాడు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. మెనూ పాటించపోతే వంట నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు దవళ సరస్వతి, పైల తవిటయ్య ఉన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి
- గ్రామాల్లో జన్మభూమి సభలు
- నూతన రేషన్‌కార్డులు, చంద్రన్న సరుకుల పంపిణీ

నడగాం/ చోడవరం (నరసన్నపేట) జనవరి 3: పదేళ్ల కాంగ్రెస్ పాలనలో దెబ్బతిన్న ప్రజా సంక్షేమ పథకాలు టీడీపీ అధికారంలోకి వచ్చాక గాడిలో పడ్డాయని ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి అన్నారు. నడగాం, చోడవరం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నడగాం, చోడవరం పంచాయతీల్లో నీరు-చెట్టు పథకంలో చెరువులను, కాలువలను అభివృద్ధి చేశామని చెప్పారు. ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, జన్మభూమి కమిటీ సభ్యులు జామి వెంకట్రావు, బలగ భారతి, శిమ్మ చంద్రశేఖర్, పూతి రమణ, అడపా చంద్రశేఖర్, ఎంపీడీవో విద్యాసాగర్ పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామసభల్లో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అలాగే కంబకాయి, రావులవలస పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, సర్పంచ్ పోగోటి ఉమామహేశ్వరి, ఎంపీటీసీ చెట్టు కృష్ణమూర్తి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.







నడగాంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు, జలుమూరు.. గర్భిణులకు సీమంతాలు, సారవకోట.. మాట్లాడుతున్న డీపీవో కోటేశ్వరరావు

లింగాలపాడు (జలుమూరు), జనవరి 3: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఏఎంసీ అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు అన్నారు. లింగాలపా డులో బుధవారం నిర్వహించిన జన్మభూమి కా ర్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ నేతృత్వంలో దరివాడ, లింగాలపాడు గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ మండల సభ్యుడు బగ్గు గోవిందరావు, లింగాలపాడు సర్పంచ్ ప్రతినిధి చల్ల సింహాచలం, దరివాడ సర్పంచ్ పైడి విఠలరావు, ఎంపీటీసీ సభ్యుడు వాన నాగేశ్వరరావు, ఏవో డి.విజయభాస్కరరావు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, ఏఎస్వో బి.సుధాకర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమాజ వికాసానికి దోహదపడండి

ప్రతిఇంటా మరుగుదొడ్డి నిర్మించి సమాజ వికాసానికి తోడ్పడాలని ఎంపీడీవో పి.వాసుదేవరావు కోరారు. వెంకటాపురం, సుబ్రహ్మణ్యపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రన్న సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటాపురం, సుబ్రహ్మణ్యపురం సర్పంచ్‌లు వెలమల రామారావు, కూన కేశవరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, రెవెన్యూ పరిశీలకులు చిన్నారావు, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీవో ప్రేమలత, వీఆర్వో డి.గోపి, పంచాయతీ కార్యదర్శి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

ఈదులవలస(పోలాకి), జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నరసన్నపేట మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బైరి భాస్కరరావు అన్నారు. ఈదులవలసలో సర్పంచ్ ముద్దాడ జగన్నాథం అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడా రు. మండల ప్రత్యేకాధికారి దామోదరరావు, తహసీల్దార్ జెన్ని రామారావు, పార్టీ అధ్యక్షుడు కిల్లి వేణు, ఎంవీ నాయుడు, వెలుగు ఏపీఎం శ్రీనివాసబాబా పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

సారవకోట, జనవరి 3: మరుగుదొడ్లు విధిగా నిర్మించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి బి.కోటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. బైదలాపురం, లక్ష్మీపురం, మాళువ, నౌతల గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో డీపీవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.జగదీశ్వరరావు, తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, సారవకోట పీఏసీఎస్ అధ్యక్షుడు నక్క రామరాజు, జన్మభూమి కమిటీ మండల సభ్యులు కత్తిరి వెంకటరమణ, సర్పంచ్ పొదిలాపు కృష్ణారావు, ఈవోపీఆర్డీ ఎం.ఈశ్వరరావు, ఎంఈవో ఎంవీ రమణ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించకపోతే కరెంట్ కట్

రాళ్లపాడు(పోలాకి), జనవరి 3: కలెక్టర్ ఆదేశాల మేరకు మరుగుదొడ్డి నిర్మించకపోతే ఆ ఇళ్లకు కరెంట్ కట్ చేస్తామని ఎంపీడీవో అలివేలు మంగమ్మ ప్రకటించారు. రాళ్లపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాళ్లపాడులో 16 మంది ఇళ్లకు విద్యుత్ కట్‌చేయాలని విద్యుత్ శాఖ ఏఈ భీమరాజుకు జాబితా అందజేశారు. సర్పంచ్ చిట్టిపావనీ సింహాచలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకటప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు కిల్లి వేణు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిట్టి సింహాచలం, పంచాయతీ అధికారి రవికుమార్, హౌసింగ్ ఏఈ రమేష్, ఎంపీటీసీ సభ్యుడు మెండ శ్రీనివాసరావు, ఎంఈవో శ్రీనివాసనాయక్, వైద్యాధికారి శిమ్మ ఇందు సింహ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో

సబబు కాదు

పోలాకి, జనవరి 3: మరుగుదొడ్డి నిర్మించకుంటే కరెంట్ కట్ చేయడం సబబుకాదని పలువురు వైసీపీ నాయకులు అన్నారు. వారు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మరుగుదొడ్డి నిర్మంచని వారి ఇళ్లకు కరెంట్ కట్ చేయాలని ఆదేశాలు జారీచేయడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. పేద ప్రజలకు సమయం ఇవ్వాలని వారు సూచించారు. లేకుంటే కలెక్టరేట్ వద్ద ఆందోళన చెపడతామని ప్రకటించారు. కార్యక్రమంలో కరిమి రాజు, ఉమ, త్రినాథరావు, బైరాగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ధుర్యోధనరావు

సేవాభావాన్ని పెంపొందించుకోండి

తామరాపల్లి (నరసన్నపేట) జనవరి 3: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ధుర్యోధనరావు హితవు పలికారు. గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అన్నుప్రసాద్, గెంబలి ప్రభాకరరావు, కోల రాము, గొద్దు జగన్మోహనరావు, పీవో సీతారాం తదితరులు పాల్గొన్నారు.



ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో

పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వండి

నరసన్నపేట, జనవరి 3: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఎంఈవో ఉప్పాడ శాంతరావు సూచించారు. బుధవారం స్థానిక తమ్మయ్యపేట పాఠశాలలో దాతలు ఇచ్చే 200 ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజేశ్వరరావు, దాతలు పట్ట ఠాగుర్, కింజరాపు రుద్రశేఖర్, ఉపాధ్యాయులు పూణ్యవతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 25 మంది ఎంపిక

నరసన్నపేట, జనవరి 3: స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జాబ్‌మేళాలో 25 మందిని ఎంపిక చేసినట్టు ప్రిన్సిపాల్ మెండ దాసునాయుడు తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 70 మంది హాజరుకాగా.. 25 మందిని ఎంపిక చేసినట్టు క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసు అభివృద్ధి సంస్థ ప్రతినిధి జి.జగదీశ్వరరావు చెప్పారు. ఎంపికైన వారికి అరబిందో వంటి ప్రముఖ ఫార్మా కంపెనీల్లో ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ముద్దాడ బాలభూపాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయికి నివాళి

నరసన్నపేట, జనవరి 3: మహిళా లోకానికే సావిత్రిభాయి పూలే ఆదర్శమని స్థానిక బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక పాఠశాలలో ఆమె చిత్రపటానికి నివాళలర్పించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.

శిశు సంక్షేమానికి పెద్దపీట

రావులవలస (నరసన్నపేట) జనవరి 3: స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఐసీడీఎస్ పీవో అనంతలక్ష్మి అన్నారు. రావులవలస గ్రామంలో బుధవారం నిర్వహించిన సామూహిక సీమంతాలు, చిన్నారుల అన్నప్రాశన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడంతో పాటు 102 వాహన సదుపాయం కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీటీసీ కింజరాపు సూర్యనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు పీసకృష్ణ, శిమ్మ చంద్రశేఖర్, పూతి రమణ, బలగ భారతి, పల్లి శంకరనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంగ రామారావు పాల్గొన్నారు.

పురోగతిలో బుడితి పీఏసీఎస్

బుడితి (సారవకోట) జనవరి 3: తమ డివిజన్ పరిధిలో బుడితి పీఏసీఎస్ పురోగతి సాధించడం అభినందనీయమని డివిజనల్ సహకార అధికారి కేవీ పాపారావు అన్నారు. బుడితి పీఏసీఎస్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 600 పైచిలుకు పీఏసీఎస్‌లు ఉండగా 132 ఉత్తమంగా నిలుస్తున్నాయని, ఇందులో బుడితి పీఏసీఎస్ జిల్లాలో అగ్రగామిగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా టెక్కలి డీఆర్‌గా పనిచేసి రెవెన్యూ శాఖకు వెళ్లిన ఎల్.మధుసూధనరావుకు సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు పొన్నాన బాలకృష్ణంనాయుడు, చల్లవానిపేట కోపరేటివ్ సొసైటీ బ్రాంచి మేనేజరు డీవీ రమణ, సూపరువైజర్ ఎస్.సంతోష్, సీఈవో చినబాబు, చంద్రమౌళి, పాలకవర్గ సభ్యులు, పలువురు పీఏసీఎస్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివిజనల్ సహకార అధికరి పాపారావు

గడ్డివాము దగ్ధం

సారవకోట, జనవరి 3: కరడశింగి పంచాయతీ జగన్నాథపురంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడు ఎకరాలకు చెందిన గడ్డివాము, ఎకరా వరి చేను దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కిల్లి శేషగిరి, నారాయణరావుల గడ్డివాము, వరిచేను దగ్ధమైనట్టు సర్పంచ్ కుజ్జు లక్ష్మీపతి తెలిపారు. కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో రూ.50వేలు వరకు నష్టం ఉంటుందని అంచనా.

రాళ్లపాడులో పశువైద్య శిబిరం

పోలాకి, జనవరి 3: రాళ్లపాడులో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ ఏడీ నారాయణరావు బుధవారం ప్రారంభించారు. వైద్యాధికారిణి హేమలత, ఉష, సర్పంచ్ చిట్టి పావనీ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో విద్యార్థుల చేరిక

జలుమూరు నుంచి 363మంది, బుడితి నుంచి 100మంది

జలుమూరు, జనవరి 3: జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోగల పలు పాఠశాలకు చెందిన 363 మంది విద్యార్థులను నమోదు చేసినట్టు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పి.జగన్మోహనరావు తెలిపారు. జలుమూరు, చల్లవానిపేట పాఠశాలల్లో చదువుతున్న కొంతమంది విద్యార్థులను జూనియర్ రెడ్‌క్రాస్ సొసైటీలో బుధవారం నమోదు చేశారు.

బుడితి, (సారవకోట) జనవరి 3: బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి వందమంది విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్‌లో చేరినట్టు జిల్లా జూనియర్ రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కె.శాంతారావు తెలిపారు. ఆయన బుధవారం బుడితి పాఠశాలకు వచ్చి రెడ్‌క్రాస్ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థులు ఉత్సాహంతో జూనియర్ రెడ్‌క్రాస్‌లో చేరేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో బి.విజయబాబు, ఆప్తమాలజిస్టు టెక్నీషియన్ సీహెచ్ జగన్నాథరావు పాల్గొన్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్	10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్	ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్	ఒక్క క్షణం
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్	హలో..

ఎచ్చెర్ల నియోజకవర్గం

ఎచ్చెర్ల - రణస్థలం - లావేరు - జి.సిగడాం

ఫరీద్‌పేట రోడ్డు పరిశీలన

ఫరీద్‌పేట(ఎచ్చెర్ల), జనవరి 3: జాతీయ రహదారి నుంచి ఫరీద్‌పేట గ్రామానికి వెళ్లేందుకు నిర్మాణంలో ఉన్న రోడ్డును విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు బుధవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఫిర్యాదుపై పనులను పరిశీలించారు. విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ కేఎంవీ ప్రసాద్, పీఆర్ఐ డీఈఈ బుద్ధప్రసాద్, ఏఈ పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

సంక్షిప్తం

విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి



గోల్డ్ మెడల్ అందజేస్తున్న ముఖలింగం

ఫరీద్‌పేట(ఎచ్చెర్ల), జనవరి 3: మండలంలోని ఫరీద్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన మెట్ట శ్యామలరావుకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు, టీడీపీ నేత పైడి ముఖలింగం (నూకరాజు) ప్రోత్సాహక బహుమతిని బుధవారం అందజేశారు. గతేడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 9.8 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన శ్యామలరావుకు సుమారు 6 గ్రాముల బంగారంతో కూడిన మెడల్‌ను అంద జేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయ దేవి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కొత్త కోట అమ్మినాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీపీ మామయ్య మృతి

అదపాక (లావేరు), జనవరి 3 : లావేరు ఎంపీపీ మీసాల శాంతమ్మ మామయ్య మీసాల లక్ష్మనాయుడు(78) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తన స్వగ్రామమైన అదపాకలో మృతి చెందారు. ఆయన మృతి చెందడంతో టీడీపీ నాయకులు చౌదరి నారాయణ మూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్, ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్యదొర, మండల టీడీపీ నాయకులు తదితరులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

చంద్రన్న కానుకల పంపిణీ

బంటుపల్లి, (రణస్థలం), జనవరి 3 : నిరుపేదలు పండగ సంతోషగా చేసుకోవాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రన్న కానుకలు అందజేశారని టీడీపీ యువనేత నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. బుధవారం బంటుపల్లి గ్రామంలో పలువురుకి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంటి, పాసపు శ్రీను, త్రినాద తదితరులు ఉన్నారు.

ఎచ్చెర్ల, జనవరి 3: ఎచ్చెర్లలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మెండ రాజారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూకళ్ల భాస్కరరావు, పంచాయతీ వార్డు సభ్యుడు నేతింటి రాజారావు, కొణతల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోండి

కొండములగాం (రణస్థలం), జనవరి3 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరుచుకోవాలని ప్రముక సంఘ సేవకుడు, రెడ్‌క్రాస్ అవార్డు గ్రహీత మేకా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన బలివాడ శ్రీనివాస్ గురుస్వామి 18 ఏళ్ల అయ్యప్ప మాలాధారణ జరిగిన సందర్భంగా బుధవారం ఎంఎస్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవతో కూడిన భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఎంఎస్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో గురుస్వామి బలివాడ శ్రీనివాసరావు కొబ్బరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మూర్తి గరుస్వామి, పలువురు అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

▸▸ ఎంపీపీ బీవీ రమణారెడ్డి

ఎచ్చెర్ల, జనవరి 3: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం చంద్రబాబు వివిధ పథకాలను రూపకల్పన చేస్తున్నట్లు ఎంపీపీ బీవీ రమణారెడ్డి తెలిపారు. మండలంలోని అరిణాం అక్కివలస, కుప్పిలి, బుడగట్లపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకు సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా రేషన్‌కార్డులను అందజేసిన ఘనత టీడీపీకే దక్కిందని చెప్పారు. అరిణాం అక్కివలసలో రుణమాఫీపై వ్యవసాయాధికారి బాడాన ఉషారాణి స్థానికులు పుణ్యపు శంకరరావు, గట్టెం సత్యారావు వాదనకు దిగారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జమదగ్ని, ఎంపీడీవో మోహన్‌కుమార్, తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, ఎంఈవో కారు పున్నయ్య, వ్యవసాయాధికారి బాడాన ఉషారాణి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అంబటి సుజాత, అలుపన భారతి, అల్లుపల్లి రాంబాబు, మాజీ సర్పంచ్ అలుపన నాగిరెడ్డి, అరిణాం అక్కివలస గ్రామ టీడీపీ అధ్యక్షుడు గట్టెం శివరామ్, మాజీ ఉప సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అల్లినగరంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాసా అమ్మాజీ, ఎంపీటీసీ సభ్యురాలు మాడుగుల రూపవతి, జన్మభూమి కమిటీ సభ్యులు వురిటి భార్గవీప్రసాద్, షేక్ అబ్దుల్లా, గేదెల శాంతి, బండారు అనసూయ, మాజీ సర్పంచ్ మాడుగుల మురళీధర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



అరిణాం అక్కివలసలో మాట్లాడుతున్న ఎంపీపీ



రణస్థలం : మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

కోష్ట, దేరసాం, (రణస్థలం), జనవరి 3 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి కె.ధర్మారావు, తహసీల్దార్ కె.శ్రీరాములు, ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కోష్ట, వల్లభరావుపేట, దేరసాం, పిషిని పంచాయతీలలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం సీపీఎస్ విధానం రద్దు చేయాలని పీఆర్‌టీయూ నాయకులు ఎస్.ప్రసాదు, ఎస్.ఉపేంద్ర కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం మంచిదని డాక్టర్ కృష్ణ చైతన్య వివరించారు. రాయితీపై విత్తనాలు, వ్యవసా య యాంత్రీకరణ పనిముట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏవో మహేష్‌నాయు డు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యు. కుమార్‌పట్నాయిక్ పిషిని జగన్నాధంనాయుడు, అప్పడదొర, మీసాల రామారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మురపాక(లావేరు), జనవరి 3 : ప్రజాసమస్యలు తెలుసుకోవడానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని పెదరావుపల్లి, మురపాక,చినమురపాక, కేశవరాయునిపాలేం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై దరఖాస్తు చేయాలన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రత్నకుమార్, ఎంపీడీవో ఎం.కిరణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్య దొర, జడ్పీటీసీ ప్రతినిధి పిన్నింటి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

కొట్లాట.. ముగ్గురికి గాయాలు

ఎచ్చెర్ల, జనవరి 3: చిలకపాలెం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన కొట్లాటలో ముగ్గురికి గాయాలయ్యాయి. బుధవారం రాత్రి జరిగిన ఓ వివాహం విషయమై రెండు కుటుంబాలు తగా దాపడ్డాయి. సంఘటనలో బాడితమాను గడ్డె య్య, ఒనుము అసిరోడు, రమణలు గాయపడ్డారు. గాయపడిన ముగ్గురు శ్రీకాకుళం రిమ్స్‌లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం అవుట్ పోస్టు పోలీసులు కేసు నమోదు చేసి ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌కు బదలాయించారు.

బుడగట్లపాలెంలో వైద్య శిబిరం

బుడగట్లపాలెం(ఎచ్చెర్ల), జనవరి 3: మండలంలోని బుడగట్లపాలెం గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక అని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

మహాయజ్ఞానికి హాజరుకావాలని కేంద్రమంత్రికి ఆహ్వానం

ఎచ్చెర్ల, జనవరి 3: మండలం దోమాం పంచాయతీ కుంచాలకురమయ్యపేట శ్రీ చక్రపురంలో వచ్చే నెలలో నిర్వహించనున్న మహాయజ్ఞంలో పాల్గొనాలని నిర్వాహకులు బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి ఆహ్వా నించారు. శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో పీఠాధిపతి తేజోమూర్తుల బాల భాస్కరశర్మ, యాగ నిర్వహణ కమిటీ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె కు శ్రీ చక్రపురంలో నిర్వహించనున్న మహాయజ్ఞం, కోటి శివలింగ మందిర నిర్మాణ మందిరం గురించి వివరించారు. మహాయజ్ఞానికి తప్పక హాజరవుతానని ఆమె హామీనిచ్చారని నిర్వాహకులు పేర్కొన్నారు. కేంద్రమంత్రిని కలిసినవారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, మహాయజ్ఞం దేశవ్యాప్త కన్వీనర్ గురుగుబెల్లి లోకనాథం, శివానీ యాజమాన్య ప్రతినిధి దుప్పల వెంకటరావు, పొన్నాన జయరాం, గీతాశ్రీకాంత్, పైడి చందు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆహ్వానిస్తున్న ఎంపీ రామ్మోహన్, నిర్వాహకులు

టూరిస్టుల అగచాట్లు..!

▸▸ జాతీయ రహదారి పక్కన వంటావార్పు

▸▸ విశ్రాంతి గదుల్లేక తప్పని అవస్థలు



ఆంజనేయస్వామి గుడి వద్ద టూరిస్ట్‌ల పాట్లు

ఎచ్చెర్ల, జనవరి 3: సుదూర ప్రాంతాల నుంచి తీర్ధయాత్రలు చేసే టూరిస్ట్‌ల ఐక్యత ముచ్చటగొలుపుతుంది. జాతీయ రహదారి పొడవునా టూరిస్ట్‌లు విశ్రాంతి తీసుకొనేందుకు సరైన అవకాశాల్లేక చెట్టుకింద, దేవాలయాల సన్నిధిలో టూరిస్ట్‌లు విడిది చేస్తున్నారు. నీటి సదుపాయం ఉన్న చోట టూరిస్ట్ బస్‌లను నిలిపి గంట, రెండు గంటల పాటు అక్కడే ఉండి వంటా వార్పు అయిన తర్వాత కాసేపు అక్కడే విశ్రాంతి తీసుకొని బయలుదేరుతున్నారు. బుధవారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన 70 మంది టూరిస్ట్‌లు ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలస ఆంజనేయస్వామి గుడి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకొని తిరిగి పయనమయ్యారు. వీరంతా ఇక్కడే స్నానాలు చేసి బయలుదేరారు. ఒడిషా, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలకు చెందిన టూరిస్ట్‌లు ప్రయాణానికి అవసరమైన సామగ్రిని వారితో పాటే తీసుకువస్తారు. సాధారణంగా ఈ ప్రాంతం నుంచి తీర్థయాత్రలకు బయలుదేరినప్పుడు హోటల్స్‌లో భోజనం చేయడమో, వంటవానితో వంటలు చేయించడం చేస్తుంటారు. ఇందుకు విరుద్ధంగా వారి పనులను వారే చేస్తుండడం ఆశ్చర్యం కలుగుతుంది.

▸▸ విశ్రాంతి గృహాలు నిర్మిస్తే మంచిది

జాతీయ రహదారి విస్తరణలో ప్రతి ఐదు కిలో మీటర్లకు విశ్రాంతి గృహాన్ని నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ. అది కార్యరూపం దాల్చలేదు. దీంతో టూరిస్ట్‌లు విశ్రాంతి తీసుకొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

నాగులవలస(జి.సిగడాం), జనవరి 3: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్, హెచ్‌ఎం టి.బలరాంలు అన్నారు. బుధవారం నాగులవలస గ్రామంలో, యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిసిగడాం ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల వివక్షకు, సాంఘిక దురాచాలకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.తిరుమలరావు, జిల్లా కౌన్సిలర్ వీరయ్య, మండల శాఖ కార్యవర్గం యు.రామారావు, మక్క సురేష్, యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం , జనవరి 3 : జాతీయమహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బుధ వారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయిపులే జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు రాజకిషోర్ అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న 13 మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

